# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 23-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:154 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## జన సైన్యాధ్యక్షుడికి విజయోస్తు

ఇవాళ మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. అలాగే సినీ, రాజకీయ, ఇతర రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు చిరుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా తన అన్నయ్య చిరంజీవికి విషెస్ తెలుపుతూ, ఆయన పట్టుదల, కార్యదీక్షతలను కొనియాడారు.




## టీసీఎస్‌లో ఉద్యోగాల కోత

- వేలల్లో తొలగింపులంటూ చెన్నైలో తీవ్ర నిరసనలు
- ఐటీ దిగ్గజం టీసీఎస్‌లో ఉద్యోగాల తొలగింపుపై తీవ్ర దుమారం

చెన్నై, ఆగస్టు22,(నిజం చెపుతాం) దేశంలోని అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)లో ఉద్యోగాల తొలగింపు వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీసింది. కంపెనీ వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తోందని ఆరోపిస్తూ ఐటీ ఉద్యోగుల యూనియన్ (యునైట్) చెన్నైలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టింది. అయితే ఈ ఆరోపణలను టీసీఎస్ యాజమాన్యం తీవ్రంగా ఖండించింది.

## కొత్త చట్టాలంటే ప్రతిపక్షాలకు భయం

### జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయి: ప్రధాని మోదీ

- అవినీతిపై కొత్తగా తెచ్చిన మూడు బిల్లులను సమర్థించిన ప్రధాని మోదీ
- తీవ్ర ఆరోపణలతో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ తప్పనిసరి అని వెల్లడి
- బెయిల్ రాకపోతే 31వ రోజు పీఎం, సీఎం పదవికి రాజీనామా చేయాలి
- జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయంటూ పరోక్ష విమర్శలు
- కాంగ్రెస్, ఆర్జేడీల అవినీతిపై బీహార్ సభలో తీవ్ర స్థాయిలో ధ్వజం



ఆగస్టు22,(నిజం చెపుతాం) అవినీతిపై తమ ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించబోతోందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తీవ్రమైన అవినీతి ఆరోపణలతో అరెస్టయిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు 30 రోజుల్లోగా బెయిల్ పొందలేకపోతే, 31వ రోజున తమ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన మూడు కొత్త బిల్లులను ఆయన గట్టిగా సమర్థించారు. శుక్రవారం బీహార్‌లోని గయలో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కొత్త చట్టాలను చూసి ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో ప్రజలందరికీ తెలుసని మోదీ చురకలంటించారు. ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ అవినీతి నిరోధక బిల్లుల పరిధిలోకి దేశ ప్రధాని కూడా వస్తారని ఆయన గుర్తుచేశారు. "ఈ చట్టం అమల్లోకి వస్తే, ఏ ముఖ్యమంత్రి, మంత్రి లేదా ప్రధానమంత్రి అయినా అరెస్ట్ అయిన 30 రోజుల్లోగా బెయిల్ తెచ్చుకోవాలి. లేదంటే వారు తమ పదవిని వదులుకోవాల్సి ఉంటుంది" అని ప్రధాని వివరించారు. ప్రస్తుత చట్టాల ప్రకారం, ఒక చిన్న ప్రభుత్వ ఉద్యోగి 50 గంటల పాటు అదుపులో ఉంటే సస్పెండ్ అవుతాడని, కానీ ముఖ్యమంత్రులు, మంత్రులు మాత్రం జైల్లో ఉంటూ కూడా అధికార ప్రయోజనాలను అనుభవిస్తున్నారని మోదీ అన్నారు.




## ఉద్యోగ అవకాశాలతో పేదరికాన్ని జయించవచ్చు

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత
- వీర్లపల్లిలో 335 మంది భూ నిర్వాసితులకు నియామక పత్రాలు పంపిణీ
- గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకువచ్చాం

హైదరాబాద్: యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించే కార్యక్రమాన్ని ప్రజాభవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. వీర్లపల్లిలో 335 మంది భూ నిర్వాసితులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు. జెన్ కోలో జూనియర్ అసిస్టెంట్లు, ప్లాంట్ అటెండెంట్లు, ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగాలు ఇచ్చారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని సూచించారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగం ఇండియా స్కూల్ నిర్మిస్తున్నామని చెప్పారు.



## పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం..

- పార్లమెంట్ వద్ద మరోసారి భద్రతా వైఫల్యం
- చెట్టెక్కి, గోడ దూకి లోపలికి ప్రవేశించిన ఆగంతుకుడు
- నూతన పార్లమెంట్ భవనం వద్ద కలకలం

న్యూఢిల్లీ,ఆగస్టు22,(నిజం చెపుతాం) ఢిల్లీలోని పార్లమెంట్ భవనం వద్ద భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. ఈ ఉదయం ఓ ఆగంతుకుడు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఛేదించి పార్లమెంట్ ప్రాంగణంలోకి ప్రవేశించడం తీవ్ర కలకలం రేపింది. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు.

## భారత్, చైనా మధ్య కీలక ముందడుగు

### ఐదేళ్ల తర్వాత మూడు వాణిజ్య మార్గాలు పునఃప్రారంభం

- 2020లో కరోనా, సరిహద్దు ఘర్షణల కారణంగా మూతపడిన మార్గాలు
- ఇటీవల చైనా విదేశాంగ మంత్రి ఢిల్లీ పర్యటనలో వెలువడిన కీలక నిర్ణయం



భారత్, చైనా మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఇరు దేశాల మధ్య ఒక కీలకమైన సానుకూల పరిణామం చోటుచేసుకుంది. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత హిమాలయ ప్రాంతంలోని మూడు కీలక వాణిజ్య మార్గాలను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించాయి. ఈ మేరకు వాణిజ్య కేంద్రాలు తెరుచుకున్నాయి. ఈ నిర్ణయం సరిహద్దు ప్రాంతాల ప్రజలకు, టిబెట్ ఆర్థిక వ్యవస్థకు, ఇరు దేశాల సంబంధాలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.



## గాజాపై ఇజ్రాయెల్ గురి

- తమ షరతులు ఒప్పుకోకపోతే గాజాను నాశనం చేస్తామన్న ఇజ్రాయెల్
- బందీలందరినీ విడిచిపెట్టి, ఆయుధాలు వీడాలని హమాస్‌కు అల్టిమేటం
- గాజాను రఫా, బీట్ హనూన్ నగరాల్లా మారుస్తామని రక్షణ మంత్రి హెచ్చరిక

## దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందే

### రాష్ట్ర సంఘాలకు బీసీసీఐ స్ట్రాంగ్ వార్నింగ్

- దులీప్ ట్రోఫీకి స్టార్ ఆటగాళ్లను ఎంపిక చేయాలంటూ రాష్ట్ర సంఘాలకు బీసీసీఐ లేఖ
- సిరాజ్, కేఎల్ రాహుల్‌ను సౌత్ జోన్ జట్టులోకి తీసుకోకపోవడంపై తీవ్ర అసంతృప్తి




దేశవాళీ ప్రతిష్ఠాత్మక టోర్నీ అయిన దులీప్ ట్రోఫీకి టీమిండియా స్టార్ ఆటగాళ్ల ఎంపిక విషయంలో బీసీసీఐ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మహ్మద్ సిరాజ్, కేఎల్ రాహుల్ వంటి సెంట్రల్ కాంట్రాక్ట్ ఉన్న కీలక ఆటగాళ్లను రాబోయే దులీప్ ట్రోఫీకి సౌత్ జోన్ జట్టులోకి తీసుకోకపోవడాన్ని బోర్డు సీరియస్‌గా పరిగణించింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర క్రికెట్ సంఘాలకు బీసీసీఐ ఘాటుగా ఒక ఈమెయిల్ పంపినట్లు తెలుస్తోంది.




## భారత్‌లో ఓపెన్ ఏఐ ఆఫీస్

- భారత్‌లో అడుగుపెట్టనున్న చాట్‌జీపీటీ మాతృ సంస్థ ఓపెన్‌ఏఐ
- న్యూఢిల్లీలో ఈ ఏడాది చివరికల్లా తొలి కార్యాలయం ఏర్పాటు
- ప్రభుత్వ 'ఇండియాఏఐ మిషన్'కు మద్దతుగా ఈ నిర్ణయం
- వినియోగదారుల పరంగా అమెరికా తర్వాత భారత్‌దే రెండో స్థానం

ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చాట్‌జీపీటీ రూపకర్త 'ఓపెన్‌ఏఐ' సంస్థ భారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించనుంది. దేశంలో తమ తొలి కార్యాలయాన్ని ఈ ఏడాది చివరికల్లా న్యూఢిల్లీలో ఏర్పాటు చేయనున్నట్లు శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. భారత ప్రభుత్వ 'ఇండియాఏఐ మిషన్'కు మద్దతు ఇవ్వడంతో పాటు, దేశంలోని వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం ఓపెన్‌ఏఐకి చెందిన చాట్‌జీపీటీని వినియోగిస్తున్న దేశాల్లో అమెరికా తర్వాత భారత్ రెండో అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. గతేడాదితో పోలిస్తే భారత్‌లో వీక్లీ యాక్టివ్ యూజర్ల సంఖ్య నాలుగు రెట్లకు పైగా పెరిగింది.

## జనజీవన స్రవంతిలోకి మావోయిస్టు కాకరాల సునీత

### ఆర్థిక సాయం అందించిన పోలీస్ కమిషనర్

- మాజీ మావోయిస్టులు సునీత, హరీశ్‌కు ఆర్థిక సాయం
- సునీతకు రూ. 20 లక్షలు, హరీశ్‌కు రూ. 4 లక్షల చెక్కులు
- ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని సీపీ సుధీర్ బాబు హామీ



నాలుగు దశాబ్దాల పాటు మావోయిస్టు ఉద్యమంలో పనిచేసి, ఇటీవల జనజీవన స్రవంతిలో కలిసిన కాకరాల సునీత, చెన్నూరి హరీశ్‌లకు రాచకొండ పోలీసులు ఆర్థిక చేయూత అందించారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వీరికి పునరావాస ప్యాకేజీ కింద చెక్కులను అందజేశారు. సునీతకు రూ. 20 లక్షలు, హరీశ్‌కు రూ. 4 లక్షల చెక్కును అందించారు. వీరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## శునక ప్రేమికుల విజయం

- వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు ఉత్తర్వుల సవరణ
- 8న ఇచ్చిన ఆదేశాల్లో కీలక మార్పులు
- టీకాలు వేసి, పట్టుకున్న చోటే వదిలేయాలని ఆదేశం
- రేబిస్, దూకుడుగా ఉండే కుక్కలకు మాత్రం మినహాయింపు



న్యూఢిల్లీ,ఆగస్టు22,(నిజం చెపుతాం) మొత్తానికి జంతు ప్రేమికులు విజయం సాధించారు. వీధి కుక్కల నియంత్రణ విషయంలో దేశవ్యాప్తంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ సుప్రీంకోర్టు తాజాగా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. గతంలో తాను ఇచ్చిన వివాదాస్పద ఆదేశాలను సవరించిన సర్వోన్నత న్యాయస్థానం, వీధి కుక్కల నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. వీధి కుక్కలను పట్టుకున్న తర్వాత వాటికి అవసరమైన టీకాలు, డీవార్మింగ్ చికిత్స అందించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం, వాటిని ఎక్కడి నుంచి పట్టుకున్నారో అదే ప్రాంతంలో తిరిగి విడిచిపెట్టాలని ఆదేశించింది. తద్వారా వాటి ఆవాసాలకు భంగం కలగకుండా చూడాలని సూచించింది.

# అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు





డిండి ఆగస్టు 22, (నిజంచెపుతాం): డిండి మండల కేంద్రములో మండల ప్రజలు పోచమ్మ బోనాలు ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నిర్వహించే సంప్రదాయాముతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోచ మ్మ ఆలయంలో పురోహితులు గణపతి పూజ నిర్వహించి అనంతరం పోచమ్మ తల్లికి పాలు,పంచామృతాలు, కొబ్బరినీళ్ళతో మహా అభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు సాయంత్రం కోట మైసమ్మ గుడి దగ్గర పూజలు నిర్వహించారు మహిళలు, యువతులు, ఉప వాసాలు ఉండి బొడ్రాయి వద్దకు బోనం కుండ నెత్తిన పెట్టుకొని వచ్చి ప్రదక్షిణలు చేసి బొడ్రాయి వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. పోతురాజుల విన్యాసాలు భాజ భజంత్రీలతో నృత్యాలు చేసుకుంటూ గ్రామ వీధుల గుండా పోచమ్మ ఆల యానికి చేరుకొని ప్రదక్షణాలు చేసి నైవేద్యం సమర్పించి పోచవ్వకు మొక్కులు చెల్లించుకున్నారు .ఈ సందర్భంగా పోచమ్మ బోనాల కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోచమ్మ ఆలయం వద్ద పరిస రాలలో లైటింగ్ ఏర్పాటు చేసి సదుపా యాలు కల్పించారు. స్టేషన్ హౌజ్ ఆఫీసర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశా రు. కార్యక్రమంలో బాదముని శ్రీనివాస్ గౌడ్,మునగపాటి శ్రీనివాసులు, పోలం శ్రీనివాసులు, గుర్రం రాములు, సాయమ్మ కాశన్న, పోలా వెంకటేశ్వర్లు, నూకం వెంకటేష్, గిరమోని శ్రీనివాసులు, మేకల కాశన్న,ఆమనగంటి కృష్ణ, పోలం లక్ష్మణ్, రాములు, కేశవులు, మల్లేష్,పరమేష్, లింగమయ్య, ఎం. ఎ. కలీం, గుర్రం సురేష్, తుమ్మల లక్ష్మారెడ్డి, పురుషోత్తం, రాములు, ప్రవీణ్ రెడ్డి,భయ్యా మల్లయ్య, సలయ్య, వావిళ్ళ తిరుపతయ్య, తదితరులున్నారు.

# మృతుని కుటుంబానికి రావుల భరోసా

**- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి**



పెబ్బేరు మండలం రిపోర్టర్ ఆగస్ట్ 22 (నిజం చెపుతాం) నేడు పెబ్బేరు మున్సిపాలిటీ లోని రెండో వార్డుకు చెందిన సుగురు పెంటయ్య మరణించారు, ఈ విషయాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణసాయి,దిలీప్ రెడ్డి, పెద్దలు మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడం ద్వారా వెంటనే స్పందించి ఆ కుటుంబానికి(5000) ఆర్థిక సాయ అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణ శ్రీ సాయి, వసంతరావు,భీష్మ, మొగులయ్య సంతోష్ రాములు, తదితరులు పాల్గొన్నారు

# సమస్యలు పరిష్కరించుకుంటే ఉద్యమమే: యల్క సోమయ్య గౌడ్





(నిజం చెపుతాం న్యూస్ 22 ఆగస్ట్ 2025 అనంతగిరి) జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతామని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల రెండవ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న జిల్లాలో పెండింగ్ క్లైములను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, నూతన విధానాలను ప్రవేశపెట్టి కార్మికులకు సంక్షేమ పథకాలను దూరం చేస్తుందని, తక్షణమే జిల్లాలో ఉన్న పెండింగ్ క్లైములకు నిధులు విడుదల చేసి కార్మికులకు నష్టం కలిగించే బయోమెట్రిక్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని లేకపోతే ఉద్యమానికి సిద్ధమవుతావని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ మాట్లాడుతూ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికి మాత్రమే ఖర్చు చేయాలని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ అప్ప చెప్పవద్దని, నిధులను పక్కదారి పట్టించాలని చూస్తున్న ప్రభుత్వ ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులుగా నూకల కిష్టయ్య ఉపాధ్యక్షులుగా మాదాసు శ్రీను ప్రధాన కార్యదర్శి మాదాసు సంగయ్య సహాయ కార్యదర్శి మాదాసు శీను (ఎన్టీఆర్) కమిటీ సభ్యులుగా మట్టపల్లి ఉపేందర్, చల్ల కనకయ్య ,కొత్తపల్లి అబ్రెల్లి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి గండు ఉపేందర్ గౌడ్, దార్ల గురవయ్య మాదాసు గామయ్య, సురేష్, బ్రహ్మచారి గోపి ,వెంకటేశ్వర్లు బుచ్చయ్య ,ఉపేందర్ సత్యనారాయణ ,పాపయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# "మార్వాడి గో బ్యాక్".. చౌటుప్పల్ లో స్వచ్ఛంద బంద్ పాటించిన వ్యాపారస్తులు






చౌటుప్పల్,ఆగస్టు22 (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో ఓయూ జేఏసీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "మార్వాడి గో బ్యాక్" అనే నినాదంతో చౌటుప్పల్ లోనే వ్యాపారస్తులు శుక్రవారం రోజున తమ తమ దుకాణ సముదాయాలను స్వచ్ఛందంగా మూసివేసి,బంద్ పాటించారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి65 పై శాంతియుతంగా నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా క్లాత్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి శ్యాం ప్రసాద్,మాజీ అధ్యక్షులు తడక నరసింహులు మాట్లాడుతూ.. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మార్వాడీలే అన్ని రకాల వ్యాపారాలు నిర్వహిస్తున్నారని,ఎన్నో సంవత్సరాలుగా స్థానిక వ్యాపారస్తులు వ్యాపారాలను నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమకు మార్వాడిల వల్ల మా జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారిందన్నారు.గతంలో మా వ్యాపారాలకు సహాయకులుగా స్థానికంగా ఉండే వ్యక్తులను మేము మా దుకాణాల్లో చేర్చుకొని వారికి ఉపాధి ఇచ్చామని,కానీ ఇప్పుడా పరిస్థితి లేదన్నారు.ఎందుకంటే మార్వాడీలు అన్ని రంగాలలో అడుగుపెట్టి వ్యాపారాలు చేస్తూ వారి దుకాణాలలో సహాయకులుగా వారి రాష్ట్రాలకు సంబంధించిన వారినే చేర్చుకొని వ్యాపారాలు చేస్తున్నారు. మన తెలంగాణ సంపదలను వారి రాష్ట్రాలకు తరలించుకుంటూ వ్యాపారాలు చేస్తున్నారన్నారు.అంతేకాకుండా వారు తమ దుకాణాలలో సరుకులను తక్కువ ధరలకు ఇస్తూ నాసిరకం సరుకులను ప్రజలకు అంటగడుతున్నారన్నారు.ప్రజలకు తామే తక్కువ ధరలకు వస్తువులను అందిస్తున్నామని నమ్మబలుకుతూ,ప్రజలను నిండా ముంచుతూ వ్యాపారం చేస్తున్నారన్నారు.ముఖ్యంగా మార్వాడీలను వెళ్లగొట్టాలని మేము అనడం లేదు.కానీ వారు మా వ్యాపారుల వలె నాణ్యమైన వస్తువులను ప్రజలకు అందించి,వ్యాపారం చేయాలన్నదే మా ఉద్దేశమని తెలిపారు. గతంలో కేవలం ఒక బంట్రోతు ఉద్యోగం కోసం తెలంగాణ-ఆంధ్ర ఉద్యమం మొదలైందని,ఆ ఉద్యమం కొనసాగుతూ తెలంగాణ-ఆంధ్ర రాష్ట్రాలు విడిపోయాయని,ఆ ఉద్యమంలో మన వ్యాపారస్తులంతా స్వచ్ఛందంగా పాల్గొన్నామని గుర్తు చేశారు.ఇప్పుడు కూడా మార్వాడి గో బ్యాక్ అనే ఉద్యమంలో వ్యాపారస్తులంతా మార్వాడీల పెత్తనంపై స్వచ్ఛందంగా మునుముందు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లాత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జిల్లా చంద్రయ్య,ఉపాధ్యక్షులు పులిపాటి చిరంజీవి,కార్యదర్శి సుంకి గణేష్,సహాయ కార్యదర్శి పున్నా రామకృష్ణ,కోశాధికారి మసనం యాదగిరి,భాష్పాల జగదీష్,గంజి రవి,రావుల ముత్యాలు,ఇమ్మడి కిషోర్,గోశిక స్వామి,పున్న సత్యనారాయణ, పిల్లలమర్రి అశోక్, జిల్లా బిక్షం,హరిశంకర్, పెద్దగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**స్వర్ణకారుల ఆధ్వర్యంలో...**

ఓయూ జెఎసి పిలుపుమేరకు "మార్వాడి గో బ్యాక్" అనే నినాదంతో శుక్రవారం చౌటుప్పల్ పట్టణంలోని వ్యాపారస్తులు పాటించిన బంద్ లో చౌటుప్పల్ మండల స్వర్ణకారుల సంఘం సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల అధ్యక్షులు కందుకూరు కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి మార్వాడీలు పాన్ బ్రోకర్ పేరుతో ప్రవేశించి,నేడు వారు పెద్ద పెద్ద జువెలరీ దుకాణాలను నడిపిస్తూ,ఇక్కడ స్థానికంగా ఉండే స్వర్ణకార కుటుంబాల పొట్ట కొడుతున్నారని తమ ఆవేదనలను వ్యక్తం చేశారు.మాకు చేతిలో పని లేకుండా పోయిందని,పోనీ వారి షాపులలో పని చేద్దామంటే మాకు ఎవరు పని ఇవ్వరని వాపోయారు. మార్వాడీలు ప్రజలను నమ్మించి తమ నగలను వారి షాపుల్లో కుదువ పెట్టుకొని,చెప్పా పెట్టకుండా రాత్రికి రాత్రి జెండా ఎత్తేసిన సంఘటనలు రాష్ట్రం వ్యాప్తంగా ఎన్నో చోట్ల చేసుకుంటున్నాయన్నారు. ఇప్పటికైనా చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు మార్వాడీలు చేస్తున్న మోసాన్లను గమనించి,స్థానికంగా ఉండే మన స్వర్ణకారులకు పని కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి ముటుకుల్లోజు శ్రవణ్,జిల్లా ఉపాధ్యక్షులు సుంకోజు సంపూర్ణ చారి,సభ్యులు వెంకటాచారి,దాసోజు భిక్షమాచారి,మారోజు పాండు,చొల్లేటి శ్రీను, మల్లికార్జున్,ప్రదీప్, నగేష్,రామాచారి,నరసింహ చారి,కృష్ణ,పాండు,సిహెచ్. బిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండ మండలంలో వివిధ పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు



ఆగస్ట్ 22 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలోని చంద్రుగొండ మండలంలో పనుల జాతర 2025 అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సీతాయిగూడెం మంగయ్యబంజర వెంకటయ్యతండా గ్రామాలలో పర్యటించి సీసీ రోడ్లు ఎంపీపీఎస్ పాఠశాల ప్రహరీగోడ మునగ ప్లాంటేషన్ సందర్శన వంటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.లు

# కాంగ్రెస్ పరిపాలనలో.. రైతులకు యూరియా కొరత.. బిఆర్ఎస్..



చర్ల ఆగస్ట్ 22( నిజం చెపుతాం) కాంగ్రెస్ పరిపాలనలో రైతులకు ఈరియా దొరకని పరిస్థితి ఏర్పడిందని బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ ఆరోపించారు ఈ సందర్భంగా సత్యనారాయణపురం సొసైటీ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగాఈ సందర్భంగా మండల కన్వీనర్ దొడ్డి తాతరావు మాట్లాడుతూ రైతుసోదరులకు అమలుకాని హామీలు ఇచ్చి గద్దెనెక్కి నేడు రైతులకు కనీసం ఎరువులు కూడా అందించకుండా కనీసం ముందుచూపు లేకుండా యూరియా నిల్వలు పెట్టకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ కాంగ్రెస్ పార్టీ పూటకో ప్రకటనలతో రైతులను తీవ్ర గందరగోళంలోకి నెట్టడమే కాకుండా ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి గారు యూరియా కొరతే లేదంటరూ యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడిన వారు రైతులే కాదని వ్యవసాయ శాఖ మంత్రి అంటున్నారు ఇకనైనా రైతులను మభ్యపెట్టే మాటలు మానుకొని రైతులకు తక్షణమే యూరియా సరిపడ పంపిణీ చేయాలి అని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ సూర్యనారాయణ రాజు దినసరపు భాస్కర్ రెడ్డి పంజా రాజు తడికల బుల్లెబ్బాయి నియోజకవర్గ యూత్ నాయకులు కాకి అనిల్ మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పాల సౌజన్య ఎస్సీ సెల్ అధ్యక్షులు కుంభతిని రాము బిసి సెల్ అధ్యక్షులు గోరెంట్ల వెంకటేశ్వరరావు ఎస్టీ సెల్ కార్యదర్శి కారం కన్నారావు యూత్ అధ్యక్ష కార్యదర్శులు ఆంబోజి సతీష్ కుప్పాల నిరంజన్ కట్టం కన్నారావు సాదిక్ గాదంశెట్టి కిషోర్ ఎడ్ల రామదాస్ కోటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# రాంగ్ రింగ్ రోడ్డు సెంటర్ వల్ల అనునిత్యం ప్రమాదాలకు నిదర్శనం





నిజం చెపుతాం న్యూస్‌లి 22/08/2025 భారీ లోడుతో వెళ్తున్న జీడి కర్రల ట్రాక్టర్ బోల్తా అనునిత్యం ప్రమాదాలకు అడ్డగా మారిన రింగ్ సెంటర్భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట, భద్రాచలం రోడ్ లో జీడి కర్రతో వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు,ప్రాణనష్టం జరగలేదు. ఈ ప్రమాదానికి ఓవర్ లోడ్ కారణమని సంఘటన స్థలం వద్ద ఉన్న వ్యక్తులు తెలిపారు.నూతనంగా నిర్మించిన సెంట్రల్ డివైడర్ వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని షాపు యజమానులు తెలిపారు. భారీ వాహనాలకు ఇవ్వాల్సిన చోట దారి ఇవ్వకుండా వేరే చోట ఇవ్వడం కూడా ప్రమాదానికి కారణం అని అన్నారు. ఈ ప్రమాదం వల్ల గంట వరకు వాహనాలు నిలిచాయి. అనునిత్యం ప్రమాదాలకు గల కారణం, రింగ్ రోడ్డు అని స్థానికులు చెప్తున్నారు. షాపుల యజమానులు సరైన రింగు సెంటర్ ను గుర్రాల చెరువు రోడ్డు మరియు పాపిడి గూడెం రోడ్డు మధ్యలో ఇచ్చుంటే ప్రమాదాలు జరగకుండా ఉండేవని సూచించారు. ఇప్పటికైనా అధికారులు రింగు సెంటర్ ని మార్చితే ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు.స్థానిక పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై పడిన లోడ్ ను ట్రాక్టర్ ను పక్కకు తీయించి వాహనదారులకు అంతరాయం ఏర్పడకుండా చేశారు.

# 130 రాజ్యాంగం సవరణ బిల్లు... ప్రజాస్వామ్యానికి పెనుముప్పు..



చర్ల ఆగస్టు 22 (నిజం చెపుతాం) కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన 130 రాజ్యాంగ సవరణ బిల్లు ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారే ప్రమాదం ఉందని బహుజన్ సమాజ్ పార్టీ మండల కార్యదర్శి కొండా చరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాజ్యాంగ సవరణ బిల్లును సమర్థించడం లేదని శుక్రవారం పత్రికా ప్రకటన లో తెలిపారు నేరం నిరూపణ కాకుండానే శిక్ష అమలు జరపాలని ఆలోచన సరైంది కాదు అని తెలిపారు నేర నిరూపణకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా చేయడం సరైనది కాదు అని అన్నారు పాలక ప్రభుత్వాలు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఈ బిల్లుని వాడుకునే అవకాశం దుర్వినియోగపరిచే అవకాశం ఎక్కువగా ఉందని ప్రజల విశ్వసిస్తున్నారని అన్నారు కాబట్టి దేశ ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగం ప్రయోజనాల రీత్యా ప్రభుత్వం దీనిని పునరపరిశీలించాలని కోరారు

# జులురుపాడు మండలంలో పనుల జాతర మహోత్సవం

ఆగస్ట్ 22 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి మండల పరిధిలోని పడమటి నరసాపురం గ్రామంలో ఎంపీడీవో తాళ్లూరి రవి అధ్యక్షతన పనుల జాతర మహోత్సవం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరైన జూలూరుపాడు మండల తహసీల్దార్ శ్రీనివాస్,ఎస్సై బాదావత్ రవి,ట్రాన్స్ కో ఎడిఇ రవి, ఎంపీఓ తులసిరామ్,ఏపీఓ రవికుమార్,ఇరిగేషన్ ఏఈ మీనా,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ యాస్మీన్,పశు వైద్యాధికారి బద్దులాల్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకటేశ్వర్లు,ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు,మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ పలువురు అధికారులు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు మంజూరు ప్రొసీడింగ్ పత్రం అందజేత

**- చెన్నూర్ మున్సిపల్ కమీషనర్ మురళి కృష్ణ**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 22 (నిజం చెపుతాం)మంచిర్యాల జిల్లా చెన్నూర్ పురపాలక పట్టణం లోని 11,వ వార్డు కుమ్మరి బొగుడ వీధిలో సర్వర్ ఉన్నిసా బేగం కు చెందిన ఇంటి నెంబర్ 27-125 గల ఈ ఇల్లు గత 2024 సంవత్సరం ఆగస్ట్ మరియు సెప్టెంబర్ నెలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుర్షిన భారీ వర్షాలకు నివసించుటకు యోగ్యం లేకుండా ఇల్లు మొత్తం కూలిపోయింది. ఇక గత్యంతరం లేక అద్దె,కిరాయి ఇంట్లో ఉంటున్న ఈమె ఇల్లు కూలిపోయిన విషయం పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు పలుమార్లు కూలిపోయిన ఇంటిని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించి కూలిపోయిన ఇంటికి గుర్తించి నివేదికను ప్రభుత్వానికి నివేదించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో 11,వ వార్డు అధికారి ఆర్.మల్లక్క మరియు చెన్నూర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్న సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# విజయానికి చేరువలో వందుర్ గూడ గ్రామ ప్రజలు

**-ఆదివాసి సేన వందుర్ గూడ గ్రామస్థులతో కలసి 8సం.రాల పోరాటం**

**ఆనందాన్ని వ్యక్తపరుస్తున్న గ్రామస్థులు**

**- ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి.వెల్లడి**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 22 (నిజం చెపుతాం)వెంకటాపూర్ 2018 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోని గూడేలు, తండాలను అప్పటి ప్రభుత్వం గ్రామ పంచాయతీలుగా ప్రకటించినప్పుడు అందరు సంబరాలు జరుపుకుంటే మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెంకటాపూర్ వందుర్ గూడ గ్రామ ప్రజలు మాత్రం ఆదివాసి సేన సంఘం ఆధ్వర్యంలో కొత్త జి.పి.కి వ్యతిరేకంగా ఆందోళనలు, నిరసనలతో అధికారులెవ్వరిని గ్రామం లోనికి రానివ్వలేదు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని కూడా ప్రారంభింప చేయ లేదు అదేవిధంగా పంచాయతీ ఎలక్షన్లను కూడా బహిష్కరించారు. కారణం వెంకటాపూర్ గ్రామం ఏజెన్సీ గ్రామం (5వ షెడ్యూల్ ప్రాంతం) ప్రభుత్వ అధికారులు గ్రామస్థులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామస్థుల అభిప్రాయాలు తీసుకోకుండా తప్పుడు సమాచారంతో వందుర్ గూడ గ్రామంను గ్రామ పంచాయతీగా ప్రకటించటమే ఇందుకు కారణం. పంచాయతీగా ప్రకటించటానికి మా గ్రామానికి ఎలాంటి అర్హతలు లేవని గ్రామస్థులు అధికారులదృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ వారి వినతుల విషయంలో అధికారులు వ్యవహరించిన తీరు గ్రామస్థులను తీవ్ర ఆందోళన, విస్మయానికి గురి చేసింది తప్ప సమస్య పరిష్కారానికి ఏ మాత్రం తోడ్పడలేదు. తప్పనిసరి పరిస్థితులలో ప్రముఖ హై కోర్టు న్యాయవాది సి హెచ్ రవి కుమార్ ద్వారా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంను ఆశ్రయించాల్సి వచ్చినదని గ్రామ పటేల్ మరియు పిటిషనర్ కోవ దౌలత్ రావు మొకాశి తెలిపినారు. ప్రభుత్వ అధికారులు తాము తప్పులు చేయటమే కాకుండా ప్రభుత్వాన్ని లెజిస్లేచర్ ను కూడా తప్పుదోవ పట్టించి అవసరం లేకున్నా వందుర్ గూడ ను వెంకటాపూర్ గ్రామ పంచాయతీ నుండి వేరు చేసి నూతన గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేశారని దీనిని గ్రామస్థులు తీవ్రంగా వ్యతిరేకించినప్పటికి అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా చాలా తేలికగా తీసుకున్నారని ఆయన తెలిపినారు. జి పి కేసు విషయంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వద్ద తన వాదనలను బలంగా వినిపించి వాస్తవాలను కోర్టువారికి ఉన్నది ఉన్నట్లుగా కళ్ళకు అద్దినట్లు తెలిపినందుకు న్యాయవాది సి హెచ్ రవి కుమార్ ఎప్పటికప్పుడు సమాచారాన్ని గ్రామస్థులకు చేరవేస్తూ తగిన సలహాలు సూచనలు అందించిన న్యాయవాది సోడే వెంకటేష్ కి ఆయన గ్రామస్థుల తరపున కృతజ్ఞతలు తెలిపినారు.అధికారులు తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఎన్నివిధాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ వాటిని అడుగడుగున ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ ఎదుర్కొని తన వాక్చాతుర్యంతో బలంగా తిప్పికొట్టిన విధానము న్యాయమూర్తి ముందు చేసిన వాదనలు న్యాయవాది సి హెచ్ రవి కుమార్ కి మాత్రమే సాధ్యపడినదని ఆయన కొనియాడారు. దిక్కుతోచని పరిస్థితులలో అధికారులకు బదులుగా ప్రభుత్వం తరపు న్యాయవాది క్షమాపణలు చెప్పాల్సి వచ్చినదని ఆయన తెలిపినారు. తప్పుడు సమాచారంను ప్రభుత్వానికి మరియు లెజిస్లేచర్ కు పంపించి వారిని కూడా తప్పుదోవ పట్టించిన అధికారులను కోర్టులో కూడా తప్పుడు సమాచారం అందించి కోర్టుని కూడా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన అధికారులకు శిక్ష పడే వరకు మా ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మొకాశి బీర్షావ్ తేకం భీం రావు కోవ తిరుపతి ఆడ చందు మెస్రం కాంతారావు మొకాశి రమేష్,రాయిసిడం కొమురయ్య కుంరం చందు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉపయోగకరమైన పనులు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 22 (నిజం చెపుతాం)జాతీయ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) కింద రైతులకు, కూలీలకు ఉపయోగకరమైన పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిర్మల్ గ్రామీణ మండలం డ్యాంగాపూర్‌లో నిర్వహించిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్ నిధులతో నిర్మించిన పశువుల పాకను లబ్ధిదారులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ ఉపాధి హామీ పనుల్లో రైతులకు ఉపయోగపడే గొర్రెలు, పశువుల పాకలు, పౌల్ట్రీ, పొలంబాటలు వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ స్థాయిలో ప్రజలకు ఉపాధి హామీ



పనులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.జిల్లాలో 100% అక్షరాస్యత సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం వచ్చేటట్లు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో వాలంటీర్లను నియమించి అక్షరాస్యతను పెంపొందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అనంతరం 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఎంపీడీవో గజానన్, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# కేజీబీవీల్లో నాణ్యమైన విద్య బోధనకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 22 (నిజం చెపుతాంనిర్మల్ గ్రామీణ మండలం అనంతపెట్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్‌రూమ్, వంటగది, డైనింగ్‌హాల్‌ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యుత్, తాగునీరు, బాత్రూం వంటి సదుపాయాలు సక్రమంగా వినియోగంలో ఉన్నాయా అనే అంశాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రభుత్వ కేజీబీవీల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. సమస్యలేవైనా వాటిని అధికారుల



దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించేలా పాఠశాల ప్రాంగణంలో బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ మైదానాల కోసం ల్యాండ్ లెవెలింగ్ పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఈఓ పరమేశ్వర్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, తాహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీలత, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్లు రాక అంధకారంలో విద్యార్థులు

జనగాం జిల్లా ఆగస్టు 22( నిజ%శీ% చెపుతా%శీ%): రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలి.జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొదల లవకుమార్ దాసగాని సుమ.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8158 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి నియమించలాని అన్నారు స్కాలర్షిప్లు రాక ప్రైవేట్ యజమాన్యాలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వడ్డీలు తెచ్చి మేము విద్యాసంస్థలు నడపలేమని పరీక్షలను బాయ్ కట్ చేస్తున్నారు ఇంకొక విద్యార్థులను పెండింగ్ ఫీజులను బలవంతంగా వసూలు చేస్తున్నారు అయినా ప్రభుత్వం స్పందించలేదు గత పాలకుల నిర్లక్ష్యం ను విమర్శించి వారు అధికారంలోకి వస్తే పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపొందించి బకాయిలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది ప్రస్తుతం రాష్ట్రంలో 13 లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు



చదవాలంటే సర్టిఫికెట్స్ కోసం కాలేజీల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కొన్ని ప్రైవేట్ కళాశాలలైతే ముక్కుపిండి మరియు వసూలు చేస్తున్నారు ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని లేనియెడలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల రమేష్ యాకన్న రాథోడ్ జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మిశెట్టి ఆర్య జిల్లా కమిటీ సభ్యులు మురళీకృష్ణ మనిత్ రాజ్ జగన్ అనిల్ స్నేహ మానస చందన ధన్వంతి నాయకులు వెంకటేష్ శశికాంత్ ఆర్మన్ జగదీష్ పవన్ శ్రీధర్ సాయి చరణ్ సాయి రామ్ దినేష్ జగదీష్ మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 22( నిజం చెపుతాం)పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం ఊట్కూరు మండలం పెద్ద జట్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పక్కనే ఒక చిన్న రేకుల షెడ్ లో మధ్యాహ్న భోజనానికి వంట వండుతుండటం చూసి అసహనం వ్యక్తం చేశారు. వంట గది అపరిశుభ్రంగా ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థులు ఉన్నారని వారికి ఇంత చిన్న షెడ్డులో అపరిశుభ్రత మధ్య వంట వండటం ఏమిటని పాఠశాల హెచ్ ఎంను నిలదీశారు. వెంటనే వంట గది తో పాటు పాఠశాల ఆవరణ ను శుభ్రం చేయించాలని సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని తెలుసుకున్న కలెక్టర్ ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజూ తప్పనిసరిగా మోను ప్రకారమే మధ్యాహ్న భోజనం వండి విద్యార్థులకు అందించాలన్నారు. అయితే పాఠశాల ముందు భాగం, వంట గది స్థలం ప్రైవేటు వ్యక్తులకు చెందినదని, వివాదంలో ఉందని హెచ్ ఎం కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా, అక్కడే ఉన్న గ్రామ పెద్ద ఒకరు ఆ స్థలాన్ని సదరు



స్థల యజమాని పాఠశాలకు ఇచ్చేందుకు అనుకూలంగా ఉన్నారని కలెక్టర్ కు తెలపడంతో ఆ సర్వే నంబర్ వివరాలను ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాలలోని ఏడో తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. భోజనానికి ముందు అందరూ చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. వర్షా కాల సీజన్ కావడంతో అంటువ్యాధులు, జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. తర్వాత పదో తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడుతూ ఎఫ్ ఏ – 1 పరీక్ష ఎలా రాశారని, ఏ సబ్జెక్ట్ హార్డ్ గా ఉందని విద్యార్థు లను అడిగారు. ఎక్కువ

# ఫెయిల్యూర్ కాంగ్రెస్ అంటున్న కర్చర్ల ఎల్లేష్.

శేరిలింగంపల్లి, ఆగస్టు 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – రాష్ట్ర పార్టీ, పిలుపు మేరాకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గ్రేటర్ హైదరాబాద్ లో కరెంట్ షాక్కుతో ఈ మధ్యనే చాలా మంది ప్రాణాలు కోల్పోవడం వీదీ దీపాల సమస్య మరియు రోడ్లు, విద్యుత్ స్తంభాలు తీగల ద్వారా ప్రమాదకరమైన పరిస్థితి,డ్రైనేజీ వ్యవస్థ,మంచినీటి సమస్య ఇతర ప్రభుత్వ అశ్రద్ధకు నిరసనగా బిజెపి తెలంగాణ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ ముట్టడిలో కార్యక్రమంలో భాగంగా అరెస్ట్ చేసి చిక్కడపల్లి పోలీసుస్టేషన్ కు తరలించడం జరిగింది.కర్చర్ల ఎల్లేష్. శేరిలింగంపల్లి 106 డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్.



# న్లైన్ గేమ్‌కు బానిసై విద్యార్థి ఆత్మహత్య..

ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం మరో యువకుడి ప్రాణాన్ని బలిగొంది. చదువుకు, ఆటకు మధ్య సమన్వయం చేసుకోలేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన 18 ఏళ్ల విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో గురువారం చోటుచేసుకుంది. ఆన్‌లైన్‌లో డబ్బుతో ఆడే ఆటలను నిషేధిస్తూ పార్లమెంట్ బిల్లును ఆమోదించిన రోజే ఈ దుర్ఘటన జరగడం విషాదం. లక్నోలోని గోమతినగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతానికి చెందిన 12వ తరగతి చదువుతున్న విద్యార్థి తన గదిలో ఉరివేసుకొని కనిపించాడు. గురువారం ఉదయం కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. విద్యార్థి గదిలో ఒక సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం మరో యువకుడి ప్రాణాన్ని బలిగొంది. చదువుకు, ఆటకు మధ్య సమన్వయం చేసుకోలేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన 18 ఏళ్ల విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో గురువారం చోటుచేసుకుంది. ఆన్‌లైన్‌లో డబ్బుతో ఆడే ఆటలను నిషేధిస్తూ పార్లమెంట్ బిల్లును ఆమోదించిన రోజే ఈ దుర్ఘటన జరగడం విషాదం. లక్నోలోని గోమతినగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతానికి చెందిన 12వ తరగతి

# బిఆర్ఎస్ యువ నాయకుడు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో చింతకుంట పల్లి గ్రామ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణి

కేశంపేట ఆగస్టు 22 (నిజం చెపుతాం) కేశంపేట మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సామజిక సేవకుడు బిఆర్ఎస్ యువ నాయకులు పోచమోని రమేష్ యాదవ్ తమ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందించారు.గ్రామ స్పెషల్ ఆఫీసర్ కేశంపేట మండలం ఎంఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామ యువత, గ్రామ పెద్దలు ప్రోత్సహం అందించి గ్రామం లో 1వ తరగతి నుడి 5వ తరగతి వరకు గ్రామ పాఠశాలలో విద్యార్థుల ని చేర్పించండి అని అన్నారు. ఇక్కడ మంచి అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు వారు మంచి విద్య ను అందిస్తున్నారు కావున గ్రామ పాఠశాల విద్యార్థులకు యువకులు రమేష్ యాదవ్ లాంటి వారు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిచలని కోరారు, విద్యార్థుల కు బ్యాగ్స్ అందించినందుకు యువ నాయకులు రమేష్ యాదవ్ కు అభినందనలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో



గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంఈఓ చంద్రశేఖర్, బిఆర్ఎస్ యువ నాయకులు పోచమోని రమేష్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు సుచరిత, షహీన్, గ్రామ సెక్రటరీ మురళి గ్రామ పెద్దలు కొండల్ రెడ్డి, యాదయ్య, రమేష్, మల్లేష్, గురుప్రసాద్, వెంకటయ్య, శ్రీకాంత్, రవి, రాజేందర్, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, విరేష్, మైబెల్లి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తుంది రాష్ట్ర ప్రభుత్వమే.

**-బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్.**



బయ్యారం:ఆగస్టు.22.(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే యూరియ కృత్రిమ కొరత సృష్టిస్తోందని బీజేపీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు ఆరోపించారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఖరీఫ్,రబీ సీజన్లలో మిగులు నిల్వలను సకాలంలో కేంద్రానికి లెక్క చూపకుండా దారి మళ్లించిందని,ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ముందస్తు అంచనాలు లేకుండా నివేదికలు పంపకపోవడం,ఆ తరువాత తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కేంద్రంపై నెపం వేయడం రాష్ట్ర ప్రభుత్వ అలవాటుగా మారిందని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగాన్ని యూరియా కోసం అష్టకష్టాలు పడేలా చేసి అవస్థలకు గురిచేస్తోందని విమర్శించారు.యూరియా బస్తాలపై వేల రూపాయల సబ్సిడీ కేంద్రం భరిస్తుందని,ఇప్పటివరకు రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల సబ్సిడీ అందించినట్టు వివరించారు. అయినప్పటికీ రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయకుండా ఇబ్బందులు పెడితే,పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతామని ఆయన హెచ్చరించారు.

# కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు కలిసిన మారబోయిన రవి యాదవ్.

శేరిలింగంపల్లి,ఆగస్టు 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈ నెల 24 వ తేది ఆదివారం రోజున మీయాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, సిరిసిల్ల శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అధ్యక్షతన జరగనున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి సన్నాహకంగా.ఆదివారం సమావేశం జరగనున్న మియాపూర్ నరేన్ గార్డెన్స్ ను కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు తో కలిసి పర్యవేక్షించించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు మారబోయిన రవి యాదవ్.శేరిలింగంపల్లి ప్రజలకు ఈ సమావేశం చాలా ముఖ్యం అని కాబట్టి భారీ ఎత్తున విజయవంతం



చేస్తామని, ఎటువంటి అడ్డంకులు వచ్చిన ఈ సభ ఆగేది లేదని రవి యాదవ్ తన మాటలో చెప్పుకొచ్చారు.

# హన్మకొండలో జరిగే ఆదివాసీ హొక్కుల బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ...

బయ్యారం:ఆగస్టు.22. (నిజం చెపుతాంఆదివాసీ హక్కులు,వ్యవస్థల కార్పొరేటీకరణ,కగార్ హత్యాకాండ,కాల్పుల విరమణ అంశంపై ఈ నెల 24 న ఆదివాసీ హక్కుల పోరాట ఐక్య వేదిక అధ్వర్యంలో హన్మకొండ అంబేద్కర్ భవన్ లో జరిగే బహిరంగ ను విజయవంతం చేయాలని బయ్యారం మండల ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక అధ్వర్యంలో శుక్రవారం బయ్యారం మండలం కొత్తపేటలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు.రమణాల లక్ష్మయ్య,తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు.వట్టం ఉపేందర్ మాట్లాడుతూమధ్యభారత దేశంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ లకు కట్టబెట్టడంకోసం దండకారణ్యంలోని ఆదివాసీలను,ఆదివాసీల పక్షాన పోరాడుతున్న మావోయిస్టులను ఆపరేషన్ కగార్ పేరిట అంతమొందించాలని పాసిస్ట్ బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని అన్నారు.గత రెండున్నర దశాబ్దాలుగా మధ్యభారతాన్ని ప్రభుత్వాలు యుద్ధభూమిగా మార్చేశాయి.అనేక ఆపరేషన్ల పేరుతో మోడీ,అమిత్ షా ప్రభుత్వం ఆదివాసులపై హత్యాకాండను కొనసాగిస్తూ మహిళలపై అత్యాచారాలు హత్యలు చేస్తూ అడవి నుండి ఆదివాసులను వెళ్లగొట్టి,బహుళ జాతి కంపెనీలకు, కార్పొరేట్ శక్తులకు అపారమైన ఖనిజ సంపదను అప్పనంగా అప్పజెప్పి ప్రయత్నంలో భాగంగానే ఆదివాసీలను నిర్వాసితులుగా చేస్తున్నారన్నారు. భారత



రాజ్యాంగం ప్రకారం ప్రతి మనిషికి జీవించే హక్కు ఉందని,కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ ప్రజల జీవించే హక్కును కాలరాస్తుందని,ఆదివాసీల రక్షణకోసం రూపొందించిన చట్టాలను తుంగలో తొక్కుతూఆపరేషన్ కగార్ పేరిట మారణకాండ ను కొనసాగిస్తుందని,ఆదివాసీల మీద హత్యాకాండ కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలపేయాలనిప్రజలు, ప్రజాస్వామిక వాదులు,విద్యార్థులు, కార్మికులు, కర్షకులు,మేధావులు, ఆదివాసీ హొక్కుల పోరాట సంఘీభావ వేదిక అధ్వర్యంలో జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల మండల అధ్యక్షులు అలెం క్రిష్ణ,అలేం హరీష్,ఏప అశోక్, బొల్లి మల్సూర్,ఈర్ప శ్రీధర్, తాటి లక్ష్మీనారాయణ, ఏప రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల ఆగస్టు 2(నిజం చెపుతాం) పట్టణంలోని బ్రహ్మకుమారిస్ సంస్థ ఆధ్వర్యంలో మేఘ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రపంచ శాంతిని కోరుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు డాక్టర్ లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ లక్ష్మారెడ్డి రక్తదానం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యకర్తలు యువకులు 24వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# హై స్కూల్ విద్యా బోధన పై ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగుండం ఆగస్టు 23,(నిజం న్యూస్)విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.హై స్కూల్ విద్యా బోధన పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా పని చేయడంలో గాడిలో పడ్డాయని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని కలెక్టర్ తెలిపారు.హై స్కూల్ స్కూల్స్ లో పదవ తరగతి విద్యార్థుల పైనే ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారని,6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కు పాఠ్యాంశాల బోధన బేసిక్స్ నుంచి నేర్పడం చాలా అవసరమని అన్నారు.ప్రతి సబ్జెక్టు పిల్లలకు సులభంగా అర్దం అయ్యేలా బోధన ఉండాలని,బోధన విధానాలలో రావాల్సిన మార్పుల పై సలహాలు,సూచనలు అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ



ఉన్నత పాఠశాలలో 80 శాతం పిల్లలకు పాఠ్యాంశాల పై కనీస పరిజ్ఞానం ఉండాలని అన్నారు.సబ్జెక్టు ఫోరం కాంప్లెక్స్ పరిధిలో ఏర్పాటు చేసి,పాఠ్యాంశాలను మెరుగ్గా బోధించేందుకు పాటించాల్సిన పద్ధతుల గురించి చర్చించాలని,జిల్లా యంత్రాంగం తరుపున అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని, ఉపాధ్యాయులు ప్రతి పాఠ్యాంశం కు సంబంధించి టి.ఎల్.ఎం తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి,సంబంధిత అధికారులు,తదితరులు ా.

# నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం ఆగస్టు 22, (నిజం న్యూస్) కొత్త అసైన్మెంట్ భూములకు అర్హుల జాబితా సిద్ధం చేయాలి.రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం,భూ భారతి దరఖాస్తుల,ప్రజావాణి దరఖాస్తులు,మీ సేవా దరఖాస్తులు,పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు నోటీసుల జారీ పూర్తి చేశామని,ఈ దరఖాస్తుల ఆన్ లైన్ లో నమోదు చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు.ప్రతి మండలంలో గ్రామాల వారిగా కొత్త అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తుల, అర్హుల వివరాల జాబితా అందించాలని అన్నారు.ఆగస్టు నెలాఖరు వరకు భూ సమస్యల దరఖాస్తులు ఆన్ లైన్ నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేటు పట్టా భూములలో సదా బైనమా దరఖాస్తులను హైకోర్టు అనుమతి వచ్చిన తర్వాత పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.పీఓటీ కేసులలో కొత్త



అసైన్మెంట్ భూమి కింద ప్రభుత్వం లబ్ధి చేకూర్చేందుకు అర్హుల జాబితా సిద్ధం చేసుకోవాలని,ప్రభుత్వ తదుపరి ఆదేశాల ప్రకారం ఈ అసైన్మెంట్ చేయడం జరుగుతుందని అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు.మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు.భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్,ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్,తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి...


తొర్రూరు ఆగస్టు 22(నిజం చెప్పుతాం) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను వెంటనే అందించా లని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్( ఏఐపీకేఎంఎస్)జిల్లా కార్యదర్శ ముంజంపల్లి వీరన్న అన్నారు.నేడు వ్యవసాయ కార్మికులతో ధర్నా నిర్వహించి అనంతరం తొర్రూర్ ఎమ్మార్వో కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు సరైన ఉపాధి దొరకక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులను గుర్తించటానికి విధి విధానాలు ప్రకటించి యుద్ధ ప్రాతిపదికన అమలు చెయ్యాలని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి వాటి అమలుకు నిధులు లేవని రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగంగా చెప్పటం స్థాయిని దిగజార్చుకోవటమేనని వారు ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కరవై పట్టణాలకు వలస పోతున్న వ్యవసాయ కూలీలకు సమగ్ర



వేతన చట్టాన్ని రూపొందించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే వ్యవసాయ కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని తీవ్రతను చేస్తామని వారు హెచ్చరించారు. ఇక ఈ కార్యక్రమంలో సంఘం గజ్జి యాకయ్య, గద్దల వెంకటయ్య,బంగారు శ్రీనివాస్ వెంకన్న సత్తయ్య రాములు శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బొగ్గు కార్మికుల సెటిల్మెంట్-ఇన్-అలవెన్స్ పెరిగింది..

రామగుండం ఆగస్టు 22, (నిజం న్యూస్) జూలై 31,2025న, జరిగిన 481వ సమావేశంలో.. సిఐఎల్ డైరెక్టర్ల బోర్డు సెటిల్మెంట్-ఇన్-అలవెన్స్ పెంపును ఆమోదించింది.బొగ్గు గని కార్మికుల సెటిల్మెంట్-ఇన్-అలవెన్స్ను పెంచడానికి కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) యాజమాన్యం ఒక ఉత్తర్వులు జారీ చేసింది. సిఐఎల్ డైరెక్టర్ల బోర్డు జూలై 31,2025 న జరిగిన 481వ సమావేశంలో.. సెటిల్మెంట్-ఇన్-అలవెన్స్ పెంపును ఆమోదించింది.నాన్-ఎగ్జిక్యూటివ్ కేడర్ ఉద్యోగులకు వారి పదవీ విరమణ సమయంలో చెల్లించాల్సిన సెటిల్మెంట్-ఇన్-అలవెన్స్ మొత్తాన్ని



कोल इण्डिया लिमिटेड (एक महारत्न कंपनी)

COAL INDIA LIMITED (A Maharatna Company) MP&IR DIVISION

Coal Bhawan Premise No.4, MAR Plot No AF-III, AA-1A, New Town, Rajarhat, Kolkata 700156

CIN:L23109WB1973GOI028844

Phone: 033 2324 4112, Fax – 033 2224 6527

E-Mail: gmmpnir.cil@coalindia.in

Website - www.coalindia.in

संदर्भ सं:सीआईएल/सी-5बी/JBCCI-XI/Settling-in-allowance/ 75 — दिनांक: 20.08.2025

CITU

कार्यालय ज्ञापन

The Board of Directors of CIL, in its 481st meeting held on 31st July 2025 at CIL HQ, Kolkata have accorded approval for the following:

I. Enhancement of Settling-in-allowance amount payable to Non-Executive cadre employees upon their superannuation to ₹ 20000/- per individual from the existing ₹ 12000/- with prospective effect.

II. The non-executive employees who are residing in company's quarters/leased accommodation will be entitled for the above benefit only after production of vacation of company's quarters certificate issued by the authorized authority.

This implements with immediate effect.

(गौतम बैनर्जी)

महाप्रबंधक(ज.श एवं औ.सं.)

वितरण:

1. अध्यक्ष- सी.आई.एल
2. निदेशक- मानव संसाधन/ व्यवसाय विकास / विपणन / वित्त/ तकनीकी, सी.वी.ओ, सी.आई.एल
3. अध्यक्ष सह प्रबंध निदेशक- ई.सी.एल / बी.सी.सी.एल / सी.सी.एल / डब्ल्यू.सी.एल / एस.ई.सी.एल / एन.सी.एल / एम.सी.एल / सी.एम.पी.डी.आई.एल
4. निदेशक(मानव संसाधन)- ई.सी.एल / बी.सी.सी.एल / सी.सी.एल / डब्ल्यू.सी.एल / एस.ई.सी.एल / एन.सी.एल / एम.सी.एल
5. निदेशक(तकनीकी/सी.आर.डी)- सी.एम.पी.डी.आई.एल
6. सी.वी.ओ- ई.सी.एल / बी.सी.सी.एल / सी.सी.एल / डब्ल्यू.सी.एल / एस.ई.सी.एल / एन.सी.एल / एम.सी.एल / सी.एम.पी.डी.आई.एल
7. कार्यकारी निदेशक(समन्वय) / अध्यक्ष, सी.आई.एल के तकनीकी सचिव, सी.आई.एल
8. महाप्रबंधक( सिस्टम), सी.आई.एल – कंपनी वेबसाईट पर अपलोड करने हेतु आग्रह सहित
9. महाप्रबंधक(खनन), एन.ई.सी
10. महाप्रबंधक / विभागाध्यक्ष (मानव संसाधन )-औ.सं - ई.सी.एल / बी.सी.सी.एल / सी.सी.एल / डब्ल्यू.सी.एल / एस.ई.सी.एल / एन.सी.एल / एम.सी.एल / सी.एम.पी.डी.आई.एल / एन.ई.सी
11. निदेशक (मानव संसाधन), सी.आई.एल के तकनीकी सचिव- सी.आई.एल
12. कार्यालय प्रति

ఒక్కొక్కరికి ప్రస్తుతం ఉన్న రూ.12,000 నుండి రూ.20,000కి పెంచారు.ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి రానున్నాయి.రిటైర్డ్ కార్మికులు క్వార్టర్ వేకేషన్ సర్టిఫికెట్ సమర్పించాలి.లోకల్ గా,సెటిల్ అయ్యేవారికి ఇది వర్తిస్తుంది.36 కిలోమీటర్లు దాటిసెటిల్ అయ్యేవారికి వారి బేసిక్ ని బట్టి వర్తిస్తుంది.కావునకోల్ ఇండియాలో..అమలు చేయనున్నట్లు వెంటనే ఈ ఉత్తర్వులను సింగరేణి లోనూ..అమలు చేయాలని,సిఐటియు గా డిమాండ్ చేస్తున్నాము. మందా.నరసింహారావు సిఐటియు,వేజ్ బోర్డు మెంబర్.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# శ్రీ బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాలల్లో పాల్గొన్న మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్.



జడ్చర్ల ఆగస్టు 22, (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపల్ పరిధి 23 వ వార్డు పాత బజార్ రోడ్ లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి, భోనాల పండుగలి సందర్భంగా మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ,లి దేవాలయం లో అమ్మని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ ఉమాశంకర్ గౌడ్ , బోనాల పండుగ ఉత్సవాల కమిటీ అధ్యక్షులు బాదేపల్లి రంజిత్ బాబు ,లి దేవాలయ కమిటీ సభ్యులు, ఉత్సవాల కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటికి చెట్ల (మొక్కలు) పంపిణీ..



రామగుండం ఆగస్టు 22, (నిజం న్యూస్) 22-08-2025,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ లక్ష్మీపురం కమ్యూనిటీ మరియు స్కూల్ ఆవరణలో..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న చెట్లు నాటే కార్యక్రమంలో భాగంగా,ఇంటి ఇంటికి చెట్లు పంపిణీ కార్యక్రమంలో..వార్డ్ ఆఫీసర్ సాయి,మాజీ కార్పొరేటర్ కందుల సతీష్ జిల్లా అధికార ప్రతినిధి,మరియు డివిజన్ అధ్యక్షులు మానాల ప్రభాకర్,కన్నూరి శంకర్ మున్సిపల్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, మహమ్మద్ గౌస్ మున్సిపల్ ఉపాధ్యక్షులు,కొయ్యడ రవి,ఆర్పీలు అనసూర్య రజిత,సరోజన,మరియు మహిళలు పాల్గొనడం జరిగింది.

# డీజీఎం గీతేంద్ర సింగ్ ఆధ్వర్యంలో.. ఘన సన్మానం కార్యక్రమం



రామగుండం ఆగస్టు 22, (నిజం న్యూస్) అర్జీ వన్ ఏరియా వర్క్ షాప్ లో డైరెక్టర్ (ఈ %డ% ఎమ్) సత్యనారాయణ రావు పదవి విరమణ సందర్భంగా..వర్క్ షాప్ డీజీఎం గీతేంద్ర సింగ్ ఆధ్వర్యంలో.. ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో..అర్జీ వన్ జీఎం లలిత్ కుమార్,వర్క్ షాప్ డీజీఎం గీతేంద్ర సింగ్,ఏఐటీయూసీ అర్జీ వన్ బ్రాంచ్ సెక్రటరీ అరెల్లి పోశం,పిట్ సెక్రటరీ బలుసు రవి,ఇంజనీర్లు చంద్రశేఖర్, శ్రీనివాస్,రాజకుమార్,రామకృష్ణ మరియు ఆఫీస్ సూపరండెంట్ నార్ల శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ లు మరియు ఫోర్మెన్ లు,యూనియన్ నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద విధానాలను శాఖ స్థాయిలో నుండి వ్యతిరేకించాలి...

**- జిల్లా రాజకీయ శిక్షణ తరగతులలో రాష్ట్ర నాయకులు పి. సోమయ్య.**

తొర్రూరు టౌన్ ఆగస్టు 22(నిజం చెప్పుతాం)దేశంలో బిజెపి పార్టీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పి కొట్టేందుకు గ్రామ శాఖల స్థాయిలో నుండి పోరాటాలు ఉదృతం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య అన్నారు. తొర్రూరు మండల కేంద్రంలో తిరుమల ఫంక్షన్ హల్ లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించి వారు మాట్లాడారు. కేంద్రం లో బిజెపి పార్టీ అడిందే ఆట,పాడిందే అన్న చందంగా తయారైందని మండిపడ్డారు. స్వతంత్రంగా పని చేసే ఎన్నికల సంఘాన్ని చేతిలోకి తీసుకోని బిహార్ లో సామూహికంగా ఓట్ల తొలగింపు చేపట్టి రాజ్యానికి విరుద్ధంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని అపహసం చేసిందని వారు పేర్కొన్నారు. బిజెపి మెజారిటీ మతాన్ని రెచ్చగొట్టి ఆయా ఓట్లను ఐక్యం చేసి ఎన్నికల్లో లబ్ది పొందుతుందన్నారు. ప్రజాస్వామాన్యాన్ని అణచి వేస్తుందని, అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తుందన్నారు. మైనార్టీలు, దళితులు, గిరిజనులు, మహిళలపై దాడులకు పాల్పడుతూ సామాజిక న్యాయాన్ని దెబ్బతీస్తుందన్నారు.అనంతరం గునిగంటి రాజన్న ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన శిక్షణ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో గట్టెక్కడానికి అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను అమలు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని దుయ్యబట్టారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను గ్రామ స్థాయిల లోకి తీసుకువెళ్ళి ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. క్లాసులు ప్రారంభ సూచికగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు జన్నపురెడ్డి సోమిరెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కమిటి సభ్యులు బొల్లం




అశోక్, మండల కార్యదర్శి యం.డి.యాకూబ్, గునిగంటి మోహన్, సీతారాం, హరి,మండల నాయకులు యం.సాంబయ్య, జె.శ్రీనివాస్, దొనక దర్గయ్య, సాయి మల్లు, జితేందర్ రెడ్డి, డి.యాకయ్య, బొల్లం మమతా, కె.యాకయ్య, కొత్త వెంకటరెడ్డి, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య, తిమ్మిడి రవి, యనమాల క్రాంతి కుమార్, బోర స్వామి, వెంకటేశ్వర్లు, ఉమ్మ గాని యాకయ్యతదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుడి జన్మదిన వేడుకలు

జడ్చర్ల ఆగస్టు 22, (నిజం చెపుతాం) జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్దన్ గౌడ్ జన్మదిన సందర్భంగా బిజెపి పట్టణ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడమైనది బిజెపి పట్టణ అధ్యక్షుడు ఎడ్ల అమర్నాథ్ గౌడ్ బలవర్ధన్ కి శాలువా తో సత్కరించి కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ఎం.బి బాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు రాబోతుల శ్రీనివాస్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు నాగసాల శ్రీనివాస్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకట్, పట్టణ ఎస్సీ అధ్యక్షుడు జగదీష్. కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు మురళి కృష్ణ, ఎస్టి మోర్చా నాయకుడు మోహన్ నాయక్, మహేష్, సోషల్ మీడియా మహేష్ కుమార్, కోడుగల్ శివ,తదితరులు పాల్గొన్నారు



# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్**



జడ్చర్ల ఆగస్టు 22, (నిజం చెపుతాం)శుక్రవారం రోజు పట్టణంలోని కంచలింగ మనే మ్మ ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ యూనియన్ పట్టణ నాలుగో మహాసభ ఘనంగానిర్వహించారు .దీనికి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ పట్టణాలను పరిశుభ్రంగా పచ్చదనం వెల్లి విరిసే రకంగా చక్కగా తీర్చిదిద్దే మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచుతామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు పెంచి పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన పోరాటాల బాటలో పయనిస్తామని, అవసరమైతే అన్ని సంఘాలను ఏకం చేసి సమ్మె కైనా సిద్ధమవుతామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కనీస వేతనం 26,000 అమలు పరచాలని కార్మికుల సమస్యలు పరిష్కరించి వాగ్దానాలు అమలు పరచాలని విజ్ఞప్తి చేశారుయూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలను అనేక రూపాల్లో ఆదాయాల్లో అందంలో చక్కగా తీర్చిదిద్దే కార్మికులందరూ కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ కింద వెట్టి చేస్తున్నారని ,వారికి రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ను పిఎఫ్, ఈఎస్ఐ, డెత్ క్లేములు ఇతర సౌకర్యాలు, పెండింగ్ క్లైమ్ లను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర నరసింహులు, ఆకుల వెంకటేశులు మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న పలు సమస్యలపై పోరాడి సాధించుకుంటామని. కార్మికులకు హామీనిచ్చారు. దీనికి ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, మాజీ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కమరలి, జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్ ,ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్,మహా బాబు నగర్ మున్సిపల్ యూనియన్ నాయకులు ప్రభాకర్ , చిన్నికృష్ణ తదితరులు సందేశాలు ఇచ్చారు.ఇందులో కృష్ణ, మహేష్ ,విద్యాసాగర్, కరీం, ఇంద్రమ్మ, అంజమ్మ ,అలివేలు, శివమ్మ ,పాండు, కిరణ్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది ఇందులో పలు తీర్మానాలు చేశారు కార్మికుల వేతనాలు ఒకటో తారీకునేచెల్లించాలని ,పెండింగ్ పీఎఫ్ క్లైములు తక్షణమే పరిష్కరించాలని. ఎనిమిది గంటల పనిని అమలు పరచాలని, అధికారుల వేధింపులు ఆపాలని తదితర తీర్మానాలు ఆమోదించారు. మహాసభకు ముందు అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా ఇందిరాగాంధీ చౌరస్తా నేతాజీ రోడ్డు మీదుగా కంచ లింగ మణెమ్మ ఫంక్షన్ హాల్ వరకు చేరుకున్నారు

# చిత్రలేఖన పోటీలలో జడ్పిహెచ్ఎస్ లింగోజిగూడెం విద్యార్థుల ప్రతిభ..



చౌటుప్పల్,ఆగస్టు22 (నిజం చెపుతాం,): "కల్టివేటింగ్ ఆర్ట్,హైదరాబాద్" వారు పర్యావరణం పై చౌటుప్పల్ మండల స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగోజిగూడెం లోని విద్యార్థులు జనసేన పార్టీ నాయకులు పర్నే శివారెడ్డి ప్రోత్సాహంతో ఏడుగురు విద్యార్థులు పాల్గొన్నారు.వారిలో ఇద్దరు విద్యార్థులు గోల్డ్ మెడల్ మరియు సిల్వర్ మెడల్ సాధించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమాజ సేవకులు పర్నె శివారెడ్డి పాల్గొని ఏడుగురు విద్యార్థులకు సర్టిఫికెట్లు, ప్రథమ,ద్వితీయ స్థానాల పొందిన జంపాల అక్షయ,ద్వితీయ స్థానం పొందిన ఊదరి జయవర్ధన్ లకు గోల్డ్ మెడల్,సిల్వర్ మెడల్ మరియు ప్రోత్సాహక బహుమతులకై 2వేల రూపాయలు మరియు 1000 రూపాయలు చొప్పున అందజేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగోజిగూడెం ఆవరణలో ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సమాజ సేవకులు పర్నే శివారెడ్డి,పెద్దగొని లింగస్వామి లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థుల వలే ఎక్కడ తీసిపోకుండా అన్నింట్లోనూ ముందుండాలని విద్యార్థులందరికీ ఐడి కార్డ్స్(గుర్తింపు కార్డులు) తయారు చేయించి విద్యార్థులకు అందజేసారు.పాఠశాలకు సంబంధించి విద్యార్థులకు ఏమైనా అవసరాలు కనుక ఉన్నట్లయితే తీరుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మాధవరెడ్డి,అరుణ,పురుషోత్తమ చారి,విజయలక్ష్మి,రమేష్ రెడ్డి, అనిల్ కుమార్,దేవేందర్ లు పాల్గొన్నారు.

# త్రినాధ్ రెడ్డి జ్ఞాపకార్థం అమ్మానాన్న అనాధాశ్రమంలో అన్నదానం



చౌటుప్పల్,ఆగస్టు22 (నిజం చెపుతాం):రంగారెడ్డి జిల్లా అంబర్ పెట్ మున్సిపాలిటీ కుంట్లూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు సుంచు త్రినాధ్ రెడ్డి 21వ జయంతి సందర్భంగా శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాధాశ్రమంలోని అనాధలకు ఆయన తల్లిదండ్రులు సుంచు జంగారెడ్డి-లావణ్య దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు త్రినాథ్ రెడ్డి చిత్రపటానికి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తాత బాల్ రెడ్డి,నాయనమ్మ అండాలు,చెల్లెల్లు హిందు,చాతుర్య,ఎల్లగిరి గ్రామ మాజీ సర్పంచ్ రిక్కల ఇందిరా-సత్తిరెడ్డి,సుంచు శ్రీను రెడ్డి,పిన్ని సబితా,పిసాటి అంజిరెడ్డి,కలమ్మ,కోమటిరెడ్డి సంజీవరెడ్డి,పల్లవి,సప్పిడి ప్రదీప్ రెడ్డి,అనూష,రాజేశ్వరి,రిక్కల నిఖితా రెడ్డి,ప్రవన్య,మరియు అమ్మానాన్న అనాధాశ్రమం వ్యవస్థాపకులు గట్టు శంకర గురూజీ పాల్గొన్నారు.

# ఘనంగా చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు

**- పాలకూర్ల యాదయ్య గౌడ్(సూర్య) ఆధ్వర్యంలో**

సంస్థాన్ నారాయణపురం,అగస్టు22, (నిజం చెబుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పద్మ విభూషణ్,జాతీయ ఉత్తమ నటుడు,మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో నారాయణపురం స్థానిక చౌరస్తాలో ఆయన అభిమానులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి,కేక్ కట్ చేయించి మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య గౌడ్,(సూర్య),మాట్లాడుతూ చిరంజీవి బ్లడ్ బ్యాంకు ను ఏర్పాటు చేసి ఎంతోమంది అనారోగ్యాలకు రక్తదాన శిబిరాలు నిర్వహించారని,ఎంతోమంది పేదలకు మేలు చేశారని తెలియజేశారు.ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దూసరి నారాయణ గౌడ్,సురపెల్లి శివాజీ,దూసరి వెంకటేష్ గౌడ్,సంస్థాన్ నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ,పల్లె ఆనంద్ గౌడ్,రాసాల ఆంజనేయులు సాగర్,ఓరుగంటి లింగస్వామి,బద్దం లింగస్వామి(స్టాలిన్),సికిలమెట్ల ప్రభాకర్,పత్రిక విలేఖరి సింగం కృష్ణ,చిలివేరు శంకర్,జనగాం నరసింహ్మ,వడ్డేపల్లి రాములు,గొల్లూరి మహేష్,రాపర్తి బిక్షం గౌడ్,చెరుకుపల్లి నారాయణ,అభిమానులు,ప్రజలు, తదితరులు,పాల్గొన్నారు.కలు







# ఇందిరమ్మ రాజ్యంలో సొంత ఇందిరమ్మ ఇల్లు





**- ఎమ్మెల్యే మెగా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 22 (నిజం చెపుతాం)ఖిల్లా గణపురం మండలం సల్కేలాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మేఘారెడ్డి మార్నింగ్ వాక్ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని సమస్యలను గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడారు.గత పదేళ్ల కాలంలో ఇందిరమ్మ ఇంటి కోసం రేషన్ కార్డు కోసం ఎన్నో పర్యాయాలు అధికారుల చుట్టూ తిరిగిన, రాజకీయ నాయకుల చుట్టూ తిరిగిన, ఎలాంటి లాభం లేకుండా పోయిందని తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నమని మహిళలు కన్నీటి కన్నీటి పర్యంతమయ్యారు.నేడు ఇందిరమ్మ రాజ్యంలో మా సొంత ఇంటి కల నెరవేరిందని, రేషన్ కార్డులు అందాయని, సన్న బియ్యం ఇంటింటికి వస్తున్నాయని, మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.మార్నింగ్ వాక్ లో గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే కు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..





**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 22 (నిజం చెపుతాం)పనుల జాతరలో భాగంగా వనపర్తి మండలం లోని పలు గ్రామాలలో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.వెంకటాపురం గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం అంకూరు గ్రామం వద్ద వనపర్తి రోడ్డుపై నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.చిమనగుంటపల్లి సమీపంలో నిర్మించిన రెండు హై లెవెల్ బ్రిడ్జిలను ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం చిట్యాల గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు రవి కిరణ్,మైనార్టీ నాయకులు రహీం, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సంబంధిత శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం వనపర్తి మండలం నూతన కమిటీ ఎన్నిక







**- జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 22 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో వనపర్తి మండల గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక నేడు వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి మండల గౌడ సంఘ నూతన కమిటీ ఏర్పాటులో భాగంగా వనపర్తి మండల గౌడ సంఘం అధ్యక్షునిగా తిరుపతయ్య గౌడ్ ఉపాధ్యక్షులుగా,కాటమోని శరత్ గౌడ్, ఖాసీం గౌడు ప్రధాన కార్యదర్శిగా అశోక్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. రవీందర్ గౌడ్. కోశాధికారి కాట గౌని శ్రీనివాస్ గౌడ్, గౌరవాధ్యక్షులు గా శ్రీనివాస్ గౌడ్ రాములు గౌడ్ గౌడ సంఘం సలహాదారులు సూర్యం గౌడ్ వనపర్తి మండల యూత్ అధ్యక్షుడు గా బాధ గౌని సురేష్ గౌడ్.వనపర్తి మండలం గౌడ సంఘం యూత్ ప్రధాన కార్యదర్శిగా ఆర్ గంగాధర్ గౌడ్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.నూతనంగా ఏర్పడినటువంటి మండల కమిటీకి వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియమించబడిన నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి ఘనంగా శాలువాతో సన్మానం చేసి వనపర్తి జిల్లా గౌడ సంఘం తరపు నుండి వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది... ఈ యొక్క కార్యక్రమంలో వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్ జిల్లా గౌరవ సలహాదారులు,నరసింహ గౌడ్,ఆంజనేయులు గౌడ్ ఉపాధ్యక్షులు .....సంగమేశ్వర గౌడ్ ,కృష్ణ గౌడ్.. ప్రధాన కార్యదర్శి... రామన్ గౌడు ,,, వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల బాలరాజు గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కల నరేందర్ గౌడ్,, జాయింట్ సెక్రెటరీ లు తిలకేశ్వర్ గౌడ్ ,,,,,కొండ శ్రీనివాస్ గౌడ్.మీడియా కన్వీనర్ సారే పురేందర్ గౌడ్. వనపర్తి పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు బత్తుల వినోద్ గౌడ్,, వనపర్తి మండలం సభ్యులు తిరుపతయ్య గౌడ్ అశోక్ గౌడు రాములు గౌడ్ శరత్ గౌడ్ ,,,రవీందర్ గౌడు మండల సభ్యులు పానగల్ మండల సభ్యులు రాజవర్ధన్ గౌడ్ ,,శరత్ గౌడ్ అకీ రమేష్ గౌడ్ గంగాధర్ గౌడ్.కాటమను శ్రీనివాస్ గౌడ్.అశోక్ గౌడ్ తదితరులుపాల్గొన్నారు

# శ్రీ చిట్టి పిల్లారయ్య స్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు

మచిలీపట్నం, ఆగస్టు 22,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో మచిలీపట్నం బుట్టాయి పేటలో వేంచేసి యున్న శ్రీ చిట్టి పిల్లారయ్య స్వామి వారి దేవస్థానం లో ఈనెల 27 నుండి సెప్టెంబర్ 6 వ తేదీ వరకు శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి.ప్రతిరోజూ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించ నున్నారు.అలాగే ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలను భక్తుల కోసం ఏర్పాటు చేసారు. అందులో భాగంగా 27 ఉదయం స్వామివారి రజత కవచ అలంకార దర్శనం,శ్రీ లక్ష్మీ గణపతి హెూమం,28 న ఉమాసహస్ర వైభవం అనే అంశంపై ప్రవచనం, 29న శ్రీ త్యాగ షష్టి కార్యక్రమం,స్వరార్చన,30 న పాహి రామప్రభో సంగీత రూపకం,31 న వేద పండితుల సత్కారం,సెప్టెంబర్ 1న శ్రీమన్నారాయణీయం,2న సామూహిక లలితా సహస్ర నామ పారాయణం, మణి ద్వీప వర్ణన పారాయణం, 3న శ్రీ వల్లభా గణపతి కళ్యాన ము,4న స్వామివారి పుష్ప రథోత్సవం,స్వామివారి ఊరేగింపు, 5న సహస్ర దీపాలంకరణ సేవ,ఉంజల సేవ, 6న సామూహిక శ్రీ లక్ష్మీ గణపతి హెూమం,పూర్ణాహుతి, పుష్పయాగము,భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు వున్నాయి.ఈ పూజా కార్యక్రమాలు దేవస్థానం ప్రధాన అర్చకులు ఘంటసాల మురళీ మోహన శర్మ ఆధ్వర్యంలో జరుగుతాయి.



# పనుల జాతర 2025





**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 22 (నిజం చెపుతాం)పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఖిల్లా ఘనపురం మండలం సల్కలాపురం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్నీ ప్రారంభించారు.గ్రామం లోని పాఠశాలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో మాట్లాడారు.అనంతరం అప్పారెడ్డిపల్లి గ్రామంలో కొత్త అంజనమ్మ నూతనంగా నిర్మించుకున్న నాటు కోళ్ల పెంపకం ఫామ్ ను ప్రారంభించారు.అనంతరం ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జ్ ను ప్రారంభించారు.అనంతరం ఖిల్లా ఘణపురం మత్స్యకారుల కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండ్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు విజయ్ కుమార్, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు గంజాయి రమేష్, వెంకట్రావు, క్యామ వెంకటయ్య కాంగ్రెస్ నాయకులు సాయి చరణ్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఆగారం ప్రకాష్, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఆత్మహత్య

జడ్చర్ల ఆగస్టు 22 (నిజం చెపుతాం) పట్టణంలోని సాయి మందిర్ వెళ్లే దారిలో జడ్చర్ల మున్సిపాలిటీ నాలుగో వార్డ్ వెంకటేశ్వర కాలనీలో మంచన రాఘవేందర్ ఇంటిలో పూర్ణ నాయక్ గోప్యా నాయక్ అనే ఇద్దరుభార్యభర్తలు ఇద్దరు కొడుకులు ఒక కూతురు తో కలిసి కిరాయికి నివసిస్తుండేవారు శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు కుటుంబ కలహాలతో క్షణికావేశంలో భర్త లేని




సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది ఆత్మహత్య చేసుకున్న మహిళ పూర్ణా నాయక్ నసురుల్లాబాద్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగాపనిచేస్తుంది ఆమె భర్త గోప్య నాయక్ బూరుగుపల్లి పెద్దతండ ఇతను కూడా ప్రభుత్వ ఉపాధ్యాయునిగాపనిచేస్తున్నాడు భర్త ఫిర్యాదు మేరకు ఎస్సై మల్లేష్ కేసు దర్యాప్తు చేస్తామన్నారు

# ఘనంగా మెగాస్టార్ జన్మదినోత్సవం

**- ఘనంగా మెగాస్టార్ జన్మదినోత్సవం**

కాకినాడ, ఆగస్టు 22 (నిజం ప్రతినిధి): రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి 70 వ జన్మదినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ 1955 ఆగస్టు 22న మొగల్తూరులో జన్మించిన మెగాస్టార్ చిరంజీవి ప్రముఖ సామాజిక సేవా తత్పరులు, దక్షిణాదిన ప్రముఖ చలనచిత్ర నటుడని అన్నారు. తెలుగు ,తమిళ, కన్నడ ,హిందీ తదితర భాషల్లో 152 కి పైగా చిత్రాలలో నటించారని అన్నారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా పనిచేసిన చిరంజీవి పర్యాటక రంగాన్ని కూడా ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. పర్యాటక శాఖ మంత్రిగా బీచ్ వద్ద పార్క్ ఏర్పాటు చేయడంతో పాటు మడ అడవులను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దారని డాక్టర్ అడ్డాల తెలిపారు . ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న మెగాస్టార్ స్థాపించిన చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ,చిరంజీవి ఐ బ్యాంకులు రాష్ట్రంలో అత్యధికంగా నేత్రదానం, రక్తదానం చేస్తున్న ఏకైక సంస్థలుగా గుర్తింపు పొందాయన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా చారిటబుల్ ట్రస్ట్ అత్యుత్తమ సేవా సంస్థగా రాష్ట్ర ప్రభుత్వ పురస్కారాలను అందుకుందని అన్నారు. మెగాస్టార్ చిరంజీవి



మూడుసార్లు రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డులు, తొమ్మిది సార్లు దక్షిణాది ఫిలింఫేర్ అవార్డులు అందుకున్నారన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ అందుకున్న చిరంజీవి కేంద్ర ప్రభుత్వం నుండి పద్మభూషణ్, పద్మ విభూషణ్ వంటి పురస్కారాలను అందుకున్నారని అడబాల తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు, ఎస్. శ్రీ నగేష్, చింతపల్లి సుబ్బారావు, పి ధర్మచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# జానపద కళలను ప్రోత్సహిద్దాం

కాకినాడ, ఆగస్టు 22 (నిజం ప్రతినిధి): మన సంస్కృతిలో భాగమైన జానపద కళలను ప్రోత్సహిద్దామని జానపద గాయకుడు ,శ్రీ నటరాజ నిలయ చర్మాచిత్ర అధ్యక్షులు టి పవన్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక రమణయ్యపేట లో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ జానపద కళా దినోత్సవం ఘనంగా జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానపద సాహిత్యం మన భారతీయులకు ఎంతో గర్వకారణమని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా ప్రాచీన జానపద కళారూపం తోలుబొమ్మలాట, హరికథలు, బుర్రకథలు, జానపద నాట్యం ఇలా పలు విద్యలను తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రదర్శనలు ఇచ్చామన్నారు. ఇటీవల ఈటీవీ నిర్వహించే జబర్దస్త్ కార్యక్రమంలో కూడా పాల్గొన్నామని పవన్ తెలిపారు. అనంతరం జానపద గేయాలను ఆలపించి తోలుబొమ్మలాట ప్రదర్శించారు . ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో పవన్ కుమార్ తదితరులను



ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు , పి. ధర్మచంద్ర రాజు, ఎస్.నగేష్, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు

కాకినాడ, ఆగస్ట్ 22 (నిజం ప్రతినిధి): శ్రావణమాసం ఆఖరి శుక్రవారం కావడంతో కాకినాడలోని శ్రీ బాలా త్రిపుర సుందరం అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన వరలక్ష్మి వ్రత వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థల భావం వాళ్ళ కొద్దిగా ఇబ్బంది కలిగినా మహిళలు భక్తిశ్రద్ధలతో ఈ వ్రత వేడుకల్లో పాల్గొనడంతో ఈ కార్యక్రమ విజయవంతమైందని ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి నారాయణరావు (బాబ్జి) తెలిపారు. శుక్రవారం అమ్మవారి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రావణ శుక్రవారం రోజు మహిళలకు ఏర్పాటు చేసినందుకు వ్రత వేడుకల విషయాలను బాబ్జి వెల్లడించారు. కాకినాడలోని శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని దాన్ని ఎప్పుడూ సుస్థిరపరుస్తామన్నారు. వ్రత వేడుకలకు ఈ ఆలయంలో సుమారుగా 2వేల మంది మాత్రమే సరిపోయే స్థలం ఉందని కొందరు అధికంగా రావడంతో వారికి వేడుకలు నిర్వహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించిన పూజా కార్యక్రమాలలో మహిళా భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. తెల్లవారు జాము నాలుగు గంటల నుంచి వాలంటీర్లు భక్తులకు ఏర్పాటు చేయడంలో నిమగ్నమయ్యారని వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.



# శరవణ క్లబ్ ఆధ్వర్యంలో హృదయ అవగాహన సదస్సు.



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)ఆగస్ట్ 22: – అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో సరోవర్ పోర్టికో సహకారంతో శుక్రవారం హృదయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ రత్నారావు అధ్యక్షత వహించారు. తన ప్రసంగంలో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు ఆరోగ్య అవగాహనపై శరవణ క్లబ్ ఎల్లప్పుడూ ముందుండి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ముఖ్య అతిథి డిస్ట్రిక్ట్ గవర్నర్ పెంకే గోవిందరాజు ఈ కార్యక్రమాన్ని అభినందించి ఆరోగ్య సంరక్షణలో ముందస్తు జాగ్రత్తలు ఎంత ముఖ్యమో వివరించారు. అలయన్స్ క్లబ్బులు ప్రజా సేవలో చేస్తున్న కృషిని ప్రశంసించారు. గౌరవ అతిథి, డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ పెంకే శివకుమార్ ఈ అవగాహన కార్యక్రమాలు ప్రజలలో ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవరచుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు. క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ దిలీప్ కుమార్ సధనాని సభ్యుల చురుకైన పాల్గొనడం ప్రశంసించి, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఫెసిలిటేటర్ డివివి సత్యనారాయణ తన ప్రసంగంలో హృదయం ఎలా పనిచేస్తుందో, రక్త ప్రసరణ విధానం, వాల్వ్‌లు, పంపింగ్ వ్యవస్థ గురించి విపులంగా వివరించారు. అలాగేసమతుల్య ఆహారం, నిత్య వ్యాయామం, మానసిక ఒత్తిడి నియంత్రణ హృదయ రోగాలను నివారించడంలో ఎంత కీలకమోనియమిత ఆరోగ్య పరీక్షలు హృదయ సంబంధిత వ్యాధులను తొలిదశలో గుర్తించడానికి ఎంత అవసరమోనని చెప్పారు. అలాగే ధూమపానం, మద్యపానం, జంక్ ఫుడ్ వంటివి హృదయాన్ని నిశ్శబ్దంగా దెబ్బతీస్తాయని సభ్యులకు తెలిపారు. క్లబ్ సభ్యులు కుడిపూడి వెంకటేశ్వరరావు, ఏ భాస్కరరావు, డిఎల్ శాస్త్రి, కే శ్రీ లక్ష్మి, కేదారశెట్టి శ్రీదేవి, కేదారశెట్టి శ్రీను, మల్లాది మనోహర్ వర్మ, మల్లాది ఈశ్వరి, దామిశెట్టి శ్రీనివాసరావు, దులిపూడి రామకృష్ణ, పడల సూర్యనారాయణ రెడ్డి, చిట్టూరి వీరవర ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ అహోబిల అమృత ఆసుపత్రి లో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్టు 22 :– స్థానిక కాకినాడ శ్రీనగర్ లో ఉన్న శ్రీ అహోబిల అమృత ఆసుపత్రిలో కాకినాడ వైద్యుల చే మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల సంధర్భంగా కేక్ కోసి వైభవంగా నిర్వహించారు.డా గౌతమ్ ప్రవీణ్ మాట్లాడుతూ"మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకునిమేమందరం ఇక్కడ కలుసుకోవడం ఆనందంగా ఉందని,ఆయన సేవాభావం, ప్రజల పట్ల ఆయన చూపిన మమకారం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆరోగ్యం, ఆయుష్షు కలగాలని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను. డా అడ్డాల మాట్లాడుతూ"గూస్‌బంప్స్ కలిగించే మాస్ మూమెంట్స్ నుంచి, పవర్‌ఫుల్ డైలాగ్స్ వరకు ఎవరూ చేయలేని డ్యాన్స్ మూవ్స్ వరకూ ఆయన అందరికీ జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలు అందించారని,.సాధారణ ఆరంభం నుంచి కోట్లాది హృదయాలను గెలుచుకున్న ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం అని అన్నారు.డా చిట్ల కిరణ్ మాట్లాడుతూ""పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి సినిమా ప్రయాణం అందరికీ స్ఫూర్తిదాయకమని, సమాజం, ప్రజా జీవన రంగాలలో మీ విశిష్టమైన సేవలు గర్వకారణమే కాకుండా స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. మీకు ఎల్లప్పుడూ ఆరోగ్యం, ఆనందం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో డా శ్రీమన్నారయణ, డా రాజ్ కుమార్, డా వెంకన్నబాబు,డా భీమాల దుర్గాప్రసాద్, డా మూర్తి, డా శేషు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఉన్న టోల్ గేట్ ఎత్తివేయాలి

**- టీడీపీ డిమాండ్**
**- టిడిపి మండల అధ్యక్షులు చిలువేరు అన్నమయ్య**



ఏటూరు నాగారం ఆగస్టు 22(నిజం న్యూస్) ఏటురునాగారంలో ఉన్న టోల్ గేట్ తోపాటు పస్రా కూడా ఎత్తివేయాలి అని టీడీపీ పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న టోల్ గేట్ దగ్గర రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు చిలువేరు అన్నమయ్య మాట్లాడుతూ..... గతంలో ఈ పాస్ టాగ్ టోల్గేట్. ఇసుక లారీలకు అని అన్నారు. ఇప్పటికైనా ఇసుక లారీలకు వసూలు చేసుకోవడం చేసుకోకపోవడం మీ ఇష్టం కానీ .ఇప్పుడు ప్రతి ఒక్క ఫోర్ వీలర్ ఏది పోయినా గాని సుమారుగా 100 రూపాయలు కట్ అవుతున్నాయి అదేవిధంగా లోకల్ వాళ్లకు ఎటువంటి ఫీజు లేదని కూడా చెప్పారు. అయినప్పటికీ మళ్లీ అదే వంద రూపాయలు కట్ అయ్యే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని మారుమూల గ్రామాల్లో ఉన్న రోడ్ల తోపాటు 163వ, జాతీయ రహదారి ఫోర్ వే లైన్ కు ఫారెస్ట్ అధికారులు పర్మిషన్ ఇవ్వడం లేదు గాని జాతీయ రహదారిపై ఉన్న టోల్ గేట్ పెట్టి ఈ ప్రాంతంలో కూడా చెట్లను నరుకుతున్నారు. ప్రజలకు ఒక న్యాయమా ఫారెస్ట్ అధికారులకు ఒక న్యాయమా? ప్రజల దగ్గర విచ్చలవిడిగా ఫారెస్ట్ యంత్రాంగం వసూలు చేస్తుంది అన్నారు వెంటనే ఈ టోల్ గేట్ ఎత్తివేయాలని వాళ్ళు డిమాండ్ చేశారు. 60 కిలోమీటర్లకు ఒక టోల్గేట్ ఉండాలి. అలాకాకుండా మచ్చాపూర్ నుంచి ఏటూర్ నాగారం వరకు మూడు టోల్గేట్స్ ఉండడం ఇది వాహనదారుల మీద భారంమోపి డబ్బులు వసూలు చేయడం ఇది దుర్మార్గం. లారీల కోసం పెడతానని చెప్పి ప్రజల మీద భారం వేయడం ఇది కరెక్టా? పర్యావరణ పరిరక్షణ కోసం అని చెబుతూ ఉన్నారు. డబ్బులు వసూలు చేస్తే పర్యావరణ పరిరక్షణ కాపాడినట్టేనా? ఏ నిబంధన ప్రకారం ఈ చెక్ పోస్టు టోల్ గేట్లు పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు. టూరిజం పేరుతో చాలా మంది వస్తున్నారు వాళ్ళ మీద ఈ భారాలు పడుతున్నాయి. కావున ఈ యొక్క టోల్గేట్స్ ఎత్తివేయాలని ప్రభుత్వం, కలెక్టర్ ఆలోచించాలని లేని యెడల అన్ని వాహనదారులు అన్ని పార్టీలను కలుపుకొని ప్రజాసంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి కంకణాల రామ్మూర్తి తెలుగు నాడు యువత కోకిల శివ కేశవ గండపల్లి నరేష్ దబగట్ల కొయ్యడ రాంబాబు చిలువేరు చిన్న వినయ్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# రేషన్ కార్డు పంపిణీలో కానరాని రెవెన్యూ సిబ్బంది - తనుగులు అంబేద్కర్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 22(నిజం న్యూస్)నర్సంపేట రూరల్ మండలంలో రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంపై రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. మండల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో కాంగ్రెస్ కార్యకర్తలే ఇంటింటికీ తిరిగి రేషన్ కార్డులు పంచుతున్నారని మండల బీజేపీ నాయకులు మండిపడ్డారు.రూరల్ మండల అధ్యక్షుడు తనుగులు అంబేద్కర్ మాట్లాడుతూ %–% "అర్హులైన లబ్ధిదారులకు బదులుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డులు పంచడం తీవ్రంగా ఖండనీయమైనది. ఇదే విధంగా ప్రధాని ఆవాస్ యోజన కింద ఇళ్లు కూడా నిజమైన పేదలకు కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు మంజూరు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు" అని ఆరోపించారు.ఈ నేపథ్యంలో నర్సంపేట ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి, జిల్లా నాయకులు గాదుగోని అనిల్, మండల జనరల్ సెక్రటరీ బట్టు మదన్, ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్, పురాని రమేష్, గోలి యుగంధర్, హర్షవర్ధన్, పుట్ట రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం

ఆన్‌లైన్‌లో డబ్బుతో ఆడే అన్ని రకాల ఆటలను నిషేధిస్తూ ఈ–స్పోర్ట్స్, సోషల్ గేమింగ్‌లను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు, 2025'ను పార్లమెంట్ గురువారం ఆమోదించింది. యువతను ఇలాంటి వ్యసనాల బారి నుంచి, ఆర్థిక దోపిడీ నుంచి కాపాడేందుకే ఈ చట్టం అవసరమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ చట్టంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సమయంలోనే ఈ విషాదం చోటుచేసుకోవడం గమనార్హం.

# వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి



హుజూర్ నగర్ ఆగస్టు 22 నిజం చెపుతాం న్యూస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ హుజూర్నగర్: భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎప్పుడు ఇస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం హుజూర్నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకొని ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి12000 వేల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. అట్లాగే ఒంటరి మహిళలకు కూడా రూ.2500 రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం స్థానిక ఎన్నికలలోపే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములన్నింటినీ పేద వ్యవసాయ కార్మిక కుటుంబాలకు పంచి ఇవ్వాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు. ఇంటి స్థలం లేనివారికి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇవ్వాలని అన్నారు దళిత, గిరిజన పేదలకు ఇంటి నిర్మాణానికి ఏడు లక్షలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న వృద్ధులు వితంతులు వికలాంగులు ఒంటరి మహిళలు కొత్త పింఛన్లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే కొత్త పింఛన్లు మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఉపాధి పకాయలు విడుదల చేయాలన్నారు. ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకుందాం జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధికి నిధులు పెంచకుండా రెండున్నర లక్షలు ఉపాధి అవసరం ఉండగా బడ్జెట్ 86000 కేటాయించి ఉపాధిని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుందని హుస్సేన్ అన్నారు పని ప్రదేశాలలో కూలీలకు నీడకు టెంటు, కూలీలకు నీడకు త్రాగడానికి మంచినీరు మెడికల్ కిట్టు చిన్నపిల్లల సంరక్షణకు ఆయాను ఉంచటం వంటి సౌకర్యాలు కల్పించాలి ఇలాంటి సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైపల్యం చెందాయని వారన్నారు. ప్రభుత్వం పని చూపకపోతే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు.పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు చెల్లించాలని కోరారు.మెట్ల వ్యవస్థను పునరుద్ధించాలి ని అన్నారు.కేరళ వాపక్ష ప్రభుత్వం మోడలుగా పట్టణ ప్రాంత ప్రజలకు ఉపాధి పని వర్తింపజేయాలని పని దినాలు 200 రోజులకు పెంచాలని రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని అట్లాగే ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచి నెలవారీగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు షేక్. సైదా వ్యవసాయ కూలీలు తేనె. లింగమ్మ పోసనబోయిన. భద్రమ్మ .గోవిందమ్మ .కనకదుర్గ. వీర కుమారి .ఉపేంద్ర. వీరమ్మ. అంజమ్మ వెంకటరమణ. ఎంకమ్మ. సోమ .వెంకటరమణ. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాదులో 24 /8 /2025న ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14వ స్మారికో పన్యాసం.

**- తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య**



సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల, ఆగస్ట్ 22/ నిజం చెపుతాం న్యూస్:తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో ముఖ్య భూమిక పోషించిన తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14వస్మారకోపన్యాసం హైదరాబాద్ లో ఈసీ ఆడిటోరియం ఉస్మానియా యూనివర్సిటీ లో ఆదివారం నిర్వహించబడుతుంది .కావున తెలంగాణ, ప్రజాస్వామికులందరూ జయప్రదం చేయాలని కోరుతున్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, మదార్, ధర్మార్జున్, నాగారాజు, హరి, దుర్గా ప్రసాద్, బుడిగె శంకర్, వినయ్, నర్సయ్య, వివిధ ప్రజాసంఘాలు. పాల్గొనాలని తెలిపారు

# ధర్నాకు వెళుతున్న బిజెపి నాయకుల హౌస్ అరెస్ట్




గరిడేపల్లి ఆగస్టు 22 (నిజం చెపుతాం) శుక్రవారం రోజు భారతీయ జనతా పార్టీ గరిడేపల్లి మండల నాయకులను మార్వాడి విష్ యు మీద హైదరాబాదు లో ధర్నా ప్రోగ్రాంలో పాల్గొనుటకు బయలుదేరిన నాయకులను గరిడేపల్లి మండల పోలీస్ స్టేషన్లో హౌస్ అరెస్టు చేసినారు. అరెస్ట్ అయిన నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు కుక్కడుపు వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్ నర్సింగ్ అంజయ్య గౌడ్, జిల్లా నాయకులు జెనిగల శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు నర్సింగ్ నాగ సైదులు మొదలైన తదితరులని గరిడేపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయనైనది.

# ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన పశువుల పాక లు ప్రారంభం



గరిడేపల్లి ఆగస్టు 22 (నిజం చెపుతాం) శుక్రవారం రోజు గరిడేపల్లి మండలం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా కింద చేపట్టిన జీవనోపాధి అభివృద్ధి పనులు ప్రారంభం చేయడానికి ప్రభుత్వం నుండి ఆదేశాలు ఉన్నందున గరిడేపల్లి గ్రామం లో కొత్తగా నిర్మించినటువంటి పశువుల కొట్టం (కాటిల్ షెడ్) ను లబ్ధిదారురాలు గుండు కళమ్మ %ఆ% మండవ శాంత చేత ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ మండల ఉపాధి హామీ పథకంలో ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా లో భాగంగా వ్యక్తిగత పనులకు ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతుంది. దీనిని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. గరిడేపల్లి మండలంలో 32 గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ నందు గ్రామసభను ఏర్పాటు చేసి పనుల జాతర 2025 గురించి వివరించి ఉపాధిహామీ లో ఎక్కువ పని దినాలు పని చేసిన వారిని మరియు గ్రామపంచాయతీ సిబ్బందులలో మంచిగా పని చేసిన మల్టీ పర్పస్ వర్కర్ ని గుర్తించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సరోజ, ఏపీఓ సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, పి ఏ సి ఎస్ చైర్మన్ పెండెం ముత్యాలు గౌడ్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ గట్టి కొప్పుల లక్ష్మా రెడ్డి, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ బండా నర్సిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ శిరీష, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ సరిత, బిల్ కలెక్టర్లు నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకన్న, సతీష్, పత్రికా విలేకరులు, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బందులు మరియు ఈ జి ఎస్ సిబ్బందులు పాల్గొన్నారు.

# ఆగని మట్టి మాఫియా

హుజూర్నగర్ మండలం ఆగస్టు 22 నిజం చెపూతాం న్యూస్ (రూరల్)
హుజూర్నగర్ మండలం లింగగిరి రెవిన్యూ పరిధిలో గల గోబ గుట్టను మింగటానికి ప్రయత్నం చేసిన తిమింగలం అధికారం రాకతో వారి ప్రయత్నం విఫలమైనది మట్టి మాఫియా లీడర్లకు అధికారులు అనుమతులు ఇచ్చారా లేక గుట్టను గుట్టు చప్పుడు కాకుండా మింగితాము అనుకుంటున్నారా అని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మ భరోసా ఎప్పుడు

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్**

హుజూర్నగర్ మండలం ఆగస్టు 22 నిజం చెపుతాం న్యూస్ (రూరల్)



హుజూర్నగర్ మండలం అమరవరం గ్రామంలో ఈరోజు జరిగిన సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు హుస్సేన్ మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎప్పుడు ఇస్తారు ప్రభుత్వం సమాధానం చెప్పాలని వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకుని ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల నేటికీ ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాలు పోలేదు అట్లాగే ఒంటరి మహిళలకు కూడా 2500 రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో లోపే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు అన్నిటినీ పేద వ్యవసాయ కార్మికులకు కుటుంబాలకు పంచిఇవ్వాలన్నారు అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఇందిరమ్మలలో మంజూరులో రాజకీయం జోక్యాన్ని నివారించాలి ఇంటి స్థలం లేని వారికి స్థలంతోపాటు ఇందిరమ్మ ఇల్లు కట్టు ఇవ్వాలని దళిత గిరిజన పేదలకు ఇంటి నిర్మాణానికి ఏడు లక్షలు ఇవ్వాలని రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న వృద్ధులు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు కొత్త పింఛన్లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వ తక్షణమే కొత్త పింఛన్ల మంజూరు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ బకాయిలు విడుదల చేయాలని ఎన్నో ఏళ్లగా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ నిధులు పెంచకుండా రెండున్నర లక్షల కోట్లు ఉపాధి అవసరం ఉ ండగా బడ్జెట్లో కేవలం 86000 వేల కోట్లు కేటాయించి ఉపాధిని నిర్మాణం చేసి చర్య చేపడుతుందని హుస్సేన్ అన్నారు పని ప్రదేశాలలో కూలీలకు తాగడానికి మంచినీరు మెడికల్ కిట్టు చిన్నపిల్లల సంరక్షణకు ఆయాను ఉంచటం వంటి సౌకర్యాలు కల్పించి ఇలాంటి సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి ప్రభుత్వం పని చూపకపోతే చట్టం ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలని పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు చెల్లించి మెట్లు వ్యవస్థను పునర్దించి కేరళ వామపక్ష ప్రభుత్వం మోడల్ గా పట్టణ ప్రాంత ప్రజలకు ఉపాధి పని వర్తింపజేయాలని పని దినాలు 200 పెంచాలని రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచి నెలవారీగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండలం నాయకులు షేక్ సైదా వ్యవసాయ కూలీలు తేనె లింగమ్మ పోసనబోయిన భద్రమ్మ గోవిందమ్మ కనకదుర్గ వీర కుమారి ఉపేంద్ర వీరమ్మ అంజమ్మ వెంకటరమణ వెంకమ్మ సోమ వెంకటరమణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## వేపల సింగారం గ్రామపంచాయతీ నందు పనులు జాతర కార్యక్రమం






హుజూర్నగర్ మండలం ఆగస్టు 22 నిజం చెపుతాం న్యూస్ (రూరల్ హుజూర్నగర్ మండలం వేపల్ల సింగారం గ్రామపంచాయతీ నందు ఈరోజు ఉదయం 10 గంటలకు పనుల జాతర కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లావణ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం నందు కొత్తగా పశువులు కొట్టం ఇంకుడు గుంతలు కంపోస్ట్ పిట్ అజోల్ల నిర్మించుకునేవారు గ్రామపంచాయతీ నందు దరఖాస్తు స్వీకరించడం జరుగుతుంది కావున గ్రామస్తులు ఇట్టి కార్యక్రమంలో వినియోగించుకొని అర్హత ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరినారు ఈ కార్యక్రమానంతరం మిట్టగూడెం ప్రాథమిక స్కూల్ నందు ఇంకుడు గుంతల నిర్మాణం గురించి వివరించడం జరిగింది తర్వాత మొక్కలు నాటడం కూడా జరిగినది పర్యావరణ పరిరక్షణ కోసమే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఏపీవో శైలజ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఇట్టి కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మొగలాబి చక్కెర రాంబాబు సత్య గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లెల్లో పనుల జాతర...





**- మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం.**

**- నూతనంగా నిర్మించిన పశువుల షెడ్యూల్ ప్రారంభించిన.**

**- .మండల పరిషత్ అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి**

నేరేడుచర్ల, ఆగష్టు 22/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద పనుల జాతర 2025 లో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో కట్టినటువంటి పశువుల షెడ్లు కమ్యూనిటీ సోప్ పెట్లు గ్రామపంచాయతీ భవనాలు అంగన్వాడీ భవనాలు నిర్మించుకున్నటువంటి వాటికి ప్రారంభోత్సవ కార్యక్రమాలు, కొత్తగా నిర్మించుకునే వారికి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పెంచికల్ దిన్నే, బోడల్ దిన్న, బూర్గుల తండా,మేడారం గ్రామంలో ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి హరి సింగ్ ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్ శేఖర్ పంచాయతీ కార్యదర్శిలు శ్రీనివాస్ఉ, సత్యనారాయణ రెడ్డి పాధి హామీ కూలీలు రైతులు సమ భావన సంఘాల మహిళలు ఫీల్డ్ అసిస్టెంట్లు ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది లకు ఉపాధి కూలీలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు .

## రాజీవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన.

నేరేడుచర్ల, ఆగష్టు 22/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మున్సిపాలిటీలో చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా 82వ రోజు శుక్రవారం పట్టణంలోని 4వ వార్డులోని రాజీవ్ నగర్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తడి చెత్త-పొడి చెత్తతో ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడంపై అవగాహన కల్పించారు. డెంగ్యూ, మలేరియా వ్యాపించకుండ ప్రతి ఫ్రైడే ని డ్రైడేగా పాటించాలని సూచించారు. అనంతరం వీధుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. డ్రైనేజీలను శుభ్రం చేయించారు. కార్యక్రమంలో ఆర్వో. శ్రీనివాసరావు, కార్యాలయ, వార్డు అధికారులు, సిబ్బంది, మెప్మా, ఆర్పీలు, ప్రజా



ప్రతినిధులు, సమభావన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమం

హుజూర్ నగర్ ఆగస్టు 22 నిజం చెపుతాం న్యూస్ దగ్గుపాటి సుశీల రాజారత్నం (డి యస్ ఆర్) ట్రస్ట్ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావుమాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణానికి చెందిన బేగం క్యాన్సర్ పేషెంట్ కి ఓ నెగటివ్ రక్త కణాలు ఇచ్చిన చెరుకుపల్లి గోపి హుజూర్ నగర్ పట్టణానికి చెందిన బేగం క్యాన్సర్ పేషెంట్ కు హైదరాబాద్ బసవతారక హాస్పిటల్ లో ఓ నెగిటివ్ రక్త కణాలు అవసరమని బాధితులు చరవాణిలో డి యస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు కి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే స్పందించి ఫోన్ బ్లడ్ డోనర్ గోపి కి ఫోన్ చేసి విషయం చెప్పటం తో వెంటనే గోపి హైదరాబాద్ కు వెళ్లి ఓ నెగిటివ్ రక్త కణాలు చేయడం జరిగింది. రక్త కణాలు ఇచ్చిన చెరుకుపల్లి గోపికి డిఎస్ఆర్ ట్రస్ట్ తరఫున ప్రత్యేకమైన మీరు



చేసిన ఈ రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడుతుంది,రక్తదానం మరొకరికి ప్రాణదానం చేస్తుంది అన్నారు

## విజయదుర్గా ఆలయంలో శ్రావణ మాసచివరి శుక్రవారం ప్రత్యేక పూజలు

**-.శాకాంబరి దేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత.**

నేరేడుచర్ల, ఆగష్టు 22/నిజం చెపుతాం న్యూస్ : శ్రావణ మాసం చివరి శుక్రవారం నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ విజయదుర్గా ఆలయంలోని అమ్మవారు శాకాంబరి దేవిగా దర్శనమించ్చింది. ఆలయ పూజారి మొలుగు శ్రీనివాస చార్యుల ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో, సాంప్రదాయ సిద్ధంగా, వేద మంత్రాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. శాకాంబరి అవతారంలో ఉన్న దుర్గామాతను దర్శించుకోవడం కోసం భక్తులు అధిక సంఖ్యలో హజరుకావడంతో ఆలయ ప్రాంగణం మొత్తం కోలాహాలంగా కనిపించింది. ఆలయ కమిటీ తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేయడంతో పాటు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు. స్థానిక సాయి సప్తగిరి కూరగాయాల మార్కెట్ ఆధ్వర్యంలో వివిధ రకాల కూరగాయాలను అందించగా శాకాంబరి మాతగా అలంకరించారు.



## గణపవరంలో పనుల జాతర సందర్భంగా పశువుల కొట్టాలు ప్రారంభం

**- గ్రామపంచాయతీ కార్యాలయంలో వికలాంగుడికి ఘన సన్మానం-**

కోదాడ రూరల్, ఆగస్టు 22 ( నిజం చెపుతాం )కోదాడ మండలం గణపవరం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పనులు జాతర 2025 సందర్భంగా గ్రామ కార్యదర్శి జీవిత రెడ్డి గ్రామంలో ముగ్గురు రైతులకు సంబంధించిన రైతుల పశువులు కొట్టాల లబ్ధిదారులు బొడ్డు విజయ సైదులు, కుర్ర పిచ్చమ్మ వెంకట నరసయ్య, బాలేబోయిన వీరలక్ష్మి శ్రీను ల కొట్టాలను ప్రారంభించారు. పనుల జాతర సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం నందు వికలాంగుడు యమ ఆదినారాయణ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామి రెడ్డి, గ్రామ ఆలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, పాపి శెట్టి సత్యం, గ్రామ శాఖ అధ్యక్షుడు జె. నాగ ప్రసాద్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు బండి





చిన్న కోటయ్య. ఏ. శ్రీధర్ రెడ్డి , నారపరెడ్డి. మాజీ దేవాలయ చైర్మన్ కె. నరసింహారావు, కె. నాగేశ్వరరావు (ఏటీఎం) విజయలక్ష్మి. బి. సత్యం, పి. బుచ్చాలు, బి దుర్గయ్య,ఈ. రామారావు, నరేష్, సైదులు, వీరేష్, గ్రామ పెద్దలు గ్రామ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల బిజెపి నాయకులు ముందస్తు అరెస్ట్.

నేరేడుచర్ల, ఆగష్టు 22 /నిజం చెపుతాం న్యూస్: మార్వాడీ గో బ్యాక్ నినాదలకు నిరసనగా చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి నేరేడుచర్ల బిజేపీ నాయకులు తరలివెళ్లకుండా శుక్రవారం ఉదయం నేరేడుచర్ల పోలీసులు వారిని ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బిజేపీ పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి మాట్లడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్న పోలీస్ వ్యవస్థతో కూని చేపిస్తుందని విమర్శించారు. అక్రమంగా అరెస్ట్ చేయడంతో పాటు ఫోన్లను తీసుకోని నిర్భందించడం ఎమిటని ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజేపీ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అరెస్టు అయినవారిలో



సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, జూలూరి అశోక్, బాల వెంకటేశ్వర్లు, తాళ్ళూరి రమేష్ తదితరులు ఉన్నారు-

## హుజూర్ నగర్ పట్టణ భాజపా నాయకుల అక్రమ అరెస్ట్ ని ఖండిస్తున్నాం

**- పట్టణ బిజెపి అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్**




హుజూర్ నగర్ ఆగస్టు 22 నిజం చెపుతాం న్యూస్ భారతీయ జనతా పార్టీ పట్టణ నాయకులను తెల్లవారుజామున సుమారు 05.00 గం.ల ప్రాంతంలో కార్యకర్తల ఇళ్లకు వెళ్లి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్, జిల్లా నాయకులు దేనుమకొండ రామరాజు, ఇంటి రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి పట్టణ నాయకులు కంటు నాగరాజు, పులి నరసింహారావు, రంగనాథ్, రామారావు, కొప్పెర సాయి ఉన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 'గో బ్యాక్ మార్వాడి' అనే నకిలీ ఉద్యమం నడుస్తుందని ఇది ఒక వర్గం వారిని ప్రోత్సహించి వారి ఓటు బ్యాంకు కొరకు ప్రత్యేకించి హిందువులను విడదీయాలనే కుట్రలో భాగంగా చేస్తున్నారని ఇందులో హిందువులెవరు బాధితులు కావద్దని తెలిపారు. అదేవిధంగా ఈ దేశం మన అందరిదీ అని ఈ దేశంలో ఎవరైనా ఎక్కడైనా కులాలు, మతాలకతీతంగా ఉద్యోగాలు కానీ వ్యాపారాలు గాని చేసుకోవచ్చని ఇది రాజ్యాంగం మనందరికీ కల్పించిన హక్కు అని చెప్పారు. దీనిని ప్రశ్నించినందుకు బిజెపి నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమని, అలాగే రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని బిజెపి కార్యకర్తలను భయపెట్టాలని చూస్తుందని, ఇది ఎన్నాళ్లో కొనసాగదని ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యంలో ఏదో ఒక రోజు ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు.

## లంక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమ్ సింఘే అరెస్టు

శ్రీలంక రాజకీయాల్లో శుక్రవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశ మాజీ అధ్యక్షుడు, ఆరుసార్లు ప్రధానిగా పనిచేసిన రణిల్ విక్రమసింఘేను పోలీసులు అరెస్ట్ చేశారు. అధ్యక్షుడిగా ఉన్న సమయంలో వ్యక్తిగత విదేశీ పర్యటన కోసం ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై ఈ అరెస్ట్ జరిగింది. వివరాల్లోకి వెళితే, 2023 సెప్టెంబర్లో రణిల్ విక్రమసింఘే లండన్లో పర్యటించారు. ఈ పర్యటన పూర్తిగా వ్యక్తిగతమైనప్పటికీ, దానికైన ఖర్చులను ప్రభుత్వ నిధుల నుంచి చెల్లించారని ఆయనపై ఆరోపణలు వచ్చాయి. అప్పుడు తన భార్యతో కలిసి ఓ విశ్వవిద్యాలయ గ్రాడ్యుయేషన్ వేడుకలో పాల్గొన్నారు. ఆ విదేశీ పర్యటన అధికారికంగా చేపట్టింది కాదని ఆయన ఆ తర్వాత తెలిపారు.

# మత్తు దందాపై నిఘా

**- గణేష్ ఉత్సవాలకు పటిష్ట వ్యూహం**
**- నెలవారి క్రైమ్ మీటింగ్ సందర్భంగా జిల్లాలో ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా గుర్తించి, ఎస్పీ రివార్డ్ అందజేయడం జరిగినది**

నాగారం ఆగస్టు 22.నిజం చెపుతాం

సివిల్ వివాదాల్లో చట్టాలపై అవగాహన కల్పిస్తూ.... క్రిమినల్ కేసుల్లో నిందితులకు కౌన్సిలింగ్ లు ఇస్తూ.... మరోవైపు ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తూ.... ఉన్నతాధికారుల సూచనల మేరకు నాగారం మండలంలో శాంతిని నెలకొల్పిన సూపర్ పోలీస్ , సబ్ ఇన్ స్పెక్టర్ మామునూరి. ఐలయ్య ఇక్కడ విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో మండల విలేకరులతో చిట్ చాట్ నిర్వహించారు.

విలేకరి : ఎలాంటి వివాదాలు లేకుండా విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న మీకు ముందుగా కంగ్రాట్స్.

ఎస్ఐ: థాంక్యూ అండీ, దీనికి మా ఉన్నతాధికారులతో పాటు మీలాంటి బాధ్యతగల వ్యక్తుల సహకారం చాలా ఉంది.

విలేకరి : గతంతో పోలిస్తే ఏడాది కాలంలో నాగారం మండలంలో మీరు గమనించిన మార్పులు ఏంటి....!?

ఎస్ఐ: క్రైమ్ రేట్ బాగా తగ్గింది. ప్రజలకు పోలీసులు ఉన్నారనే భరోసా పెరిగింది. వివిధ అంశాలపై గ్రామాల్లో నిర్వహించిన "పోలీసు భరోసా సదస్సు"లకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా ప్రజలు శాంతియుత జీవనానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. స్వచ్ఛందంగా పోలీసులకు సహకరిస్తున్నారు.

విలేకరి : ఇక్కడ ప్రధాన సమస్య ఏమిటి...!? దాని మీరు ఎలా పరిష్కరించారు.....!?

ఎస్ఐ: నాగారం మండలంలో ఇసుక అక్రమ రవాణా ప్రధాన సమస్యగా ఉండేది. కొంత మంది యువకులు పూర్తిగా ఇసుక రవాణా పై ఆధారపడి చదువును, కెరీర్ ను నిర్లక్ష్యం చేశారు. అక్రమార్జనతో వ్యసనాలకు అలవాటు పడి , గొడవలు సృష్టించేవారు.

నేను బాధ్యతలు తీసుకోగానే ప్రభుత్వ పాలసీ ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టాను.దీంతో పెడదోవ పట్టిన కొందరు ఉపాధి బాటపట్టారు. మరికొందరు చదువుపై దృష్టి సారించారు. ఆటోమేటిక్ గా అనుబంధ సమస్యలు కూడా పరిష్కారమయ్యాయి.

విలేకరి : రాజకీయ నాయకులు , పార్టీల వల్లే యువత పెడదారి పట్టిందంటారా...!?

ఎస్ఐ: అలాంటిదేమీ లేదు. ఏ రాజకీయ పార్టీ , ఏ నాయకుడు ఇలాంటి అక్రమాలను ప్రోత్సహించరు. గ్రామాల్లో కొంతమంది యువకులు ఈజీ మనీకి అలవాటు పడి సహజ వనరులపై కన్నేశారు. అక్రమ ఇసుక రవాణా పై వచ్చే ఆదాయంతో వ్యసనాలకు బానిసై, గొడవలకు




కారణం అయ్యేవారు.ఈ నేపథ్యంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల పేర్లు చెప్పుకోవడమే తప్ప..... అందులో వాస్తవం లేదు.

విలేకరి : మండలంలో గంజాయి డ్రగ్స్ దందా,వాడకం ఉందా...!

ఎస్ఐ : గంజాయి, డ్రగ్స్ రవాణా , విక్రయం లేదు. కానీ వివిధ ప్రాంతాల నుంచి నాగారం మండల మీదుగా రవాణా చేస్తున్న క్రమంలో ఇంటలిజెన్స్ సహకారంతో పట్టుకున్నాం.స్థానికంగా ఇలాంటి మత్తు పదార్థాలు వాడిన దాఖలాలు లేవు. అయితే హైదరాబాద్ తోపాటు వివిధ ప్రాంతాల్లో ఉండే ఇక్కడి కొందరు యువకులు గ్రామాలకు వచ్చినప్పుడు వాడుతున్నట్టు సమాచారం ఉంది. ఇలాంటి వారిపై నిఘా పెట్టాం. కఠిన చర్యలు తీసుకుంటాం.

విలేకరి : నాగారం లాంటి రూరల్ మండలాల్లో ఎలాంటి ఫిర్యాదులు వస్తుంటాయి...!?

ఎస్ఐ : భూ తగాదాలు .... ముఖ్యంగా బాట , గెట్టు పంచాయతీలు ఎక్కువగా వస్తుంటాయి. కుట్రపూరిత క్రిమినల్ నేరాలు తక్కువే. చిన్న చిన్న కొట్లాటలు, న్యూసెన్స్ కేసులే ఎక్కువ.

విలేకరి: మరి "సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దు" అంటూ కోర్టులు ఆదేశిస్తున్నాయి కదా....!?

ఎస్ఐ : నిజమే, కానీ భూమి యాజమాన్య హక్కులు, పొజిషన్ లాంటి విషయాల్లో మేము జోక్యం చేసుకోవడం లేదు. కేవలం చిన్న చిన్న తగువులు ప్రాణాంతకంగా మారకుండా పోలీస్ గైడ్ లైన్స్ ప్రకారం సమస్యలను పరిష్కరిస్తున్నాం. దీనికి ఉన్నతాధికారుల మార్గదర్శకాలను పాటిస్తున్నాం. గ్రామాల్లో విద్యావంతులు, పెద్దల సహకారం కూడా ఉంది.

విలేకరి: నాగారం మండలం అత్యంత సమస్యాత్మక ప్రాంతంగా ఉంది కదా....!? నేరస్తులను ఎలా కంట్రోల్ చేస్తున్నారు....!?

ఎస్ఐ: నిజానికి పుట్టుకతో ఎవరూ నేరస్తులు కాదు. పెరిగిన వాతావరణం, అవగాహనలోపంతోనే నేరాల బాట పడుతుంటారు. ఇక్కడ కరుడుగట్టిన నేరస్తులు పెద్దగా లేరు. క్షణికావేశంలో జరిగిన గొడవలే తప్ప , కుట్ర కోణం లేదు. రాజకీయ కక్షలు అంతకన్నా లేవు. అయినా నేరస్తులను ఉపేక్షించం. ఎప్పటికప్పుడు బైండోవర్లు చేస్తూ.... కౌన్సిలింగ్ ఇస్తూ.... "జీవితాలను నాశనం చేసుకోవద్దు" అంటూ భవిష్యత్తుపై భరోసా కల్పిస్తున్నాం. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేరాల నియంత్రణకు పటిష్ట వ్యూహం అమలు చేస్తున్నాం.

విలేకరి: పొలిటికల్ ప్రెజర్ ఎలా ఉంది....!? ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిడిని ఎలా మేనేజ్ చేస్తున్నారు....!?

ఎస్ఐ: ఎలాంటి పొలిటికల్ ప్రెజర్ లేదు. విధి నిర్వహణలో ఉన్నతాధికారులు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. నిష్పక్షపాతంగా డ్యూటీ చేయడానికి ప్రజా ప్రతినిధులు పూర్తిగా సహకరిస్తున్నారు.

విలేకరి: ఓ సివిల్ వివాదంలో మీపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి కదా....!?

ఎస్ఐ: వాస్తవాలు వెలుగులోకి వచ్చినాక.... అవి ఆరోపణలుగానే మిగిలిపోయాయి. విధి నిర్వహణలో ఇవన్నీ సహజమే.

విలేకరి: ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి సహకారం ఉంది...!?

ఎస్ఐ : ముఖ్యంగా జిల్లా ఎస్పీ నరసింహ గారు యంగ్ అండ్ డైనమిక్ ఆఫీసర్. ముందస్తుగా పరిస్థితులను అంచనా వేయడంలో దిట్ట. మాకు మంచి మార్గదర్శి. డిఎస్పి సునిశిత పరిశీలన కలిగిన వ్యక్తి. ఎప్పటికప్పుడు తగిన సూచనలు ,సలహాలు ఇస్తూ గైడ్ చేస్తుంటారు. వీరిద్దరి ద్వారా ఒత్తిడిని తట్టుకోవడం నేర్చుకున్నా. సీ.ఐ కొత్తగా వచ్చారు. ఫుల్ కోపరేటివ్ పర్సన్. ప్రతి సందర్భంలోనూ వెన్నుతట్టి ప్రోత్సహిస్తారు. తన అనుభవాలను మాతో షేర్ చేసుకొని, సూచనలు ఇస్తారు.వెల్ నాలెడ్జ్ పర్సన్.

విలేకరి: గతేడాది వినాయక చవితి ఉత్సవాల నిర్వహణలో మీకు మంచి పేరు వచ్చింది....!? ఇప్పుడు ఎలా ప్లాన్ చేస్తున్నారు....!?

ఎస్ఐ: వ్యక్తిగత నిర్ణయాలు ఏమీ ఉండవు . డిపార్ట్ మెంట్ గైడ్ లైన్స్ మాత్రమే పక్కాగా అమలు చేస్తాం. గణేష్ మంటపాల నిర్వహణకు ముందస్తు అనుమతి తప్పనిసరి.దీనిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుమతుల గురించి గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి, నిర్వాహకులకు తగు సూచనలు చేశాం. విద్యుత్ , పంచాయతీరాజ్ శాఖల తో కలిసి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా డిజేలపై పూర్తి నిషేధం విధించాం.

విలేకరి: మిగతా సమయాల్లో డీజే ల వినియోగం విచ్చలవిడిగానే ఉంది కదా...!?

ఎస్ఐ: మీరన్నట్టు పెళ్లిళ్ల సీజన్ లో సమస్య ఉంది. కానీ మా దృష్టికి వచ్చిన ప్రతిసారి కఠినంగానే వ్యవహరిస్తున్నాం. పోలీసులు రోజూ రెండు పూటలా గ్రామాల్లో పర్యటిస్తూ చెక్ చేస్తున్నారు. మద్యం, డీజే ల వల్లే న్యూ సెన్స్ ఎక్కువగా జరుగుతోంది. ఈ అంశాన్ని సీరియస్ గా పరిగణించి , కఠిన చర్యలు తీసుకుంటాం.

విలేకరి: త్వరలో సీఐగా మీ సేవలు మరింతగా విస్తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

ఎస్ఐ: మీరు కూడా భవిష్యత్తులోనూ అధికారులకు ఇలాగే సహకరిస్తారని భావిస్తున్నాను. థాంక్యూ వెరీ మచ్.

# పలు కుటుంబాలను పరామర్శించిన నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్!!



జన్నారం,ఆగస్టు 22,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ బొంతల మల్లేష్ గారి కూతురు కొడుకు (2) (మనువడు) అనారోగ్యంతో సోమవారం మరణించారు.విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ గారు ఈరోజు ఉదయం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు.అనంతరం ప్రధాన కార్యదర్శి బూరగడ్డ జగన్ వల్ల బావమరిది నాగరాజు చనిపోయిందున వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు...ఈ కార్యక్రమంలో జన్నారం మండలం అధ్యక్షులు గుండవరపు మధుసూధన్ రావు,మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల రమేష్ గౌడ్, రాష్ట్ర బీజెవైఎం నాయకులు పవన్ యాదవ్,కవ్వాల్ శక్తి కేంద్రం ఇన్చార్జి భూక్యా సదాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం!!



జన్నారం,ఆగస్టు 22,(నిజం చెపుతాం న్యూస్) మండల కేంద్రంలో భారీ వాహనాల రాకపోకలకు ప్రభుత్వం అనుమతించిన నేపథ్యంలో మండల సామాజికవేత్త శ్రీరాముల భూమాచారి,బీజేపీ ఎస్టీ సెల్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బద్రీనాయక్ లను [illegible] సన్మానించారు.అంనంతరం దీక్ష పోరాటమే ఈ విజయానికి కారణమని,వీరిరువు కలిసి జన్నారం మండలానికి ఒక గొప్ప విజయాన్ని అందించారని,భారీ వాహనాల రాకపోకల గురించి వీరు చేసిన సేవ మండల ప్రజలు ఎప్పటికీ మరువరని,వాహనదారులు చెక్ పోస్టులు దాటుతూ జై భూమాచారీ,జై బద్రి నాయక్ అంటున్నారని బీజేపీ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుండవరపు మధుసూధన్ రావు,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ యాదవ్,కవ్వాల్ శక్తి కేంద్రం ఇన్చార్జి సదాసింగ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి



**- టీఎస్ యూ రాష్ట్ర కార్యదర్శి-గొల్లపల్లి చంద్రశేఖర్**
**- పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా విద్య**
**- 50 శాతం సబ్జెక్ట్ పాస్ అవ్వాలి 75% హాజరు శాతం ఉండాలి అనే నిబంధనలను విరమించుకోవాలి**
**- ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ విడుదల చేయాలి**
**- పేద విద్యార్థుల జీవితాలకు అన్యాయం చేసే ఆలోచనలో సర్కారు**

జన్నారం,ఆగస్టు 22,(నిజం చెపుతాం న్యూస్) రాష్ట్రంలో విద్యారంగంలో మార్పు తీసుకొచ్చి ఆలోచనలు తెలంగాణ ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లలో కోత విధించే ఆలోచన విరమించుకోవాలి ఉంది తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గొల్లపెల్లి చంద్రశేఖ డిమాండ్ చేశారు.విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే విద్యార్థులకు ఏదో న్యాయం చేస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పిన సీఎం ఇప్పటివరకు రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో వివరించాలన్నారు. ఉద్యోగాలు ఇవ్వడం కాదు కదా విద్యార్థులను విద్యకు దూరం చేసే ఆలోచనలో రేవంత్ రెడ్డి పేద విద్యార్థులకు ఎంతగానో అండగా ఉన్నా ఫీజు రియంబర్స్మెంట్ ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల కోసం విద్యను అందించుటకు ఆలోచించి తీసుకున్న నిర్ణయం ఫీజు రియంబర్స్మెంట్ ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా విద్యను అభ్యసిస్తున్నారు ఇలాంటి పథకంపై ఈ ప్రభుత్వం విద్యార్థులను విద్యకు దూరం చేయాలనే ఆలోచనతో 50 శాతం పాస్ అవ్వాలి 75 శాతం హాజరు శాతం ఉండాలని కొత్త నిబంధన తీసుకొచ్చి ఆలోచనలు సర్కారు ఆలోచిస్తుంది ఈ నిబంధన వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులకు ఎంతగానో అన్యాయం జరుగుతుంది.ఈ ఆలోచనను వెంటనే విరమించుకోవాలి లేనిపక్షంలో విద్యార్థులందరూ ఏకమై ప్రభుత్వాన్ని గద్ద దించే వరకు ఊరుకోమన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు విడుదల చేయకుండా 8000 కోట్ల బకాయిలు పెండింగ్లో ఉన్నాయి ఇది విడుదల చేయకుండా ఇచ్చేవాటిని దూరం చేస్తానంటే విద్యార్థులు ఎలా ఊరుకుంటారు రానున్న కాలంలో విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వాన్ని కూలగొట్టడం పెద్ద సమస్య కాదని విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం నిలబడ్డట్టు దాఖలాలు లేవని హెచ్చరించారు. హాస్టల్లో పరిస్థితులకు విద్యాశాఖ మంత్రిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. గురుకులాలూ,కేజీబీవి లు ప్రభుత్వ పాఠశాలలో క్రమం తప్పకుండా ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటు చేసుకుంటున్నప్పటికీ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని ఎద్దేవ చేశారు,

# ఆన్లైన్ బెట్టింగ్ వ్యాపారానికి చెక్ పెట్టిన నిర్మల్ పోలీసులు






**- గత ఏడాది కాలంగా భైంసా ప్రాంతంలోని మీ సేవా సెంటర్‌లో జోరుగా సాగిన ఆన్లైన్ బెట్టింగ్ వ్యాపారం**
**- సుమారుగా కోటిన్నర విలువ గల ఆస్తుల స్వాధీనం**
**- నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 22 (నిజం చెపుతాం)గత ఏడాది కాలంగా భైంసా ప్రాంతంలో ఆన్లైన్ బెట్టింగ్ జోరుగా నిర్వహిస్తున్న బెట్టింగ్ ముఠా సభ్యున్ని నిర్మల్ పోలీసులు పట్టుకోవడం జరిగింది. భైంసా పట్టణానికి చెందిన సయ్యద్ ఆజమ్.ఇతను మీ సేవ సర్వీస్ సెంటర్ నిర్వహిస్తాడు.ఇతను ఆల్ ప్యానల్. కం అనే బెట్టింగ్ ద్వారా ఈ కార్యకలాపాల్ని నిర్వహిస్తాడు.దీనికి సంబంధించి బాధితుల వద్ద బ్యాంక్ ఖాతాలు తీసుకొని, వారి ఇంటర్నెట్ బ్యాంకింగ్ యాక్సిస్ కూడా తీసుకొని, వాళ్ల ట్రాన్జక్షన్స్ అన్ని కూడా ఇతని అధీనంలో పెట్టుకుని వారికి నెలకు కొంత డబ్బులు ఇస్తాను అని ఒప్పందం కుదుర్చుకుంటాడు. ఇలా బెట్టింగ్ లో వచ్చిన డబ్బులను వేరే అకౌంట్ లో వేస్తూ ఉంటాడు.దానికి సంబంధించిన ఇన్కమ్ టాక్స్ ప్రూఫ్ ల కోసం ఫేక్ సర్టిఫికెట్స్ ని క్రియేట్ చేస్తూ ఉంటాడు. ఇన్కమ్ సర్టిఫికెట్స్ ని ఐటీ రిటర్న్ ఫేక్ గా క్రియేట్ చేసి ఈయన దగ్గరనే ట్రాన్సాక్షన్స్ రైట్స్ మొత్తం పెట్టుకుంటాడు. ఇలా వాళ్లకి నెలకి ఎంతో కొంత ఇస్తూ ఉంటాడు.ఇలా ఈయన ద్వారా కొంతమంది మోసపోతారు లక్షల్లో డబ్బులు ఇవ్వకుండా వాళ్ళని ఇబ్బంది పెడుతూ ఉంటాడు. మరియు డబ్బులు ఇవ్వకుండా బెదిరిస్తాడు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించడం జరిగింది.ఇది వరకే ఈ కేసులో ఎనిమిది మందిని రిమాండ్ కు తరలించడం జరిగింది.ఇంకా లోతుగా అధ్యయనం చేసి ఇందులో ఇంకెవరు ఉన్నారు, వారిని కూడా త్వరగా పట్టుకోవాలనే లక్ష్యంతో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు ఏఎస్పి భైంసా అవినాష్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందం ఏర్పాటైంది. ఇందులో ప్రధాన నిందితుడు భైంసా పట్టణానికి చెందిన ఇర్ఫాన్ కాగా, సయ్యద్ ఆజమ్ కూడా సహనిందితునిగా ఉన్నాడు.ఈ బృందం ఓవైసీ నగర్ మందిర సమీపంలో టౌన్ సిఐ గోపీనాథ్ తో కూడిన పోలీస్ బృందం గురువారం రాత్రి మెరుపు దాడి చేసి బెట్టింగ్ నిర్వాహకుణ్ణి అదుపులోకి తీసుకున్నారు.

**నిందితుని నుండి స్వాధీన పరుచుకున్న వస్తువులు..**

16.3 లక్షల రూపాయల నగదు 384.38 గ్రాముల బంగారు ఆభరణాలు(లక్క మరియు దారం తో పాటు కలిపి)

55 గ్రాముల,24 క్యారెట్లు గల మూడు బంగారు బిస్కెట్ బిల్లలుఆస్తికి సంబంధించి 21 దస్తావేజులు.మూడు మొబైల్ ఫోన్లు ఇందులో ఒకటి పని చేయని ఎమ్.ఐ ఫోన్

ఒక లక్ష రూపాయల విలువ చేసే రోల్ గోల్డ్ వస్తువు ఎనిమిది ఏటీఎం కార్డులు నిందితుని వద్ద ఉన్న బాధితుల యొక్క పాన్ మరియు ఆధార్ కార్డులుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జూదం, బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ఇలాంటి నేరాలకు పాల్పడితే ఎవరినీ వదలబోమని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరించారు.ప్రజలు కూడా ఇలాంటి ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలకు లోబడకుండా జాగ్రత్త వహించాలని, ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్టు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కేసు ను ఛేదించడంలో చాకచక్యంగా పాల్గొన్న భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, భైంసా ఇన్స్పెక్టర్ గోపీనాథ్, కానిస్టేబుల్స్ జె.జయవంత్ రావు, ప్రమోద్, మాణిక్ రావ్,బాలాజీ, క్రాంతి లను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రశంసించారు.

**నిందితుల వివరాలు...**

ఇది వరకే ఈ కేసులో 8 మంది సహా నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. వారి యొక్క వివరాలు...

సయ్యద్ ఆజమ్, ఒవైసీ నగర్, భైంసా పులివెల్లి మణికంత, నిర్మల్ చలమంతుల శివ చారి,నిర్మల్ రెహమాన్, భైంసా లక్కాల నరేష్ ,నిర్మల్ కారేగం ప్రణయ్,నిర్మల్ చేని కళ్యాణ్,నిర్మల్ సయ్యద్ ఇర్ఫాన్, భైంసా చిక్కాల వెంకటేష్,నిర్మల్

# అరెస్టులతో నిరసనలు ఆపలేరు ప్రజల కోసం మా ఉద్యమాలు ఆగవు

**- భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి**



కేశంపేట ఆగస్టు 22 (నిజం చెపుతాం)హైదరాబాదులో అకాల వర్షాలు వినాయక చవితి సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రత ఎంతో ముఖ్యమని రంగారెడ్డి జిల్లా బిజెపి సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. క్రిందకు వేలాడే కరెంటు వైర్లు చెట్ల కొమ్మలు డ్రైనేజీలు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి ఇటీవల హైదరాబాద్ లో జరిగిన సంఘటనలు ప్రాణనష్టానికి బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రజల కోసం నిరంతరం మా పోరాటాలు ఆగవు మీ అరెస్టులు మమ్మల్ని ఆపలేవు మహానగర విషమ పరిస్థితులనుండి ప్రజలను కాపాడి వినాయక చవితి సంబరాలు ఘనంగా జరిగేటు చూసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మున్నూరు యుగంధర్, మల్లేష్, మహేష్ మరియు కార్యకర్త నాయకులను కార్యకర్తలను అరెస్ట్ చేయడం జరిగింది.

# రోడ్లు ,భవనాలు %ద%సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 23 (నిజం చెపుతాం) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో రోడ్లు,భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి ఉప్పల్ లో వరంగల్ జాతీయ రహదారిపై సాగుతున్న పనులు గురించి చర్చించడం జరిగింది.ఏకకాలంలో ఎలివేటెడ్ కారిడార్, రహదారి పనులు ప్రారంభమయ్యాయి. కారిడార్, రహదారి విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే కారిడార్, రహదారి పనులను చేపట్టాలని మొదట పనులు మొదలు పెట్టాలని జీహెచ్ఎంసీ చేయగా తాజాగా జిహెచ్ఎంసి కాకుండా ఆర్ అండ్ బీ శాఖల అధికారులకు ఆదేశించడంతో పనులు జరుగుతున్నాయి అని ఆయన అన్నారు. ఉప్పల్–నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులను చేపట్టి ఏడేళ్లు దాటింది. సగం కూడా పనులు కాలేదు. మరోవైపు కింద రహదారి ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి అధ్వానంగా మారింది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ రెండు రకాల పనులను సమన్వయంతో సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆర్ అండ్ బీ ఆదేశించడంతో పనులు చకచక సాగుతున్నాయి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యకర్తల సమావేశంను విజయవంతం చేద్దాం...

**-రవీందర్ యాదవ్**



శేరిలింగంపల్లి,ఆగస్టు 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఆదివారం మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో సమావేశం.ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాక. పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని యువనేత రవీందర్ యాదవ్ పిలుపు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంకు గులాబీ సైనికులు పెద్ద ఎత్తున తరలి రావాలని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ కోరారు. ఆదివారం మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో పెద్ద ఎత్తున ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లుగా వెల్లడించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నట్లు స్పష్టం చేశారు. శేరిలింగంపల్లిలోని ఉద్యమ కారులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు, విద్యార్థి నేతలు, మహిళా సోదరీమణులు, గులాబీ సైనికులు భారీ సంఖ్యలో తరలి రావాలని రవీందర్ యాదవ్ కోరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని.. పార్టీ బలోపేతం గురించి చర్చిస్తారని తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు అంతా పాల్గొని సత్తా చాటాలని రవీందర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి రానుందని ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ నాయకత్వంలో కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బలమైన పోరాటం చేస్తోంది అన్నారు. కొంతమంది పార్టీలు మారినంత మాత్రాన పార్టీకి వచ్చే నష్టం లేదు అన్నారు. శేరిలింగంపల్లిలో నిర్వహించ తలపెట్టిన సమావేశంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి అని రవీందర్ యాదవ్ ప్రత్యేకంగా కోరారు. మియాపూర్, మాదాపూర్, చందానగర్, హాఫీజ్ పేట్, లింగంపల్లితో పాటు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు కదిలి రావాలి అని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

# నాగపూర్ లో సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలు

**- ముఖ్యఅతిథిగా పంజాల జైహింద్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సినీ నిర్మాత హీరో**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 23 (నిజం చెపుతాం) మహారాష్ట్ర నాగపూర్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంస్కృతి భవన్లో సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి నారాయణ గురువు 170 జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాపన్న సినిమా హీరో పంజాల జైహింద్ గౌడ్ గౌడ్ చంద్రపాల్ చౌకాష్ సీనియర్ నాయకులు నాగపూర్, నరేంద్ర దువారే మధ్యప్రదేశ్. దొడ్డకాజన్న గౌడ్ కర్ణాటక. ముద్దగొని రామ్మోహన్ గౌడ్. హనుమాయప్ప గౌడ్ కర్ణాటక. టి అంజయ్య గౌడ్ నాగపూర్ వివిధ పార్టీల నాయకులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది ఈ సమావేశంలో జయంతి గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న జరిగిన అన్యాయాన్ని తను సినిమా రూపంలో ఈ సమాజానికి తెలియజేయడం జరిగింది భారతదేశ వ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా పంజాల జైహింద్ గౌడ్ పాత్ర చాలా ముఖ్యమైనది, కచ్చితంగా నవ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో పాపన్న అశయాలకు అనుగుణంగా ఎర్రకోట కొట్టాలని ఆలోచనని రాబోయే రోజులు జైహింద్ గౌడ్ పాపన్న ఆశయాన్ని నెరవేరుస్తానని మాట్లాడడం జరిగింది అలాగే నారాయణ గురు విద్యని వాడు బలహీన వర్గాలకు అందించి ఆయన చేసిన సేవ ఎంతో గొప్పదని వీళ్లిద్దరి ఆశయాలు రాజ్యాధికార దిశగా తీసుకుపోతారని జయంతి గారు మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమం నిర్వాహకులు విభూది వెంకటేశ్వర్లు ఎన్ఎస్ఎల్ఓ ప్రెసిడెంట్ బోయపల్లి లింగస్వామి పి ఎ ఐ ఎం ప్రెసిడెంట్ ఎన్ఎస్ఎస్ ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేంద్ర దువ్వారే మధ్యప్రదేశ్ తదితరులు పాల్గొన్నారు వేడుకలు

# హుజూర్ నగర్ సిఐ చరమంద రాజుకు క్యాష్ రివార్డ్ ను అందజేసిన సూర్యాపేట ఎస్పి



హుజూర్ నగర్ ఆగస్టు 22 నిజం చెపుతాం న్యూస్ మఠంపల్లి మండలానికి చెందిన మర్డర్ కేసు కు చెందిన వ్యక్తి పెరల్ పై బయటికి వచ్చిన వ్యక్తి ఆరు సంవత్సరాలుగా తప్పించుకుంటు తిరుగుతున్న వ్యక్తిని పట్టుకొని కోర్టు ముందు ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించిన సిఐ చరమందరాజు.వారిని సూర్యాపేట ఎస్పీ సిఐ చరమంద రాజు ని అభినందించి వారికి రివార్డును అందజేశారు.

# గోల్డెన్ లిమటన్ అండ్ చికెన్ సెంటర్‌లిలాంఛనంగా ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చెల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగస్టు 23 (నిజం చెపుతాం)చిల్కానగర్ డివిజన్లోని ప్రశాంత్ నగర్ రిలయన్స్ మార్ట్ పక్కన నూతనంగా ఇబ్రహీం జకీరియా గౌస్ లు ఏర్పాటు చేసిన గోల్డెన్ మటన్ %ద% చికెన్ సెంటర్‌లి ని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధార పడకుండా సొంత వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా గొప్ప విషయమని ప్రజలకు మెరుగైన సరసమైన ధరలకు మటన్ చికెన్ లను అందించాలని అదేవిధంగా వారి వ్యాపారం అంచలంచలుగా ఎదిగి వారు బాగా అభివృద్ధి చెందాలని కొనియాడారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్ బజార్ జగన్నాథ్ గౌడ్, రామాంజనేయులు, శ్యామ్ ఎండీ అసద్ మార్క శీను, ఫారూఖ్, ఉబేద్, రాకేష్ , తిరుపతి సాయికిరణ్ ప్రవీణ్, వాసు, మొదలగువారు పాల్గొన్నారు

# పనుల జాతర-2025 కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 22(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండల పరిధిలోని మద్వార్ గ్రామం లో శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర–2025 లో భాగంగా పనుల, పంటభివృద్ధి, భూసంరక్షణ,పర్యావరణ పరిరక్షణ,వ్యవసాయ క్షేత్రంనికి వెళ్లే రహదారులకు కల్వటలు, క్యాటిల్ షెడ్లు( బర్రెల షెడ్లు,గోర్ల షేకల షెడ్లు) వంటి పనులలో భాగంగా ఈరోజు మద్వార్,లింగనాయక్ పల్లి గ్రామం పనుల జాతర కార్యక్రమం లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మొక్కలను నాటడం జరిగింది అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ%శీ%కుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే గారితో పాటు మండల ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,నారాయణ మాజీ ఎంపీటీసీ,శివరాజ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,కృష్ణ ముదిరాజు, సర్దార్ నాయక్,రామ గౌడ్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

**- ముఖ్య అతిథిగా ఏనుగు సుదర్శన్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 23 (నిజం చెపుతాం)త్రైత సిద్ధాంతము వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాల్లో భాగంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజి నగర్ కాలనిలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గోని స్వామి వారి ప్రసాదాన్ని స్వికరించిన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మాజి ఎంపీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు కాలని వాసులు శ్రీ కృష్ణ భక్తులు పాల్గొన్నారు..

# “ ఆర్టీసీ రీజనల్ అధికారికి వినతి పత్రం అందజేశారు”





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22 (నిజం చెపుతాం):– నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం లో మోడల్ స్కూల్ కు ఘన్ పూర్ ఇస్సాపూర్ గ్రామాల విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ బస్సు సమయానికి రాకపోవడంతో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా)డిచ్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ రిజనల్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) మండల కార్యదర్శి బోశెట్టి మురళి మాట్లాడుతూ .... బీబీపూర్ వద్ద ఉన్న మాడల్ స్కూల్ డిచ్ పల్లి మండలం ఘనపూర్ ఇస్సాంపూర్ నుండి సుమారు 50 మంది విద్యార్థినులు డిచ్ పల్లి మోడల్ స్కూల్లో చదువుకుంటున్నారు. ప్రస్తుతం మల్లాపూర్,రాంపూర్ నుండి ఆర్టీసీ బస్సు డిచ్ పల్లి మీదుగా మోడల్ స్కూల్ వరకు నడుస్తున్నది.కానీ అన్ని గ్రామాలు మీదుగా ప్రయాణించి వచ్చేసరికి ప్రతిరోజు గంట ఆలస్యంగా విద్యార్థులు స్కూలుకు చేరుతున్నారు. తద్వారా ప్రతిరోజు ఒక పీరియడ్ కోల్పోతున్నారని అందువల్ల ఘన్ పూర్,ఇస్సాపూర్ నుండి మోడల్ స్కూల్ వరకు ప్రత్యేకంగా బస్సు సౌకర్యం కల్పించగలరు.లేదా కనీసం మల్లాపూర్,రాంపూర్ నుండి వచ్చే బస్సు పాఠశాల సమయానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలి అన్నారు.ఒకవేళ సమస్య పరిష్కారం కాకుంటే విద్యార్థులచే ఆర్టీసీ బస్టాండ్ నిర్బంధించే ఆందోళనకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో అశోక్ మోహన్ గోపీచంద్.రమేష్,సుమలత, సుజాత.పాల్గొన్నారు.

# అక్రమ గృహ నిర్బంధాలతో బిజెపి నాయకులను అడ్డుకోవడం సరికాదు



**- మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 23 (నిజం చెబుతాం)రాష్ట్రంలోని హిందూ దేవాలయాలపై నయా నిజాంగిరి గా మారిన రేవంత్ రెడ్డి సర్కారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి బంజారా హిల్స్ పెద్దమ్మ టెంపుల్ కూల్చివేతను నిరసిస్తూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునే ఉద్దేశంతో బిజెపి నాయకుల అక్రమ అరెస్టులు చేస్తూ నయా నియంత రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడు అని విమర్శించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి చలో సెక్రటేరియట్ లో భాగంగా ఆయన స్వగృహంలో పోలీసులు ఆయనను అరెస్ట్ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రమేష్ నాయుడు, సినియర్ నాయకులు భాను యాదవ్, మచ్చేందర్ రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు రాజ్ శేఖర్ రెడ్డి జిల్లాల, మహేష్, ప్రవీణ్ సలిమ్ తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర పశు సంవర్ధక శాఖ అధికారుల ఆకస్మిక పర్యటన





మాడ్గుల ఆగస్టు 22 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కేంద్ర పశు సంవర్ధక శాఖ ఉన్నత అధికారులు ముత్తు కుమారస్వామి(ఐఏఎస్)జాయింట్ సెక్రెటరీ,హెచ్ఆర్ ఖన్నా జాయింట్ కమిషనర్,రాష్ట్ర పశు సంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ మల్లీశ్వరి,డాక్టర్ వెంకటయ్య గౌడ్ అసిస్టెంట్ డైరెక్టర్,రంగారెడ్డి జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్,డాక్టర్ శ్రీనివాసరావు,తో కలిసి మాడ్గుల మండలంలో శుక్రవారం పర్యటించారని మండల పశు వైద్య అధికారి డాక్టర్ శంకర్ యాదవ్ చెప్పారు.ఈ సందర్భంగా మండలంలోని ఇర్విన్ గ్రామంలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా సూదిని మంజుల శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటుచేసిన గొర్రెల ఫామ్ ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసి ఫామ్ నిర్వాహకులకు గొర్రెల పెంపకంపై తగు సూచనలు సలహాలు ఇచ్చారు.అనంతరం మండల కేంద్రంలోని పశువైద్యశాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసి విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని పశువైద్య సిబ్బందికి సూచించారని మండల పశువైద్య అధికారి డాక్టర్ శంకర్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి, పశు వైద్య సిబ్బంది రాజారాం (జెవిఒ), ఎం కుమార్ (ఎల్ఎస్ఏ), ఎన్ శివప్రసాద్ (విఏ),జంగయ్య, మహమ్మద్ జహంగీర్ (ఓఎస్)లు పాల్గొన్నారు.

# వరద వల్ల నష్టపోయిన పంటల పరిశీలన





**- నష్టపోయిన పంటల పరిశీలన**
**- ముంపు ప్రాంతాల్లో చర్యలు తీసుకోవాలి**
**- ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన**
**- పాఠశాల మంజూరు అయ్యే విధంగా చూస్తా**
**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

తలమడుగు ఆగస్టు 21( నిజం చెపుతాం ప్రతినిధి ): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణం గా దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు శుక్రవారం తలమడుగు మండలం లోని పలు గ్రామాల్లో నష్టపోయిన పంటలను పరిశీలించారు తలమడుగు మండలం లోనీ లోలెవెల్ బ్రిడ్జ్ వరద దాటికి నష్టపోయిన పంటలను పరిశీలించి పంట నష్టం వాటిల్లిన తీరును అలాగే వరద వల్ల ఎన్ని ఎకరాల్లో నష్ట జరిగింది అనేది వ్యవసాయ అధికారులును అడిగి తెలుసుకున్నారు ఈ సందర్బంగా చేతికి వచ్చే పంట దెబ్బతినడం తో ఆర్థికంగా నష్టపోయాం అని తెలుపగ నష్టం వివరాలు ప్రభుత్వనీకి అందజేసిన తగిన పరిహారం అందించే విధంగా చూస్తాం అని తెలిపారు అనంతరం స్థానిక ప్రాథమిక వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీ ను సందర్శించి అక్కడ గల ఎరువుల విషయాలు అడిగి తెలుసుకున్నారు రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని ప్రతి రైతుకు ఎరువులు అందించే విధంగా రైతులకు నానో యూరియా వాడకం జరిగేలాగా చూడాలని అన్నారు రిజిస్టర్లు తనిఖీ చేసి సిబ్బంది కీ పలు సూచనలు చేశారు అనంతరం భారీ వర్షాలకు ముంపుకు గురైన చర్చి కాలనీ నీ సందర్శించి వివరాలు తెలుసుకున్నారు తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే డోర్లి గ్రామం లోని శితిలావస్థ లో ఉన్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించి వివరాలు తెలుసుకొని నూతన పాఠశాల మంజూరు చేస్తానని తెలిపారుఇందిరమ్మ ఇళ్ల పరిశీలన తలమడుగు మండల కేంద్రం లో నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను శుక్రవారం కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు ఇళ్ల నిర్మాణం గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు ఇళ్ల నిర్మాణాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే మహిళ సంఘాల ద్వారా రుణం ఇప్పించే విధంగా ముందుకు వెళ్లాలని తెలిపారు స్థానిక మహిళలు తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చెయ్యాలని కోరగా అర్హత గల వారికీ తప్పకుండ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని కలెక్టర్ అన్నారు వీరి వెంట ఎమర్వో రాజ్ మోహన్ ఎంపీడీఓ శంకర్ జిల్లా వ్యవసాయ అధిక శ్రీధర్ స్వామి పంచాయతీ రాజ్ ఏఈ నారాయణ మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ రెడ్డి ఏఈవో స్ఫూర్తి నాయకులు శ్రీనివాస్ రెడ్డి పద్మాకర్ రెడ్డి సునీత రెడ్డి రైతులు రామ్ రెడ్డి నరేందర్ రెడ్డి ప్రేమేందర్ రెడ్డి రమాకాంత్ రవికాంత్ యాదవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ క్యాంపు ను సందర్శించిన కలెక్టర్

తలమడుగు ఆగస్టు 21( నిజం చెపుతాం ప్రతినిధి): వ్యాధుల పట్ల ప్రజలు అందరు జాగ్రత్తగా ఉండాలని ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు శుక్రవారం తలమడుగు మండలం ఉండం గ్రామం లో నిర్వహించిన మెడికల్ క్యాంపు ను ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకువాలని అవసరం అయినా గ్రామాల్లో మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చెయ్యాలన్నారు క్యాంపు లో నిర్వహిస్తున్న ఆరోగ్య సేవలు రిజిష్టర్ లో నమోదైన కేసులు నిర్వహించిన పరీక్షల వివరాలను ఫీవర్ సర్వే పై ఆరా తిశారు ప్రతి ఒక్కరికి టెస్ట్ లు నిర్వహించి అవసరం అయినా మందులను అందించాలని తెలిపారు ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎం అండ్ హెచ్వో డాక్టర్ సాధన ఎమర్వో రాజ్ మోహన్ ఎంపీడీఓ శంకర్ మాజీ



జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి తలమడుగు పిహెచ్సీ డాక్టర్ హరీష్ పంచాయతీ రాజ్ ఏఈ నారాయణ వైద్య సిబ్బంది నాయకులు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నరు

# వైభవంగా పొలాల పండగ

తలమడుగు ఆగస్టు 22( నిజం చెపుతాం ప్రతినిధి) : మండల కేంద్రంతో పాటు సుంకిడి లింగి కుచులాపూర్ బరంపూర్ దేవాపూర్ తదితర గ్రామాల్లో పొలాల పండుగ ఘనంగా నిర్వహించారు. బసవన్నలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు శుక్రవారం పొలాల అమావాస్యను రైతులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఉదయాన్నే ఎడ్లను వాగులు చెరువుల వద్దకు తీసుకెళ్లి స్నానాలు చేయించారు కొమ్ములకు రంగులు దిద్ది కాళ్లకు గజ్జెలు కట్టి జూళ్లు ఇతర సామగ్రితో వాటిని అందంగా అలంకరించారు సంప్రదాయ బద్ధంగా పూజలు చేసిన రైతన్నలు ఎడ్ల జతలకు వివిధ రంగులు,లు సామగ్రితో అలంకరణ అనంతరం ఆలయాలకు తీసుకెళ్లి ప్రదక్షిణలు చేయించారు ఇంటి వద్ద ఎడ్లకు ప్రత్యేక



పూజలు చేసి, నైవేద్యం సమర్పించారు. పొలాల పండగ సందర్బంగా ఉదయం నుంచే ఆలయాల వద్ద సందడి చేశారు. పలు గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించారు పొలాల పండుగతో పంటలు సమృద్ధిగా పండుతాయని రైతుల విశ్వాసం ఆయా గ్రామాలలో నాయకులు రైతులు ప్రజలు పాల్గొన్నారు

# నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దిష్టిబొమ్మ దగ్ధం టీజీవిపి సమయపాలన పాటించని విన్నర్ స్కూల్ పై చర్యలేవి....?

**- ప్రభుత్వ నిబంధనలు విన్నర్ స్కూల్ కు వర్తించవా....?**
**- విద్యాశాఖ అధికారులు మీనామేసాలు ఎందుకు వేస్తున్నారు...?**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 22 (నిజం చెపుతాం)జిల్లా వ్యాప్తం ఉన్న అన్ని అన్ని స్కూల్స్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమయపాలన పాటిస్తే విన్నర్ స్కూల్ మాత్రం ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నడిచే విన్నర్ స్కూల్ పైన ప్రభుత్వ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని టీజీవిపి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాఅధ్యక్షులు రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ కొట్టూరి ప్రవీణ్ కుమార్ ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కొట్టూరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిర్మల్ పట్టణ కేంద్రంలోని విన్నర్ స్కూల్ సమయపాలన పాటించడం లేదని ప్రభుత్వ నిబంధనాలను ఉల్లంఘిస్తూ విద్యార్థుల స్వేచ్ఛను హరిస్తూ ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు విద్యార్థులకు క్లాసులు నిర్వహిస్తున్న విన్నర్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని గత కొంతకాలంగా డి. ఈ. ఓ సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాల్సిన విద్యశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు విద్యార్థుల స్వేచ్ఛను



కాలరాస్తున్న విన్నర్ స్కూల్స్ యజమాన్యం తెలంగాణ విద్యార్థి పరిషత్ డిమాండ్ డిమాండ్ చేస్తున్నాం.ఉదయం 9గంటలకు విన్నర్ స్కూల్లో టిఫిన్ పెడుతున్నారు విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు కావున విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ విషయాన్ని గమనించగలరని రాత్రి 9 గంటల కు విద్యార్థుల స్వేచ్ఛను కాలరాస్తున్న విన్నర్ స్కూల్ పై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తున్నాం. వెంటనే సంబంధిత అధికారులు విన్నర్ పాఠశాలపై చర్యలు తీసుకుపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కో కన్వీనర్ సురేష్ గణేష్ కృష్ణ దినేష్ కిరణ్ సతీష్ మధు రాము బుక్కా కృష్ణ గణేష్ ప్రణయ్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం..

**- మధిర లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి...**
**- మధిరలో ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలి.**
**- ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి లు జీవి ,అరుణ్..**

మధిర ఆగస్టు22 నిజం చెపుతాం మధిర నియోజకవర్గం కేంద్రంలో గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంతవరకు ఇళ్ల స్థలాలు గాని ఇల్లు కానీ లేవని ఈ జర్నలిజనే నమ్ముకొని పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంతవరకు ఏ ప్రభుత్వం న్యాయం చేయలేదని ఇప్పటికైనా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క జర్నలిస్టుల సమస్యను పరిష్కరించాలని నూతన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు యోగేష్, గౌరవ అధ్యక్షు లు నాళ్ళ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పేర్కొనడం జరిగింది. దీర్ఘకాలంగా ఉన్న జర్నలిస్టు సమస్యలను వెంటనే ఈ ప్రజా పాలన ప్రభుత్వం పరిష్కారం చేయాలని అరులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని మధిర జర్నలిస్టులకు ఇంతవరకు ఎలాంటి కార్యాలయం లేదని వెంటనే మధిర ప్రెస్ క్లబ్ కి నూతన కార్యాలయం ఏర్పాటుకు ఈ ప్రభుత్వం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చొరవ తీసుకోవాలని కోరడం జరిగింది. జర్నలిస్టు సంక్షేమానికి కృషి చేస్తామని జర్నలిస్టులందరం ఐక్యంగా కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొనడం జరిగింది. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ, కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# ఫోర్త్ నేషనల్ కుంఫు మరియు కరాటి కాంపిటీషన్ శ్రీ చైతన్య ప్రభంజనం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు. మణుగూరు మండలం గుట్ట మల్లారం యందు ఉన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఫోర్త్ నేషనల్ కుంపు కాంపిటీషన్లో హర్షిత్ నంద్ అనే విద్యార్థి సిల్వర్ మెడల్ గెలుపొందడం జరిగింది చైతన్ వర్షిత్ నంద్ అనే విద్యార్థి గోల్డ్ మెడల్ గెలుపొందినాడు హర్షిత్ కె విద్యార్థి సిల్వర్ మెడల్ గెలుపొందినాడు షాన్వి అనే విద్యార్థి సిల్వర్ మెడల్ గెలుపొందినాడు ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం జయరాజ్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు చదువులోనే కాకుండా కరాటే లో కూడా ముందంజులో ఉంటారని విద్యార్థులను ప్రశంసించారు విద్యార్థులకు గోల్డ్ మెడల్ సిల్వర్ మెడల్స్ ఇచ్చి సత్కరించారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశా



ల ప్రిన్సిపల్ కె .జనార్ధన్ ఎకడమిక్ డీన్ భాస్కర్ రెడ్డి సి బ్యాచ్ ఇంచార్జ్ కొమరయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# 11 అడుగుల భారీ కొండచిలువను పట్టివేత

**- ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ సభ్యులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ ఆగస్టు 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతంపూర్ కాలనీలో నివాసం ఉంటున్న రాజు ఇంట్లో తను పెంచుకుంటున్న కోళ్ల బోనలోకి 11 అడుగుల కొండచిలువ చేరి పెద్ద కోడిపుంజును మింగేసి చుట్టుకుని పడుకుంది యజమాని రాజు ఉదయం కోళ్లను విప్పాలని చూసేసరికి కొండచిలువ ఉండగా భయాందోళనకు గురయ్యాడు వెంటనే ప్రాణదార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ సభ్యులు మహేష్ దత్తు లకు చెప్పడంతో వెంటనే వెళ్లి చాకచక్యంగా కొండచిలువను బంధించి వారికి దాని గురించి వివరించారు. అనంతరం దానిని దట్టమైన అడవిలో విడిచిపెట్టారు ఈ సందర్భంగా ప్రాణధార ట్రస్ట్ అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ



కొండ చిలువలు అంతరించిపోతున్న వన్యప్రాణుల జాబితాలో ఉన్నాయి అని, విష రహిత సర్పాలని, మనుషులకు హాని చేయవని అవి కనిపిస్తే చంపకుండా గమనిస్తూ సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**- భద్రాచలం,ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

చర్ల ఆగస్టు 22 (నిజం చెపుతాం )గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు.శుక్రవారం చర్ల మండలంలో పలు అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణాలు మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు పలు అభివృద్ధి పనులను శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడామే తన లక్ష్యమన్నారు.గ్రామాల అభివృద్ధి పథంలోనడుస్తున్నాయన్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులను ప్రతి కార్యకర్త గడప గడపకు తీసుకెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,



కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం కరకట్ట,తెలుగుదేశం కార్యకర్తలు నాయకుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్

### - ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం

భద్రాచలం ఆగస్టు 22 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:జూన్ ,జూలై ,ఆగస్టు నెలలు వస్తున్నాయి అంటే భద్రాచలం ప్రజలు ప్రశాంతంగా ఉంటున్నారన్న నిద్రపోతున్నారన్న దానికి కారణం భద్రాచలంలో ఉన్నటువంటి కరకట్టనే.ఈ కరకట్టను 2004 ,2005 సంవత్సరాలలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు అప్పటి మంత్రి అయినటువంటి తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఈ కరకట్టను భద్రాచలం ప్రజానీకం కోసం ఎటపాక నుండి సుభాష్ నగర్ కాలనీ సాయిబాబా గుడి వద్ద వరకు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కరకట్టను ఏర్పాటు చేయటం వల్ల భద్రాచలం పట్టణానికి ఎంత పెద్ద గోదావరి వరద వచ్చినా నీరు రాకుండా కాపాడుతుంది.దీనికి కారణం అప్పటి ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు అప్పుడు జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరావు,ని చెప్పాలి.50 అడుగుల గోదావరి వచ్చిన భద్రాచలం పట్టణంలోకి గోదావరి వరద వచ్చేది ప్రస్తుతం ఆ వరదరావడం లేదు అందుకుగాను విజనరీ లీడర్ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని జ్ఞాపకం తెచ్చుకొని ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.దీనిలో భాగంగా వారు మాట్లాడుతూ భద్రాచలం కరకట్ట భద్రాచలం పట్టణానికి మొత్తం శ్రీరామరక్ష అని, భద్రాచలం కరకట్ట లేకుంటే భద్రాచలం ప్రజలు లేనట్టేనని 2022లో వచ్చినటువంటి 72 అడుగుల గోదావరిని కూడా ఈ కరకట్ట



తట్టుకున్నదనిరానున్న స్థానిక సంస్థల్లో కూడా తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన టిడిపి కలిసి పోటీ చేయడం జరుగుతుందని ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ చేసినటువంటి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని స్థానిక సంస్థల్లో సత్తా చాటాలని వారు తెలిపారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కమిటీ సభ్యులు కొడాలి శ్రీనివాసన్ నాయకులు కుంచాల రాజారాం సొసైటీ అధ్యక్షులు అభినేని శ్రీనివాసరావు భద్రాచల మండల అధ్యక్షుడు తాళ్లూరి చిట్టిబాబు ఉపాధ్యక్షులు రేపాక రాంబాబు కోశాధికారి కొడాలి లక్ష్మీ నరసింహారావు నాయకులు.కే రాఘవగారు గుణ్ణం రమేష్ కొండవీటి చిరంజీవి ఇంటూరు శ్రీనివాసరావు కొండవీటి సుబ్రహ్మణ్యం దొడ్డపనేని భాస్కర్ డి.సర్వేశ్వరరావు నూతల పా టి కృష్ణ తాళ్లూరు రాము పోటు వెంకటేష్ సూరపనేని వేణు నాయకులు తెలుగుదేశం పార్టీ పార్టీపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

### - ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లుపవన్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో
### - మున్సిపల్ కార్మికులకు సామాన్లు అందజేత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మున్సిపల్ కార్యాలయంలో ప్రజాసేవ లక్ష్యంగా సామాజిక స్ఫూర్తితో ఎంతమంది నిరుపేద వారికి ఆపత్కాలంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ సేవలు చేయడం ఎంతో గొప్పదగ్గ విషయమని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు సందర్భంగా ఈ వేడుకలను పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు 65 మందికి మున్సిపల్ కార్మికుల కోసం సబ్బులు, బెల్లం, మాస్కులు, అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ మార్తి శ్రీనివాసరావు ట్రజరర్ రంగా శ్రీనివాస్ లు హాజరయ్యారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ యూత్ యువ నాయకుడు అమూల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.... కరోనా సమయంలో కూడా మున్సిపల్ వర్కర్లు తమ ప్రాణాలకు లెక్కచేయకుండా కరోనా వచ్చిన వారికి ఎన్నో సేవలు అందించారని అన్నారు. అంతేకాకుండా వీధులను



ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ప్రజలే ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం కష్టపడుతున్నారని వారి సేవలు మరువలేనివని అన్నారు. మున్సిపల్ కార్మికుల ఎలాంటి ఆపదలో ఉన్న ముందస్తుగా వారికి సాయం అందిస్తామని వారికి అండగా నిలుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి మరియు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులురామ్మోహన్ రావు టెంట్ హౌస్ శ్రీనివాస్ పవన్ వై.వినయ్ రేగల్ల హరీష్ డాన్ కొమరం రాజు కొమరం బిఎస్ఎన్ఎల్ నాయుడు పి.జగన్ ప్రదీప్ బీరువాల వాసు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావును వ్యవసాయ క్షేత్రంలో ముచ్చటించిన ప్రెస్ క్లబ్

### - ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ తిరుమలాయపాలెం

తిరుమలాయపాలెం, ఆగస్టు 22 నిజం చెప్పుతం న్యూస్,,తిరుమలాయపాలెం మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాముల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనతో ముఖాముఖి సమావేశం నిర్వహించగా, పలు రాజకీయ, ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చాయి. రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తన రాజకీయ జీవితంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నానని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి తనను ఎంతో ఆదరించారని తెలిపారు. వారి ఆశీర్వాదం నాకు ఎప్పటికీ మరిచిపోలేనిది. వారికి జీవితాంతం నేను రుణపడి ఉంటాను. ఇకపై జీవితకాలం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కొనసాగుతాను అని ఆయన స్పష్టం చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడుతూ రిజర్వేషన్ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందని, ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తోందని అన్నారు. త్వరలోనే కీలక నిర్ణయాలు వెలువడతాయని తెలిపారు. రైతుల కోసం పంట సబ్సిడీలు, వికలాంగులు, వితంతువుల పెన్షన్లు, పేదల కోసం ఇళ్లు, గిడ్డంగుల విస్తరణ వంటి పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు.



ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఘనమైనవే అవుతాయి. రైతు, కూలి, పేద, మధ్యతరగతి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకుంటాం. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజీ ఉండదు అని రాయల నాగేశ్వరరావు ధృడంగా ప్రకటించారుఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా తిరుమలయపాలెం. అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి పప్పుల శ్రీను, పోలే పొంగు నాగరాజు, ఉబ్బాని సుందర్ రావు, ప్రచార కార్యదర్శి గుజ్జా రామకృష్ణ, ఎటెల్లి నాగరాజు కనకరాజు, గాదరి బాబు మేకల నాగరాజు (ఆదాబ్ హైదరాబాద్) వెంకట్, కామల్ల వీరయ్య, సురేష్ గాదరి వెంకన్న, కూరపాటి ఉపేందర్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పనుల జాతర 2 కార్యక్రమం ప్రారంభం

### - ఏ%శీ% పి డి ఓ రమాదేవి ఆధ్వర్యంలో 2 క్యాటిల్ షెడ్లు ప్రారంభోసవం,,

బోనకల్ ఆగస్టు 22 నిజం చేపుతాం బోనకల్ మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర-2 కార్యక్రమం క్రింద మండలంలోని 22 గ్రామపంచాయతీలలో పనుల ప్రారంభోత్సవాలు, కొత్త పనులకు శంకుస్థాపనలు చేయనైనది. ఈ కార్యక్రమంలో భాగంగా రావినూతల గ్రామపంచాయతీలో ఎంపీడీవో ఆర్ రమాదేవి ,ఆధ్వర్యంలో (2) క్యాటిల్ షెడ్లను ప్రారంభోత్సవం చేసి వాటి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడమైనది,హార్టికల్చర్ (డ్రాగన్ ఫ్రూట్) వర్క్ చెక్కు పంపిణీ, కొత్త క్యాటిల్ షెడ్లు శంకుస్థాపన చేయడమైనది అలాగే వికలాంగులకు, వయోజనులకు, మల్టీ పర్పస్ వర్కర్లకు సన్మానము చేసి గ్రామసభ నిర్వహించడం జరిగింది.




మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలోని కార్యక్రమాలలో ఎం.పీ.ఓ, వి వి యస్ శాస్త్రి ,ఏపీవో, ఈసీ, టీ ఏ ,యాఫ్ ఏ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగినది.

# మండలం నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనుల జాతర

తిరుమలాయపాలెం ఆగస్టు 22 నిజం చెబుతాం న్యూస్,, మండలంలో ఈ పథకం క్రింద మంజూరైన పనులు, వాటిలో పూర్తయిన పనులు, ఇంకను పూర్తి కావాల్సిన పనులకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామసభలు ఏర్పాటు చేయనైనది. ముఖ్యంగా పూర్తి అయిన పనులను ప్రారంభించుకోవడం, కొత్త పనులకు భూమి పూజ చేసుకొని ప్రారంభించుకోవడం లాంటి కార్యక్రమాలు చేపట్టనైనది. ఈనాటి కార్యక్రమం లో జిల్లా అడిషనల్ డిఆర్డిఓ బి శిరీష హాజరయ్యారు. దీనిలో భాగంగా వారి చేతుల మీదుగా తిరుమలాయపాలెంలో ఒక కోళ్ల ఫారం ను, అదేవిధంగా పిండిప్రోలు గ్రామంలో ఒక క్యాటల్ షెడ్డు మరియు కమ్యూనిటీ టాయిలెట్ బ్లాకు సంత ప్రదేశంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ ప్రఫుల్, ఏపీవో నరసింహారావు , ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రాము , సుజాత , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది. గ్రామసభ అనంతరం గ్రామంలో ముగ్గురు పర్సన్స్ ని అంటే మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నటువంటి వికలాంగులు ఒకరు, తర్వాత 100 రోజులు పని పూర్తి చేసిన వారు ఒకరు, అదేవిధంగా గ్రామపంచాయతీలో



పనిచేస్తున్నటువంటి మల్టీపర్పస్ వర్కరు ఒకరికి సన్మానం కూడా చేయడం జరిగింది. ఈ విధంగా అన్ని గ్రామ పంచాయతీ లలో కూడా ఇదే విధమైన కార్యక్రమాలు సంబంధించిన సెక్రటరీలు అందరు కూడా చేయడం జరిగింది.5ఎకరాలు లోపు ఉన్న ప్రతి రైతు ఉపాధి హామీ పథకం లో లబ్ధి పొందడానికి, అనగా కోళ్ల ఫారాలు, క్యాటిల్ షెడ్ లాంటి వి వర్తిస్తాయని, ఆయిల్ పాం, మామిడి, డ్రాగన్ ఫ్రూట్, సపోటా లాంటి పంటలను సాగు చేసుకోవడానికి అర్హులు అని తెలియజేయనైనది.

# సింధు మహిళ కళాశాలలో ఫ్రెషర్స్ డే...





గండిపేట్, ఆగస్టు 22 (నిజం చెపుతాం): మెహిదీపట్నం లోని సింధు మహిళా కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత స్పోకెన్ ఇంగ్లీష్ ఇనిస్ట్యూషన్స్ గ్రూప్స్ అధినేత ఏఎస్ రెడ్డి కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులను ఉన్నతమైన ఆశయాల కోసం కష్టపడి సమాజానికి సేవ చేయాలని కోరారు. కళాశాల వ్యవస్థాపకులు ఐ. రామారావు, కళాశాల అధ్యక్షులు జే. వెంకటాచలపతి సింధు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. సంధ్యారాణి, కళాశాల ప్రిన్సిపాల్ కే. ప్రమీలారాణి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. నరేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మిస్ సింధు సోఫియా అని బీకాం కంప్యూటర్ ఫస్టియర్ విజేత నిలిచారు. ఫస్ట్ రన్నర్ సీఈసీ ఫస్ట్ ఇయర్ కు చెందిన నందిని సింగ్, సెకండర్ అన్నారుగా బీకాం కంప్యూటర్ ఫస్టియర్ కు చెందిన సంజన విజేతలుగా నిలిచారు.

# దళితవాడలో బోనాల సంబరాలు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 22 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజనవాడ, గాంధీనగర్,ఇందిరా



కాలనీ ప్రజలు ఘనంగా బోనాల పండుగ జరుపుకోవడం జరిగింది. బోనమెత్తి అమ్మవారికి సమర్పించి కట్టమ్మ పోచమ్మ అమ్మవార్లను మొక్కులు తీర్చుకోవడం జరిగింది.దళితవాడలో ప్రతి సంవత్సరం బోనాల పండుగ ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది ఇట్టి బోనాల పండుగలో మహిళలు చిన్నారులు బోనాలు ఎత్తుకొని అమ్మవారి దర్శనం చేసుకుని అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం జరుగుతుంది. ఈ బోనాల పండుగలో మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి సంవత్సరం బోనాల పండుగ ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ బోనాల పండుగ సందర్భంగా అందరికీ వనపర్తి పట్టణ ప్రజలందరికీ బోనాల పండుగ శు భాకాంక్షలు.ద్యారపోగు వెంకటేష్ టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్.

# డా.శ్రీ ఆదిత్య పరశ్రీ స్వామి ఆశీర్వాదం తీసుకున్న డా.టంకరి శివప్రసాద్ యాదవ్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 22 (నిజం చెపుతాం) శ్రీశ్రీశ్రీ అంబత్రయ త్రిశక్తి పీఠం పీఠాధిపతి ఆధ్యాత్మిక పరిశోధకులు, “సహాయ ఫౌండేషన్” జాతీయ ఆధ్యాత్మిక గౌరవ అధ్యక్షులు “డా.శ్రీ ఆదిత్య పరశ్రీ స్వామి” ఆశీర్వాదం తీసుకున్న “సహాయ ఫౌండేషన్” వ్యవస్థాపక అధ్యక్షులు, “తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం” రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు “డా.టంకరి శివప్రసాద్ యాదవ్”



# రైతులకు నానో యూరియా పై అవగాహనా సదస్సు

డిండి ఆగస్టు22, (నిజంచెపుతాం) డిండి మండల కేంద్రాములో నేడు రైతు వేదిక నందు నానో యూరియా వినియోగం పై అవగాహనా సదస్సు నిర్వహించడము జరిగిందని డిండి మండల వ్యవసాయ అధికారి రహేన ఒక ప్రకటన లో తెలిపారు ఈ సందర్భముగా వ్యవసాయ అధికారి తెలుపుతూ నానో యూరియావల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతదని తెలిపారు నానో యూరియా ద్రవ రూపంలో చిన్న డబ్బాలో లభిస్తుంది. నిల్వ మరియు రవాణా సులభంగా ఉంటుంది.ఇందులో పంటలకు అవసరమైన నత్రజని



సమృద్ధిగా లభిస్తుంది. పంట దిగుబడి మరియు నాణ్యతను సాంప్రదాయ యూరియా కంటే నేల గాలి మరియు నీటి కాలుష్యం తగ్గిస్తుంది. సాంప్రదాయ యూరియా బస్తా రూ. 266 కాగా రూ.225 లకు వచ్చే నానో యూరియా అర లీటర్ డబ్బా ఎకరా పొలానికి సరిపోతుంది. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు అందించే నానో యూరియా పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని వ్యవసాయ అధికారి రహేన తెలిపారు ఈ కార్యక్రమములో అదనపు వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి



**-ఏసీపీ శ్రీనివాస్ నాయుడు**

యాదగిరిగుట్ట, ఆగస్ట్ట 22(నిజంచెపుతాం)గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఏసీపీ శ్రీనివాస్ నాయుడు అన్నారు. యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో శుక్రవారం పలు శాఖల అధికారులతో కలిసి,గణేష్ ఉత్సవ నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. గణేష్ మండపంల వివరములను



ప్రతి మండపం వారు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాలను రోడ్లమీద ఏర్పాటు చేయవద్దని, అధిక శబ్దం చేసే డీజేలకు అనుమతి లేదన్నారు. మండపాలను పోలీసు, అధికారులు సిబ్బంది తరచూ తనిఖీ చేస్తారని అన్నారు. మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే మండప నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలన్నారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు పూర్తి బాధ్యతలను నిర్వాహకులు తీసుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీఐ భాస్కర్, ట్రాఫిక్ సీఐ కృష్ణ,తహసిల్దార్ గణేష్ నాయక్, ఎంపీడీవో నవీన్ కుమార్,మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, విద్యుత్ శాఖ ఏఈ సురేందర్ నాయుడు మరియు సుమారు 120 మంది గణేష్ మండప నిర్వాహకులు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లా రోప్ వే పనులు ప్రారంభం

**- భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 22(నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో భువనగిరి ఖిల్లా రోప్ వే పనులు ప్రారంభమైన సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధిలో భాగంగా యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ రైలు, బీబీనగర్ ఎయిమ్స్ అలాగే భాగ్యనగర్ కు చెరువలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న భువనగిరి ఖిల్లా అభివృద్ధిలో భాగంగా కేంద్రం స్వదేశీ దర్శన్ లో భాగంగా ఖిల్లా కు రోప్ వే ఏర్పాటుకు 53 కోట్ల



రూపాయలు కలెక్టర్ కి నిధులు మంజూరు చేయడం జరిగిందని అలాగే ఇంకా నాలుగు రెట్లు ఖర్చయినా కూడా కేంద్ర ప్రభుత్వమే అభివృద్ధికి నిధులు విడుదల చేస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లాను ముందు వరుసలో ఉంచిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డికి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్నవారు జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, చందుపట్ల వెంకటేశ్వరరావు,సుర్వి శ్రీనివాస్ గౌడ్,జిల్లా కార్యదర్శి మేడి కోటేష్,ఆకుతోట రామకృష్ణ,మంగు నరసింహారావు,చిరిక సురేష్ రెడ్డి,జనగాం నరసింహచారి,బండారు లోకేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి,యాట వెంకట్,కొల్లోజు సతీష్,కొలిచిలిమ మల్లికార్జున్,తిరుమలేష్,కానుకుంట్ల రమేష్,తాడూరి బాల శంకర్,నాగరాజు,వాస నర్సింగ్,అజయ్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి 930టి రోడ్డు విస్తరణ లోపాలపై చర్యలు తీసుకోవాలి

**-భీమలింగం కాల్వ ద్వారా చివరి వరకు సాగునీరు అందించాలి**

**-ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేత**

**-సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్**

వలిగొండ ఆగస్టు 22 (నిజం చెపుతాం)మండలంలోని జాతీయ రహదారి 930టి కి వలిగొండ నుండి తొర్రూరు వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో నాణ్యత లేకుండా రోడ్డు పనులు జరుగుతున్నాయి. డ్రైనేజీ, రోడ్డుకు ఇరువైపుల ఉన్న బావులకు సైడ్ వాళ్ళు లేనందున ప్రమాదాలకు అంచున ఉన్నాయి. అలాగే గ్రామాలలో రోడ్డుకు ఇరువైపుల గ్రిల్స్ నిర్మించడం వల్ల గ్రామంలోని ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే హైబ్రిడ్జిలు ఏర్పాటు చేయించేలా, నాణ్యత లోపాల పైన ప్రభుత్వం వి.డి.బి కన్స్ట్రక్షన్ పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులను ఆయన కోరారు. ప్రధానంగా భీమలింగం కాల్వ గత 30 సంవత్సరాలుగా అనేక సమస్యలతోనే పూర్తికాలేక చివరి వరకు సాగునీరు అందడం లేదు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన భీమలింగం మరమ్మత్తులు చేపట్టి షట్టర్లు, సిసి నిర్మాణం



చేపట్టి చివరివరకు సాగునీరు అందించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## చెరువులు నింపి రైతాంగానికి సాగునీరు అందించాలి

**- గచ్చుబావి దగ్గర జాతీయ రహదారి రోడ్డు కౌంటింగ్ చేయాలి**

**- బస్వాపురం ప్రాజెక్టు నీళ్లను రైతాంగానికి అందించాలి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 22(నిజం చెపుతాం)భువనగిరి మండల రాయగిరి పరిధిలోని గచ్చుబాయి దగ్గర జాతీయ రహదారి రోడ్డును కటింగ్ చేసి బస్వాపురం ప్రాజెక్టు నుండి నీళ్లు రావడానికి తీసిన కాల్వను పూర్తిచేసి భువనగిరి మండల పరిధిలోని గ్రామాల చెరువులు నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శుక్రవారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో బస్వాపురం ప్రాజెక్టు కాలువ నీళ్లు పోవడానికి గచ్చుబావి దగ్గర జాతీయ రహదారి రోడ్డు కటింగ్ చేసి బ్రిడ్జి నిర్మాణం చేస్తున్న ప్రాంతాన్ని సిపిఎం నాయకత్వం, రైతులతో కలిసి పరిశీలన చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ...ప్రాజెక్టు నుండి భువనగిరి మండలంతో పాటు వలిగొండ,రామన్నపేట, చౌటుప్పల్,నారాయణపురం మండలాల్లోని రైతాంగానికి సాగునీరు అందించడానికి ప్రధాన కాలువ పూర్తి అయి రెండు,మూడు సంవత్సరాలు గడుస్తున్న భువనగిరి ప్రధాన జాతీయ రహదారి రోడ్డు కటింగ్ చేసి బ్రిడ్జి నిర్మాణం చేసి కాలువ నుండి కింది భాగం నీళ్లు పోవడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నర్సింహ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రోడ్ కటింగ్ పనులు రెండు సంవత్సరాల నుండి ఎందుకు పూర్తి కావడం లేదని మూడు నెలల్లో పూర్తి చేస్తామన్న స్థానిక శాసనసభ్యులు హామీ ఎందుకు అమలు కావడం లేదని అన్నారు. జిల్లా అధికారులు, కాంట్రాక్టర్ ఎందుకు స్పందించి త్వరితగతిన పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా త్వరితగతిన పనులు పూర్తి చేసి పెంచికల్ పహాడ్,రామకృష్ణాపురం, బాలంపల్లి,రామచంద్రపురం,చందుపట్ల,వీరవెల్లి,గౌస్ నగర్ గ్రామాలకు సంబంధించిన చెరువులు నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని సూచించారు. నీరు వస్తే భూమి సాగులోకి వచ్చి రైతులతో పాటు వ్యవసాయ కూలీలకు,వృత్తిదారులకు పనులు దొరుకుతాయని దాని ద్వారా తమ కుటుంబాలను పోషించుకుంటారని తెలిపారు. ఇప్పటికైనా పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్,మండల కమిటీ సభ్యులు సిలివెరు ఎల్లయ్య,పెంచిలపహడ్ శాఖ కార్యదర్శి సుబ్బురు పోషయ్య,సిపిఎం నాయకులు,రైతులు కొండ మహేష్,డోప్ప యాదగిరి,డోప్ప రాములు,కోట సోమయ్య,బీమర ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయం గల రాష్ట్రాన్ని పాలించి అప్పుల రాష్ట్రంగా చేసిండు కెసిఆర్ : ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య.

తుర్కపల్లి ,ఆగస్టు 22(నిజం చెపుతాం) : ఆదాయం గల రాష్ట్రాన్ని పాలించి అప్పుల రాష్ట్రంగా చేసిండు కెసిఆర్ అని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రంగా కన్వెన్షన్ హాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయం గల రాష్ట్రాన్ని పాలించి అప్పుల రాష్ట్రంగా రేవంత్ రెడ్డి కి అప్పచెప్పితే ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని అన్నారు.పేదోడి కడుపునిండాలి,కడుపునిండా అన్నం తినాలని ఉద్దేశంతో ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు.తుర్కపల్లి మండలంలో 1647 నూతన రేషన్ కార్డులను అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా 7320 యూనిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ప్రభుత్వం అందరికీ రేషన్ కార్డులను అందజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అందరికీ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వలేదని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చెయ్యాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో పెద్దపీట వేసినట్లు తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో 3700 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు పనులు నడుస్తున్నాయని అన్నారు .ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని అన్నారు రానివాళు అధైర్య పడద్దని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని, ప్రతి ఒక్క పేదోడికి రేషన్ కార్డును అందజేస్తామని అన్నారు. రేషన్ కార్డు లేని వారు మీ





సేవలో దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే రేషన్ కార్డును అందజేస్తామని అన్నారు .ఆలేరు నియోజకవర్గంలో 24 గంటలు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలను పర్యవేక్షిస్తూ రాష్ట్రంలో నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతానని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గం రెండవ స్థానంలో ఉందని అన్నారు. అందుకు అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు .గత ప్రభుత్వాలు నీళ్లు, నిధులు, నియామకం అని చెప్పి ఎలాంటి పనులు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ఆరు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రేషన్ కార్డు బియ్యంకే పరిమితం కాకుండా పది లక్షల ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు, 500 కే సిలిండర్ అనేక సంక్షేమ పథకాలు ముడిపడి ఉన్నాయని అన్నారు. గ్రామాల్లో 90 శాతం మందికి రేషన్ కార్డులు అందజేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ పి. జానయ్య ,తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల అయిలయ్య , జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఓ బి సి మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, బొత్త రాములు, పన గట్ల సుదర్శన్ ,యూత్ మండల అధ్యక్షుడు వల్లపు రమేష్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు ,జిల్లా నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, బోరెడ్డి హనుమంత రెడ్డి టౌన్ అధ్యక్షుడు బొరెడ్డి మహిపాల్ రెడ్డి , అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడి




ఏటూరు నాగారం ఆగస్టు 22(నిజం న్యూస్ ఏటూరు నాగారం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో బండారి సమ్మయ్య ఇంటి వద్ద పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందగ ఏటూరు నాగారం ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 7 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.2,150 నగదు మరియు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పేకాటలో దొరికిన 7 మంది కందికర్ల రమేష్, తుమ్మల కృష్ణ, ఆకునూరి వెంకటేశ్వర్లు, పల్నాటి పోషాలు, జేజేల నరేష్, బోట కృష్ణ మరియు బండారి సమ్మయ్య లను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్ కుమార్, ట్రైనీ ఎస్సైలు నరేష్ , రచిత్ర లు, కానిస్టేబుల్ ధృవ, విక్రమ్ లు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండుగ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పీస్ కమిటీ సమావేశం





**- నిర్వాహకులకు ఏసిపి పి.మధుసూదన్ రెడ్డి పలు సూచనలు,నిబంధనలు జారీ**

చౌటుప్పల్,ఆగస్టు22 (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బి ఆర్ కె ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులందరిని పిలిచి పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ ఓ టి అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి,ఏసిపి పి.మధుసూదన్ రెడ్డి,ఇన్స్పెక్టర్ జి.మన్మధ కుమార్ మరియు ఎస్సైలు కనకటి యాదగిరి,కృష్ణ మాల్,రమేష్,నర్సిరెడ్డి, ఉపేందర్రెడ్డి,అజయ్ భార్గవ్ మరియు మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకట్రాంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉబ్బు వెంకటయ్య మరియు మండల ప్రజా ప్రతినిదులు,పోలీసు,మున్సిపల్, విద్యుత్తు,అగ్నిమాపక సిబ్బంది,ఈ సమావేశములో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి కొన్ని సూచనలు జారీ చేశారు. గణేష్ మండలి నిర్వాహకులు తప్పకుండా నిబంధనలు పాటించాలని తెలిపారు.

**డి.జేలకు ఎలాంటి అనుమతులు లేవు.పూర్తిగా నిషేధం.**

**మండపం వద్ద విద్యుత్ తీగలతో జాగ్రత్తలు పాటించాలి.**

**వర్షం సందర్భంగా మండపంపైన పాల్దిన్ కవర్స్ వాడాలి.**

**రాత్రి 10 గంటలకు లౌడ్ స్పీకర్లు ఆఫ్ చేయాలి.**

# కాకినాడ రూరల్‌కి ఇంచార్జ్‌ను నియమించండి

**- కుడుపూడి, కటకంశెట్టిని తొలగించాలంటూ కార్యకర్తల డిమాండ్**

**- కాకినాడ రూరల్ టీడీపీ విభేదాలపై కార్యకర్తల ఫిర్యాదు**



కాకినాడ, ఆగస్టు 22 (నిజం ప్రతినిధి):కాకినాడ రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మధ్య విభేదాలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో 49 గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు కలిసి రాజ్యసభ సభ్యులు ఎంపీ సానా సతీష్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో కార్యాలయ ఇంచార్జి మేకా లక్ష్మణ్ రావు కి, పిఠాపురం ఇన్చార్జి , రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా పలువురు గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ....ఎన్నికల సమయంలో పార్టీ అధిష్టానం పిల్లి సత్యనారాయణ మూర్తిని కోఆర్డినేటర్‌గా, కటకంశెట్టి ప్రభాకర్ (బాబీ)ని కో-కోఆర్డినేటర్‌గా నియమించిందని తెలిపారు. అయితే బాబీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం కృషి చేస్తూ తన ప్రలోభాలకు ఆకర్షితులైన సుమారు పది మంది కార్యకర్తలను తనవైపు తిప్పుకోని గ్రూప్ రాజకీయాలకు తెరలేపడంతో..నియోజకవర్గంలోని 49 గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నేతలు అంతా కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి అనంతలక్ష్మి దంపతులతో కలిసి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, పార్టీ కార్యక్రమాల్లో పనిచేయడం జరిగిందన్నారు.కాకినాడ రూరల్‌లో విభేదాలకు కారణమవుతున్న కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్ (బాబీ), పరిశీలకుడు కుడుపూడి సత్తిబాబును తప్పించాలని డిమాండ్ చేస్తూ అధిష్టానం ఇప్పటికైనా నిర్ణయం తీసుకుని నియోజకవర్గానికి ఇన్‌చార్జ్‌ను నియమించాలంటూ రాష్ట్ర పార్టీ నాయకత్వాన్ని కోరుతున్నామని కార్యకర్తలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన గండి వెంకటేశ్వర రావు, కొండా వినాయక్,జక్కి అప్పన్న, గుబ్బల సత్య శివ లింగం,మాత లక్షణ్,కోడి సీతారామయ్య,రామసత్యనారాయణ, పంపన కన్నరావు,గొల్లపల్లి త్రిమూర్తులు,కేసుబోయిన ఏడుకొండలు, పెండెం శ్యామ్ ,గొల్లపల్లి లక్ష్మి, ఓరిపల్లి విజయ్, కమ్మ శ్రీను,మెడిశెట్టి లోవ బాబు, పట్టెం వెంకటేశ్, వాసంశెట్టి లోవరాజు, అడపా రాజు బాబు,సత్తిరాజు, కృష్ణ, ఉదయ్, రాయుడు అనిల్, త్రివేణు కుమార్, పిల్లి రాంబాబు, వెంకటేష్, పిల్లి అప్పారావు, కోట శ్రీను తదితర గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేత్ర పర్వంగా శ్రీ వరలక్ష్మి వ్రతం పూజలు



మచిలీపట్నం, ఆగస్టు 22, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం పురస్కరించుకొని పట్టణంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులతో దేవస్థానాలు కిటకిట లాడాయి.ప్రధానంగా అమ్మవారి దేవాలయాల్లో అర్చనలు,అభిషేకాలు,కుంకుమ పూజలు జరిగాయి.మహిళా మాతలు ఆద్వర్యంలో సామూహిక లలితా సహస్ర నామ పారాయణం,కుంకుమ పూజలు చేశారు.శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని పట్టణంలోని దేవాలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేసారు.అమ్మవారి అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.వేకువ జాము నుంచే అమ్మవార్ల దర్శనార్థం భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు.పట్టణంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ పాండురంగ స్వామి వారి దేవస్థానం లోని శ్రీ రుక్మిణీ, సత్యభామ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవస్థానం ప్రధాన అర్చకులు టేకీ నరసింహం నేతృత్వంలో పూజలు జరిగాయి.అలాగే పట్టణంలోని ఈడేపల్లి శక్తి గుడిలో,రాబర్ట్ సన్ పేటలో వేంచేసియున్న శ్రీ రంగనాయక స్వామి వారి దేవస్థానం,శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం,బచ్చుపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో,శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో,తదితర దేవాలయాల్లో శ్రావణ మాసం పూజలు ఘనంగా నిర్వహించారు.పలు దేవస్థానాల్లో మహిళలచే సామూహిక వ్రత పూజలు జరిగాయి.అమ్మవారి చిత్ర పటాలను, కుంకుమ, పసుపు,జాకెట్ , గాజులను ఉచితంగా పంపిణీ చేసారు.

# పాడి పరిశ్రమ రంగం అభివృద్ధి కి తెలంగాణ ప్రభుత్వం కృషి



రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రజా ప్రభుత్వం చేయూత అందిస్తుందిరాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్గోవిందా రాజుల స్వామివారిని దర్శించిన ప్రభుత్వ విప్పాడి పరిశ్రమ రంగం అభివృద్ధి కి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తూ పాడి రైతులను ప్రోత్సహించేలా అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పనుల జాతరలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘం వారి ఆధ్వర్యంలో చందుర్తి మండలం సనుగుల గ్రామంలో లబ్దిదారులకు పాడి గేదెల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై గెదలను పంపిణీ చేశారు.. గోవిందరాజుల స్వామివారిని ప్రభుత్వ విప్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..వారు మాట్లాడుతూ పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు..గతంలో ప్రతి గ్రామంలో పశు సంపద ఉండేది కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా పశు సంపద తగ్గిపోతుందని అన్నారు.ప్రస్తుతం మారుమూల ప్రాంతాల్లో సైతం పాల ప్యాకెట్ల పై ప్రజలు ఆదరపడుతున్నారని అన్నారు...రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల ద్వారా పాడి రైతులకు చందుర్తి మండల పరిధిలో 21 యూనిట్లను, సనుగులలో 7 యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు..మీరు ముందుకు వస్తే ప్రతి ఇంటికి ఒక గేదెను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేస్తామని తెలిపారు...ఇప్పుడు ఉన్న యూనిట్లకు అదనంగా మంజూరు అయ్యేలా చేస్తానని తెలిపారు.. స్వయం ఉపాధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు..మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి పాడి పరిశ్రమ మరింత అభివృద్ధి చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకుంటామని తెలిపారు..గతంలో ఇందిరమ్మ పేదలకు ఇళ్ళు ఇస్తే మల్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో మళ్ళీ పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని తెలిపారు.. పది సంవత్సరాలు ప్రజలు ఎదురు చూసిన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని,దేశంలో ఎక్కడ లేని విదంగా రాష్ట్రంలో సన్నం బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్య శ్రీ 10 లక్షల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు..

**ఎర్ర చెరువు పటేల్ చెరువులకు ప్రత్యేక ప్రణాళికలు**

**చందుర్తి ఆగస్టు 22(నిజం న్యూస్):**

సనుగుల గ్రామంలోని ఎర్ర చెరువు పటేల్ చెరువుల,ఆశిరెడ్డిపల్లి కొత్తచెరువు కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఇందులో భాగంగా ఉన్నటువంటి రోజున అధికారులు సర్వే చేశారని త్వరలోనే నివేదిక రానున్నట్లు తెలిపారు.. ఈ చెరువులో మన ప్రాంతంలో తూర్పు పడమరల ఉన్నాయని ఇవి పూర్తిగా నీటితో నిండితే మన ప్రాంతంలో భూగర్భ జలాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులకు సాగునీటితో పాటు త్రాగునీరు పుష్కలంగా ఉంటుందని పేర్కొన్నారు.. గతంలో సిరిసిల్లకు ఎన్టీఆర్ వచ్చిన సందర్భంగా వారి నోటి నుండి ఎర్ర చెరువు పటేల్ చెరువు అని విన్నామే కానీ మళ్లీ వాటిని పట్టించుకున్న వారే లేరని అన్నారు.. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో మీ బిడ్డగా వాటి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు...సనుగుల గ్రామంలోని గంగిరెద్దుల కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం తో పాటు మిగతా పనులను తొందరగా ప్రారంభం చేయాలని అధికారులను ఆదేశించారు..

# వినాయక మండలపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**- రూరల్ సిఐ మోగిలి**

ఇల్లంతకుంట ఆగస్టు 22(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో సిరిసిల్ల రూరల్ సిఐ మోగిలి,ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో గణేష్ మండలపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు విద్యుత్తు వైర్ల వల్ల విద్యుత్ఘాతం సంభవించే ప్రమాదం ఉందని వాటివల్ల ప్రాణనష్టం వాటిలుతుందని తెలిపారు.మండపాల వద్ద సిసి కెమెరా ఏర్పాటు చేసుకోవాలని,మండల నిర్వాహకుల కమిటీ పేర్లను నమోదు చేసుకోవాలి.నిమజ్జనం రోజున గణేష్ శోభాయాత్రను ఏలాంటి అవాంఛనీయ సంఘనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.అప్పుడే ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలి.చెరువుల దగ్గర చిన్న పిల్లలు రాకుండా పెద్దలు మాత్రమే జాగ్రత్తగా నిమజ్జనం చేయాలి.డీజె లకు ఎలాంటి పర్మిషన్ లేదు ఎవరైనా డిజె సౌండ్ బాక్సలు పెట్టినచో కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సిరిసిల్ల అశోక్,పోలిసులు ఆయా గ్రామాల మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులను శాంతియుతంగా, భద్రతతో నిర్వహించాలి





చందుర్తి ఆగస్టు 22(నిజం న్యూస్): మండల పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ తరపున పలు మార్గదర్శకాలను జారీ చేశారు. తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలి. గణేష్ మండపాలను ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీసు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి. గణేష్ ప్రతిమ ఎత్తు, మండపం ఏర్పాటు చేసే స్థలం, నిమజ్జనం తేదీ, నిమజ్జనం ప్రదేశం వంటి వివరాలను తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్ %ష్ట్రజూం://జూశీశ్రీఱషవజూశీత్మీశ్రీ.ంజూశీశ్రీఱషవ.స్త్రశీఙ.ఱఅ/ ఱఅనవఞ.ష్ట్రఎ%) లో నమోదు చేయాలి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు అనుమతులు జారీ చేస్తారు. అనుమతి పత్రం, క్యూఆర్ కోడ్, మరియు పోలీస్ సూచనలను మండపం వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి.

**నిర్వహణ మరియు భద్రతా చర్యలు...**

మండపాలకు విద్యుత్ కనెక్షన్లు విద్యుత్ శాఖ అనుమతితోనే తీసుకోవాలి. ప్రమాదాలు జరగకుండా నాణ్యత గల వైర్లు వాడాలి. అగ్ని ప్రమాదాలు నివారించడానికి నీటి బకెట్లు, ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచాలి. శబ్ద కాలుష్యం నివారించడానికి కేవలం రెండు స్పీకర్లు మాత్రమే వాడాలి. వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరిమిత శబ్దంతో పాటలు పెట్టాలి. మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ తప్పనిసరిగా ఉండాలి. కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి. నిమజ్జనం సమయంలో ప్రతి మండపం నుంచి కనీసం ఐదుగురు బాధ్యత గల సభ్యులు ఉండాలి.

**నిషేధిత కార్యకలాపాలు...**

మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకర నృత్యాలు చేయడం పూర్తిగా నిషేధం. మత సామరస్యాన్ని దెబ్బతీసేలా ప్రసంగాలు లేదా పాటలు ప్రదర్శించకూడదు. పోలీస్ తనిఖీల కోసం మండపం వద్ద ఒక పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఉంచాలి.

**అనుమానాస్పద అంశాలపై అప్రమత్తత...**

అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.గణేష్ నవరాత్రులు శాంతియుతంగా, సురక్షితంగా జరగడానికి అన్ని మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు,.

# జీబు 2 వెహికల్ డి మత్స్య కార్మికుడు కార్మికుడు మృతి



**- పలువురు దిగ్ర్భాంతి.**

గార్ల, ఆగస్టు 22, నిజం న్యూస్: - బాదం సురేందర్ గార్ల మత్స్య కార్మిక సంఘానికి చెందిన సురేందర్,మత్స్య కార్మికులకు వలలు, దానా, బోట్ల, తదితర మత్స్య కార్మికుల పని నిమిత్తం ఆగస్టు 22, న ఖమ్మం వెళ్లి తిరిగి టు వెహికల్ రెండు చక్రాల బండి పై వస్తుండగా మార్గమధ్యంలో అనగా డోర్నకల్ గార్ల మధ్యన, ఒక బ్యాంకు సంబంధించిన జీపూ అనుకోకుండా ఒకరికి ఒకరు ఢీకొని తీవ్ర గాయాలైనాయి. వెంటనేహుటాహుటిన గార్ల ప్రభుత్వాస్పటల్ కు తీసుకొని రాగా ట్రీట్మెంట్ సమయంలో మరణించినట్లు తెలిసింది. బాదం సురేందర్ కు భార్య ఇద్దరు పిల్లలు కలరు. గార్ల మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు బాదం కుమార్ స్వామి పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు.అపస్మారకంగా మరణించిన సురేందర్ ను, ప్రభుత్వం ద్వారా కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**- విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,ఆగస్ట్.22( నిజం న్యూస్)శుక్రవారం మహబూబాబాద్ మండలం రెడ్యాల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల తరగతి గదులను, చుట్టూ పరిసరాలను, టాయిలెట్స్ పరిశీలించి వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల పై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థుల యొక్క గదులను, వంటగదిని, డైనింగ్ హాలును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.పాఠతరగతి గదిలో విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని, వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు విద్యార్థులు విద్యను అభ్యసించడంలో మెలుకువలు నేర్చుకోవాలని అన్నారు టీచర్స్‌హావిద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని తెలిపారు ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.హా

# మల్టిపుల్ స్క్లెరోసిస్ బాధితుల కోసం 'వాక్ ఇన్ మై షూస్' క్యాంపెయిన్ ప్రారంభం

**- ఇది ఒక ప్రజారోగ్య అవగాహన కార్యక్రమం**

సోమాజిగూడ, ఆగస్టు 22,(నిజం చెప్తాం): 'మల్టిపుల్ స్క్లెరోసిస్' ఇది ఒక తీవ్రమైన నరాల సంబంధ వ్యాధి. ఈ వ్యాధితో ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది జీవిస్తున్నారు. భారతదేశంలో రెండు లక్షల మంది ఈ వ్యాధితో బతుకుతున్నారు. ఈ వ్యాధి వారి కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. నడవడం, వంట చేయడం, స్నానం చేయడం, బిడ్డను ఎత్తుకోవడం వంటి సాధారణ పనులు చేయలేరు. రోజువారీ పనులు చేయడం కూడా కష్టంగా ఉంటుంది. ఈ మల్టిపుల్ స్క్లెరోసిస్ పై అవగాహన కార్యక్రమాన్ని రోష్ ఫార్మా ఇండియా, మల్టిపుల్ స్క్లెరోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఎంఎస్ఎస్ఐ)తో కలిసి 'వాక్ ఇన్ మై షూస్' ప్రారంభించింది. దీని లక్ష్యం ఈ ప్రాణాంతక నరాల సంబంధ వ్యాధితో బాధపడే వ్యక్తులు ఎదుర్కొనే కష్టాలను వెలుగులోకి తేవడం. వాక్ ఇన్ మై షూస్ జోన్లు సందర్శించి ఈ బాధితులుగా జీవించడం ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా అనయభవించవచ్చు. న్యూఢిల్లీలోని సెలెక్ట్ సిటీ వాక్ మాల్ (హెచ్%డ%ఎం వింగ్, గ్రౌండ్ ఫ్లోర్), సాకేత్‌లో ఆగస్టు 22 నుంచి 24వ తేదీ వరకు, బెంగళూరులో బ్రూక్ ఫీల్డ్ ఎకోస్పేస్ పార్క్, బెల్లందూర్ (1సీ దగ్గర), ఆగస్టు 20 నుంచి 22వ తేదీ వరకు, ముంబైలో పోయినెక్స్ మార్కెట్ సిటి, కుర్లా (అట్రియుమ్ 5, ఎల్జీ ఫ్లోర్), ఆగస్టు 22 నుండి 24వ తేదీ వరకు ఉంటుంది. ఈ సిమ్యులేషన్ జోన్లు సందర్శకులకు 'అనుభవం ద్వారా విద్య' అనే విధంగా మల్టిపుల్ స్క్లెరోసిస్ లో తరచూ కనిపించే నాలుగు ప్రధాన లక్షణాలు అనుభవించవచ్చు. సమతుల్యత కోల్పోవడం, కదలికల లోపం, చూపు మసకబారడం, స్పర్శ సున్నితత్వం తగ్గడం ఉంటాయి. అనుభవించేలా సెన్సరీ అనుభూతిని అందిస్తాయి. దీనివల్ల ఈ బాధితుల కష్టాలు స్పష్టంగా అవగతమవుతాయి.